VISALAANDHRA, VIJAYAWADA, Phone 376 * * * Regd No. H. 203

విశాలాంధ్ర

706422

సంపుటి 15 సంచిక 113] విజయవాడ • 25-7-1965 ఆదివారం [8 పేజీలు 13 పై.

ఎ.ఐ.సి.సి. వేదికపై నల్లజెండా ప్రదర్శన

బెంగుళూరు, జూలై 24

గోవాపై కాంగ్రెసు నిర్ణయానికి నిరసనగా ప్రతిపక్ష పార్టీలు హర్తాళ్‌కి విజ్ఞప్తి చేశాయి. విద్యార్థులు ఊరేగింపు జరిపారు. ఒక వలంటీరు ఎ. ఐ. సి. సి. వేదిక మీదికి వెళ్ళి నల్లజెండా ప్రదర్శిస్తూ 'మాకు గోవా కావాలి' అని నినాదం యిచ్చారు.

వరి చీడ నివారణ పథకం

హైదరాబాద్, జూలై 24

వరిచేలకు చాలా నష్టం కలిగించే చీడ (గాల్ ఫ్లయ్) నిరోధానికి ప్రభుత్వం ఒక పథకాన్ని చేపట్టనున్నదని రాష్ట్ర వ్యవసాయశాఖ డైరెక్టర్ నేడిక్కడ వెల్లడించారు.

శ్రీ సుందరయ్యగారిని వెంటనే బేషరతుగా విడుదల చేయాలి

ప్రభుత్వానికి ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గం డిమాండు

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, జూలై 24

తీవ్ర అస్వస్థతకు లోనైన శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారిని తక్షణమే, బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శివర్గం నేడు ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. ఆ ప్రకటనలో యిలా వుంది.

"శ్రీ సుందరయ్యగారి ఆరోగ్యస్థితి చాలా ఆందోళన కల్గించింది. ఆయన చాలా కాలంగా గ్యాస్ట్రిక్ అల్సర్‌తో బాధపడుతూ రెండుసార్లు పెద్ద ఆపరేషన్లు చేయించుకున్నారు. ఈజబ్బు తిరగబెట్టడం చాలా ప్రమాదకరమని వైద్య వేత్తలు అభిప్రాయ పడుతున్నారు. ఈస్థితిలో వారికి సంపూర్ణమైన విశ్రాంతి, ఉత్తమమైన వైద్యచికిత్స అవసరం. తనకునచ్చిన విధంగా చికిత్స చేయించుకొనేటందుకు ఆయనకు స్వేచ్ఛ వుండితీరాలి.

"ప్రభుత్వం ఆయనకు 15 రోజుల పెరోల్ మాత్రమే యిచ్చింది. ఇది మాకు చాలా అసంతృప్తి కల్గించింది. ఆయనను వెంటనే బేషరతుగా విడుదల చేయాలని డిమాండు చేస్తున్నాం.

"శ్రీ సుందరయ్యగారి మేనల్లుడైన డాక్టర్ శేషారెడ్డిగారు (ఆయన కూడా డిటెన్యూగానే వున్నారు) ఆయనకు యీ అనారోగ్య స్థితిలో చాలా సహాయకారిగా వుంటున్నారు. వారిని కూడా శ్రీ సుందరయ్యగారితో పాటు విడుదల చేయడం అవసరం."

శ్రీ సత్యనారాయణ రెడ్డి ప్రకటన

హైదరాబాద్, జూలై 24

శ్రీ సుందరయ్యగారిని, వారికి చికిత్స చేస్తున్న డాక్టరు శేషారెడ్డిని కూడా బేషరతుగా విడుదల చేయాలని ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. సత్యనారాయణ రెడ్డిగారు నేడొక ప్రకటన చేశారు.

అంతకుముందు రాత్రి శ్రీ సుందరయ్యగారిని చూచివచ్చి, వారిని వెంటనే విడుదల చేయవలసిందని, బెంగుళూరులో వున్న ప్రధాని శాస్త్రి, ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఆయన టెలిగ్రాములు ఇచ్చారు.

శ్రీ సుందరయ్య పెరోల్‌పై విడుదల

ఆరోగ్యం కొంత మెరుగని ప్రకటన

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, జూలై 24

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీ పుచ్చలపల్లి సుందరయ్యగారిని పదిహేనురోజుల పెరోలుమీద విడుదల చేయడానికి, వారితోపాటు వారి మేనల్లుడు డాక్టరు జె. శేషారెడ్డిగారిని కూడా పెరోల్ మీద విడుదలచేయడానికి ప్రభుత్వం నిశ్చయించిందని పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్, ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లుగారికి తెలియజేశారు. పెరోల్ కాలంలో హైదరాబాద్ నగర పొలిమేరల్లో మాత్రమే వుండాలని ప్రభుత్వం షరతు విధించింది.

శాసనసభ ప్రతిపక్ష నాయకులు శ్రీ పి. వెంకటేశ్వర్లు, ఆంధ్ర కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎస్. రాజశేఖర్ మొదలైనవారు నిన్న రాత్రే ఉస్మానియా హాస్పిటలుకు వెళ్ళి శ్రీ సుందరయ్యగారిని చూచారు. కాని, ఆయనకు మార్ఫియా ఇచ్చి వుండటంచేత వారితో మాట్లాడలేక పోయారు.

నిన్నరాత్రినుంచి ఆయన గర్భకోశ వ్రణం నుంచి రక్తస్రావం జరగడంలేదని, నేడుదయం రక్తపుపోటు 112/70 వున్నదని, రాత్రి ఆయన బాగా నిద్రపోయి తెల్లవారేసరికి ఉల్లాసంగా లేచారని, వైద్యులు తెలిపారు.

ప్రొద్దుటే శ్రీ రాజశేఖర్, పిల్లలమర్రిగార్లు హాస్పిటలుకు వెళ్లి ఆయన క్షేమం తెలుసుకుని మాట్లాడారు.

తొలివార్తలు

హైదరాబాద్, జూలై

శ్రీ పుచ్చలపల్లి సుందయ్యగారి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగావుందని ఉస్మానియా ఆసుపత్రి డాక్టరు ప్రకటించారు.

నేటి సాయంత్రం 7 గంటలనుంచి రాత్రి 9 30 గంటలవరకు శ్రీ సుందరయ్యగారి కడుపులో రక్తస్రావం అధికం కావటంతో, మూడు సీసాల రక్తాన్ని ఎక్కించవలసి వచ్చింది.

ప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ రాజశేఖర్, ప్రదేశ్ సమితి కార్యదర్శివర్గ సభ్యులు డాక్టరు రాజబహదూర్ గౌడ్, శ్రీ నల్లమల గిరిప్రసాద్, ప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ సత్యనారాయణ రెడ్డి, ప్రతిపక్ష నాయకులు శ్రీ పిల్లలమర్రిగార్లు నేటి రాత్రి ఉస్మానియా ఆసుపత్రికి వెళ్ళి, శ్రీ సుందరయ్యగారిని చూసి వచ్చారు.

శ్రీ సుందరయ్యగారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ పైవారంతా బెంగుళూరులో వున్న ప్రధాని శాస్త్రికి ఒక తంతి పంపారు.

శ్రీ సుందరయ్యగారి బంధువు, డిటెన్యూ డాక్టరు శేషారెడ్డి శ్రీ సుందరయ్యగారికి పరిచర్యలు చేయడానికి ప్రభుత్వం సమ్మతించింది.

శ్రీ సుందరయ్యగారి భార్య శ్రీమతి లీలా సుందరయ్య ప్రస్తుతం బొంబాయిలో ఉన్నారు. సుందరయ్యగారి అస్వస్థత విషయం ఆమెకు వెంటనే తెలియజేయడం జరిగింది.

శ్రీ సుందరయ్యగారికి ఇంతకుముందు రెండుసార్లు ఆపరేషన్ చేశారు. మూడవసారి ఆపరేషన్ చేయడం ప్రమాదకరమని డాక్టరు అంటున్నారు. వచ్చే మూడురోజులూ ఆయన పరిస్థితి గడ్డుగా ఉండవచ్చునని అంటున్నారు.

ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంటు డాక్టరు రమేశ్‌సామ్ శ్రీ సుందరయ్యగారికి చికిత్స చేస్తున్నారు.

ప్రధానికి విజయవాడ పట్టణ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి తంతి

విజయవాడ, జూలై 24

శ్రీ సుందరయ్యగారిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ విజయవాడ పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ టి. వెంకటేశ్వరరావుగారు, బెంగుళూరులో ఉన్న ప్రధాని శాస్త్రికి, రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి నేడు టెలిగ్రాములు ఇచ్చారు.

ఉస్మానియా ఆసుపత్రి అధిపతి ప్రకటన

శ్రీ సుందరయ్యగారిని ఉస్మానియా ఆసుపత్రిలో గతరాత్రి చేర్చారు. ఆయన ఆరోగ్య పరిస్థితి ఎలావున్నదని పి.టి.ఐ. విలేకరి ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంటును ప్రశ్నించగా, ఇలా సమాధానమిచ్చారు:

జైలు డాక్టరు కథనం ప్రకారం శ్రీ సుందరయ్యగారి కడుపులో కొంచెం రక్తస్రావం జరుగుతున్నది. ఆయనను గతరాత్రి ఆసుపత్రిలో చేర్పించారు.

శ్రీ సుందరయ్యగారి ఆరోగ్యపరిస్థితిని గురించి ఇప్పుడు ఆందోళన చెందనవసరం లేదని, ఆయన రక్త ప్రసారం, నాడి మామూలుగానే వున్నదని ఆసుపత్రి సూపరింటెండెంట్ వివరించారు.

భారత్-పాక్‌ల మధ్య ఖైదీల మార్పిడికి ఒప్పందం కుదరలేదు

విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి ప్రకటన

న్యూఢిల్లీ, జూలై 23

భారత విదేశాంగశాఖ ప్రతినిధి నేడొక ప్రకటన చేస్తూ, కచ్ రంగంలోనూ, ఇతర ప్రాంతాల్లోను జరిగిన పోరాటాల్లో బందీ చేయబడిన ఖైదీల మార్పిడికి పాక్ - భారతప్రభుత్వాలమధ్య ఒప్పందం కుదరలేదని అన్నారు.

ఈ సమస్యపై ఉభయ దేశాల మధ్య ఒప్పందం కుదిరినట్లు కరాచీ అధికారవర్గాలు ప్రకటించినట్లు వచ్చిన వార్తపై ఆయన వ్యాఖ్యానిస్తూ పై విధంగా చెప్పారు.

కొద్ది రోజులక్రితం ఈ సమస్యను పాక్ ప్రభుత్వం భారత ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చినదని, ఉభయదేశాల మధ్య ఈ విషయమైచర్చలుజరుగుతున్నాయనిఆయన తెల్పారు.

ఈ విషయంపై వివరణను పాక్ ప్రభుత్వాన్ని అడిగామనీ, కాని పాక్ ప్రభుత్వం నుండి తగిన సమాచారం తమకు అందలేదని ఆయన తెల్పారు.

కచ్ పరిహద్దు సమస్యపై ఉభయ దేశాల విదేశాంగ మంత్రుల సమావేశ తేదీలను గురించి పత్రికా విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ విషయంలో ఒక అంగీకారానికిరావడం జరగలేదని ఆయన తెల్పారు.

మకారియోస్ పదవిగడువు పొడిగింపు

నికోసియా, జూలై 24

సైప్రస్ అధ్యక్షుడు మకారియోస్ పదవి గడువు మరో సంవత్సరం పాటు పొడిగిస్తూ పార్లమెంటు నేడు ఒక బిల్లును ఆమోదించింది.

పార్లమెంటు గడువునుకూడా ఒక సంవత్సరం పాటు పొడిగించారు.

సైప్రస్‌లోని గ్రీక్, టర్కీ జాతీయులకు వేరువేరుగా గాకుండా ఒకే ఎన్నికల జాబితాను యేర్పాటు చేసే మరోబిల్లును కూడా పార్లమెంటు ఆమోదించింది.

హోచిమిన్‌కు ఘనా అధ్యక్షుని లేఖ

అర్మా రాయబారవర్గం కరాచీకి ప్రయాణం

రోమ్, జూలై 24

ఘనా అధ్యక్షుడు న్క్రుమానుంచి ఉత్తర వియత్నామ్ అధ్యక్షుడు హోచిమిన్‌కు ఒక లేఖ తీసుకుపోతున్నామనీ, అందులోని విషయాలేమిటో మాత్రం తమకు తెలియదనీ ఘనా రాయబారవర్గ నాయకుడు క్వాసీ అర్మా నిన్న నిక్కడ అన్నారు.

లండన్‌లో ఘనా హైకమిషనర్‌గా వున్న అర్మా న్క్రుమా సందేశంతో హానోయ్ వెడుతున్నారు. మాస్కోనుంచి పెకింగ్ వెళ్ళే విమానాలలో చోటు లభించక ఆయన తమ ముగ్గురు సహచరులతో నిన్న రోమ్ వచ్చారు. అక్కడినుంచి కరాచీకి నిన్న రాత్రి బయలుదేరారు. అక్కడినుంచి తిన్నగా హానోయ్ వెడతారు.

బ్రిటిష్ ప్రధానమంత్రి నాయకత్వాన వియత్నాంకు వెళ్ళదలచిన కామన్వెల్తు దౌత్య బృందంలో న్క్రుమా ఒక సభ్యుడు. కాని బ్రిటిష్ ప్రధాని దౌత్యాన్ని అంగీకరించడానికి సోవియట్, పెకింగ్‌లు గాని, హానోయ్‌గాని అంగీకరించలేదు.

తర్వాత హోచిమిన్ న్క్రుమాను గాని ఆయన ప్రతినిధినిగాని హానోయ్‌కు రావలసిందిగా ఆహ్వానించారు. ఆ సందర్భంగానే అర్మా హానోయ్ వెడుతున్నారు.

ప్రభుత్వోద్యోగుల ట్రేడ్ యూనియన్లలో ఏ.ఐ.టి.యు.సి. ప్రముఖ పాత్ర

ప్రభుత్వ నివేదికలో వెల్లడి

న్యూఢిల్లీ జూలై 24

ప్రభుత్వఉద్యోగుల ట్రేడ్ యూనియన్ ఉద్యమంలో అఖిలభారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్‌దే అగ్రస్థానం అని యిటీవల ప్రభుత్వం ప్రచురించిన ఒక నివేదికలో తెలియజేయబడింది. ఆ నివేదికలో యీ క్రింది అంశాలున్నవి.

గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల సమాఖ్య కరువుభత్యం మొదలైన సమస్యలపై పెద్ద ఆందోళన ఉద్యమాన్ని నిర్వహించింది. ఈ సమాఖ్యలో ఎ. ఐ. టి. యు. సి కి మంచి పలుకుబడి వుంది. ఎ. ఐ. టి. యు. సి ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల ఆందోళనను ఏకైక ప్రాతిపదికపై సమీకరిస్తున్నది. గత సంవత్సరం డిసెంబరులో పశ్చిమ బెంగాల్‌లో ప్రభుత్వోద్యోగుల కోర్కెల దినోత్సవం జయప్రదంగా నిర్వహించింది.

అఖిల భారత రక్షణ పరిశ్రమల పనివారి సమాఖ్యలో ఏ. ఐ. టి. యు, సికి మంచి బలంవుంది. కేంద్ర ఉద్యోగుల సంఘాలలో తమ పనివారి కోర్కెల సాధనకోసం సమ్మె బ్యాలెట్ జరిపించగల్గిన కీర్తి ఆ సమాఖ్య ఒక్కదానికే దక్కింది.

ట్రేడ్‌మెన్స్ ఫెడరేషన్ సంయుక్త సోషలిస్టుపార్టీ పలుకుబడిలో వుంది. అయితే, ఆగ్నేయ రైల్వే పనివారి యూనియనూ, చిత్తరంజన్ లోకో మోటివ్ వర్క్స్ లేబర్ యూనియనూ ఏ. ఐ. టి. యు. సి. పలుకుబడిలో వున్నవి.

భిలాయ్, దుర్గాపూర్ ఉక్కు కర్మాగారాలోనూ, [illegible] (బొకారో), హిందూస్థాన్ ఏరో నాటిక్స్ (బెంగుళూరు) బరౌని నూనెశుద్ధి కర్మాగారంలోనూ ఏ. ఐ. టి. యు. సి. కి బలీయమైన పలుకుబడి వుంది.

ప్రభుత్వ రంగంలోని ఉక్కు పరిశ్రమల్లో ఎ. ఐ. టి. యు. సి. కార్మికుల్ని పెద్దఎత్తున సమీకరిస్తూవుంది.

ప్రయివేటు రంగంలో యితర కేంద్ర సంస్థల కంటే ఐ. ఎన్. టి. యు. సి.దే పైచేయి.

ప్రభుత్వం పరిగణించిన 1963 నాటి ట్రేడ్ యూనియన్ల సభ్యత్వాన్నిబట్టి ఐ. ఎన్. టి. యు. సికి 12.63 లక్షలు, ఎ. ఐ. టి.యు సికి 5.01 లక్షలు సభ్యత్వం వుంది. ఆంధ్ర, కేరళ రాష్ట్రాలలో ఏ.ఐ.టి.యు.సిదే ప్రథమ స్థానం. హింద్ మజ్దూర్ సభకు ఢిల్లీలో పలుకుబడివుంది.

రామగుండం విద్యుత్ కార్మికుల సమ్మెనిర్ణయం

హైదరాబాద్, జూలై 24

రామగుండం విద్యుత్కార్మిక సంఘం కార్యవర్గం జూలై 19న సమావేశమయి అధికారులకు సమ్మె నోటీసు నివ్వడానికై ఏకగ్రీవంగా నిర్ణయించింది.

ఆగస్టు 10వ తేదీ తర్వాత సమ్మె నోటీసు ఎప్పుడైనా అందజేయవచ్చు.

జీతాలను పునర్నిర్ణయించడంలో మూలజీతంతో కరువుభత్యం కలపాలని, స్టాఫ్‌ను శాశ్వతోద్యోగులుగా తీసుకోవాలనీ మొదలయిన కోరికలతో కార్మిక సంఘం ఈ సమ్మెను తలపెట్టింది.

ఎన్నోమారు మెమొరాండములు పంపినా, ఒకమారు నిరశనవ్రతం జరిగినా, అధికారులు కార్మికుల కోరికలను పరిశీలించనేలేదనీ, ఇంక తమ న్యాయమయిన కోరికలను సాధించేటందుకు తుదిసాధనంగా సమ్మెచేయక తప్పని పరిస్థితి ఏర్పడినదనీ యూనియను ప్రధాన కార్యదర్శి ప్రకటిస్తున్నారు.

ఒక అమెరికన్ ఉన్నతాధికారి కాల్చివేత

సైగాన్‌లో

వాషింగ్టన్, జూలై 23

అమెరికా అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ ఉన్నతాధికారి జాక్ రియాక్ సైగాన్‌లో నిన్న రాత్రి అతని నివాసగృహం ముందే కాల్చి వేయబడినట్లు యిక్కడ తెలియ వచ్చింది.

1960 తరిమిలా యీ సంస్థకు చెందిన మొత్తం ముగ్గురు ఉన్నతాధికారులు యీ విధంగా వియత్నాంలో దుర్మరణం పాలైనారు.

వాషింగ్టన్‌లో ఉన్నతాధికారులతో సంప్రతింపులు జరిపి రియాక్ నిన్ననే సైగాన్ వెళ్లాడట!

సైగాన్‌లో ఒక అమెరికా సెక్యూరిటీ ఆఫీసర్ని, ఒక ఎయిర్మాన్‌ని గతరాత్రి చంపేశారు.

ప్రభుత్వ ప్రెస్‌వర్కర్ల కోర్కెల ఆమోదం

ప్రత్యక్ష కార్యాచరణ కార్యక్రమం రద్దు

హైదరాబాద్, జూలై 23

గతంలో అంగీకరించిన డిమాండ్లన్నింటినీ అమలు జరపడానికి, మొన్న జరిగిన సంయుక్త సమావేశంలో మేనేజిమెంటు అంగీకరించిన దృష్ట్యా, హైదరాబాదులోని ప్రభుత్వ ప్రెస్ కార్మికులు తలపెట్టిన ప్రత్యక్ష కార్యాచరణ కార్యక్రమం రద్దు కావించబడిందని, వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వీరాస్వామి ప్రకటించారు.

మిగతా కోర్కెలను మేనేజిమెంటు కార్మికుల ప్రతినిధులున్న ఉపసంఘం పరిశీలనకు పంపడానికి అనుమతించారని అన్నారు.

ముస్లిం కార్మికులు ప్రతి శుక్రవారం నమాజుకు వెళ్ళడానికి వీలుగా పని గంటలు మార్చడానికి 17వ తేదీ విడుదలయిన జి. ఓ. లో సూచనలు ఇవ్వబడ్డాయన్నారు.

గత రెండు సంవత్సరాలుగా అపరిష్కృతంగా వున్న వేతనాల వ్యవస్థలోగల వైరుధ్యాలను ఇప్పుడు సవరించడం జరిగిందని, ఫలితంగా హైదరాబాద్, కర్నూలు ఏరియాలలో పనిచేసే ప్రభుత్వ ప్రెస్ కార్మికులకు 2 లక్షల లాభం చేకూరిందని అన్నారు.

60 ఏళ్ళు నిండిన కార్మికులు ఉద్యోగ విరమణ చేయాలనే నిబంధనను రాష్ట్రమంతటా అమలుపర్చడానికి కూడా ప్రభుత్వం అంగీకరించిందని తెలిపారు.

జీవన వ్యయ సూచికల సవరింపు

ఆగస్టు 1న కేరళ కార్మికుల ఐక్య ప్రదర్శన

ఎర్నాకుళం, జూలై 23

జీవనవ్యయ సూచికలలోని లోపాలను సరిదిద్దాలని డిమాండు చేసేటందుకు ఆగస్టు మొదటి తేదీన, రాష్ట్ర సచివాలయం ముందు పెద్ద కార్మిక ప్రదర్శన జరిపేటందుకు కేరళలో సన్నాహాలు జరుగుతున్నాయి.

రాష్ట్ర కార్మిక సంఘాల ఐక్యకార్యాచరణ సమితి ఆధ్వర్యాన యీప్రదర్శన జరుగుతుంది.

రాష్ట్రాలమధ్య తగాదాలకు సామరస్యపూర్వక పరిష్కారం

అవసరమని ఎ. ఐ. సి. సి. లో సమైక్యతా తీర్మానం

ప్రవేశ పెడుతూ శ్రీ జగ్‌జీవన్ రామ్ ప్రసంగం

బెంగుళూరు జూలై 24

అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సభ యీ రోజు ఉదయం స్థానిక లాల్‌బాగ్‌లోని 'గ్లాస్‌హౌస్' భవనంలో ప్రారంభమైంది.

ఈ సభలు రెండు రోజులపాటు జరుగుతుంది.

13 సంవత్సరాల క్రితం కీర్తిశేషులు పురుషోత్తమదాస్ టాండన్ అధ్యక్షతన ఏ. ఐ. సి. సి. సభ యిక్కడ జరిగింది.

మహాత్మా గాంధీ జవహర్‌లాల్ నెహ్రూల చిత్రాలతో సభా వేదికను శోభాయమానంగా అలంకరించారు. నేటి సభకు శ్రీ కామరాజ్ నాడార్, ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి, శ్రీమతి ఇందిరా గాంధి, మొరార్జీ దేశాయ్, జగ్జీవన్‌రామ్, వి. కె. కృష్ణమీనన్ మొదలైన ప్రముఖులు హాజరైనారు.

మైసూరు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ మొహమ్మద్ అలీ స్వాగతోపన్యాసం గావించారు.

వందేమాతరం గీతాలాపనతో సభ ప్రారంభమైంది.

దేశంలోని యితర ప్రాంతాలతో సరిసమానంగా అభివృద్ధి చెందేవరకూ గోవాను కొన్ని సంవత్సరాలపాటు విడిగా వుంచాలనేది మైసూరు రాష్ట్ర ప్రజల అభిమతం అని శ్రీ మహమ్మద్ అలీ చెప్పారు. ఆ తదుపరి గోవా ప్రజల అభీష్టానుసారమే ఆ ప్రాంత భవితవ్యాన్ని నిర్ణయించాలి అని ఆయన చెప్పారు.

చరిత్ర, సంస్కృతి, ఆర్థిక వ్యవస్థలతో బాటు భౌగోళికంగూడా గోవా మైసూరులో అంతర్భాగం కావలసిందే. మేము వారిని నిర్బంధించదలచలేదు. గోవా భవిష్యత్తు పొరుగునవున్న మైసూరురాష్ట్రం లోని కొంకణి భాషా ప్రాంతంలో ముడిపడివుంది అని ఆయన అన్నారు.

హాస్పేట్‌లో ఒక పెద్ద ఉక్కు కర్మాగారం నిర్మించే విషయం కేంద్ర ప్రభుత్వం శ్రద్ధ చూపాలనీ, అల్యూమినియం, ఎరువుల వంటి పెద్ద పరిశ్రమలకు తమ రాష్ట్రంలో గొప్ప అవకాశాలున్నాయని ఆయన చెప్పారు.

కామరాజ్ ప్రసంగం

అధ్యక్షులు శ్రీ కామరాజ్ నాడార్ తమ ప్రారంభ ప్రసంగంలో సంపన్నమైన సమైక్య భారత దేశ నిర్మాణం దేశ ప్రజలందరి ధ్యేయంగా వుండాలని చెప్పారు.

ఆయన తమిళ ప్రసంగాన్ని హిందీలోకి అనువదించారు. కేవలం రాజకీయ స్వాతంత్ర్యం వచ్చినంత మాత్రాన సరిపోదు మనం ఎల్లకాలం తిండి గింజల కోసం విదేశాలపైనే ఆధారపడి వుండజాలం. ఈ రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు సర్వవిధాలా కృషి చేయాలి. ప్రణాళికా కర్తలు నాలుగో ప్రణాళికలో వ్యవసాయానికి అధికతర ప్రాముఖ్యత ఇస్తున్నారు. తోడో దేశంలో వినిమయం కోసం, ఎగుమతులకోసం గూడా పారిశ్రామిక ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం వుంది. అని శ్రీ నాడార్ చెప్పారు.

దేశ ఆర్థిక సంపదను పెంపొందించడంతోపాటు, అది సమ తూకంగా పంపిణీ అయ్యేలా చూడాలి. అని ఆయన చెప్పారు.

రాష్ట్రాలమధ్య సామరస్యం

రాష్ట్రాలమధ్య సామరస్యం గురించి కార్యవర్గం ఆమోదించిన తీర్మానాన్ని శ్రీ జగజీవన్‌రామ్ సభలో ప్రవేశ పెట్టారు. మనది చాల పెద్దదేశం, భాషారీత్యా, ఆచారవ్యవహారాలరీత్యా వైవిధ్యంగల దేశం. ఇలాంటి దేశంయొక్క సమస్యల పరిష్కారం కావాలంటే దేశ ఐక్యత, సుస్థిరత అవసరం. స్వల్ప విషయాలకోసం మనలో మనం తగవులాడుకోవడం ఎంతో మనస్తాపం కలిగిస్తుంది. అని ఆయన చెప్పారు. కొన్నిచోట్ల ఉపాధులకోసం వచ్చే పొరుగు రాష్ట్రాల నిరుద్యోగులపట్లకూడా అసహిష్ణుత కన్పిస్తున్నది. ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలుసైతం తగాదాలు పెట్టుకొంటున్నవి, అని ఆయన అన్నారు.

బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ ఈ తీర్మానాన్ని బలపరుస్తూ మాట్లాడారు.

రాష్ట్రాల మధ్య వివాదాలు, తగాదాలు వున్నమాట నిజమే. అయితే అవి చాలాస్వల్పమైనవి. ఆర్థికాభివృద్ధి సాధన, దేశ సంపదను పెంపొందించడం చాలా పెద్ద సమస్యలు. కాంగ్రెసువాదులంతా తమ స్వల్ప తగాదాలను విస్మరించి దేశ అభ్యుదయ సాధన కోసం కృషిచేయాలి అని ఆయన చెప్పారు.

విదేశాలనుంచి ప్రేక్షకులు

విదేశాలనుండి వచ్చిన 20 మంది ప్రేక్షకులు యీ సభలో పాల్గొంటున్నారు.

సోవియట్ యూనియన్, బ్రిటన్, కెనడా, జెకోస్లోవేకియా, అరబ్ రిపబ్లిక్, ఆస్ట్రేలియా, ఇటలీ దేశాల రాయబారులు, హైకమిషనర్లు గూడా ప్రేక్షకులుగా హాజరవుతున్నారు.

సమావేశం వాయిదా

సమావేశం తరువాత మధ్యాహ్నం ఒంటి గంటకు వాయిదా పడింది. తిరిగి నాలుగు గంటలకు సమావేశమౌతుంది. రాష్ట్రాలమధ్య సామరస్యం తీర్మానంపై జరిగిన చర్చకు శ్రీ జగ్జీవన్‌రామ్ సమాధానం యిస్తారు.

ఆహార మండలాల రద్దు అవాంఛనీయం

కాంగ్రెస్ కార్యవర్గానికి శ్రీ టి. టి. కె. నివేదిక

బెంగుళూరు, జూలై 23

ప్రస్తుత పరిస్థితిలో ఆహార మండలాల రద్దు అవాంఛనీయమని, అలా చేయటం వల్ల దేశమంతటా ఆహార ధరలు పెరగగలవని ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి కాంగ్రెస్ కేంద్ర కార్యవర్గానికి అందజేసిన నివేదికలో పేర్కొన్నారు.

ప్రస్తుతం ఆర్థిక పరిస్థితి గురించి వివరించుతూ ఆయన ఈవిషయాన్ని పేర్కొన్నారు.

ఆర్థిక మంత్రి తన నివేదికను వ్రాతమూలకంగా కార్యవర్గ సభ్యులకుఅందచేశారు. ఈరోజు మధ్యాహ్నం ఆయన కార్యవర్గ సమావేశంలో ప్రసంగిస్తూ, ఆర్థిక పరిస్థితిని గురించి స్పష్టమయిన అవగాహన ఇవ్వడానికి వ్రాత మూలకంగా తననివేదికను యిచ్చానన్నారు.

తర్వాత ఆర్థిక మంత్రి పత్రికల వారితో మాట్లాడుతూ, ఆర్థిక పరిస్థితి తీవ్రంగావున్నా, నిరాశాజనకంగా లేదని తెలిపారు.

ఈ సంవత్సరం దేశంలో ప్రభుత్వ సేకరణ, విదేశీ దిగుమతులవల్ల ఆహార ధాన్యాల నిల్వలు మెరుగయినా, యీ విషయంలో అశ్రద్ధ తగదని కార్యవర్గ సమావేశంలో టి. టి. కె. అన్నారు. అప్పుడే దేశంలో ఆహారధరలు పెరిగాయనీ, మరి ప్రణాళికలో వ్యవసాయానికి ఇతోధిక ప్రాధాన్యత యిచ్చినా అప్పుడప్పుడూ ఆహార కొరత తప్పదని అన్నారు. అందువల్ల ఆహార ధాన్యాల విషయంలో దీర్ఘకాలికంగా ఉపయోగపడే విధానాన్ని రూపొందించటం తప్పనిసరి అన్నారు.

ఆహార ధాన్యాల మార్కెటింగ్ విషయంలో ప్రభుత్వానికి నిర్ణాయకపాత్ర లేకపోతే ధరలను కంట్రోలు చేయుట అసాధ్యమవుతుందని చెప్పారు.

వివిధ రాష్ట్రాలకు ప్రధాని శాస్త్రి విజ్ఞప్తి

వివాదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని

బెంగుళూరు, జూలై 23

దేశంలోని వివిధ రాష్ట్రాలమధ్య వివాదాలను పరస్పర సంప్రతింపుల ద్వారా పరిష్కరించుకోవలసిన అవసరాన్ని ప్రధాని శాస్త్రి నేడిక్కడ "డాక్టరు విశ్వేశ్వరయ్య పారిశ్రామిక, వాణిజ్య కేంద్రాన్ని" ప్రారంభిస్తూ నొక్కిచెప్పారు.

భారతదేశం ఒకే దేశమన్న విషయాన్ని అంతా అన్ని వేళలా గుర్తుంచుకోవాలని ఆయన అన్నారు.

శ్రీ డి. యస్. రెడ్డి

హైదరాబాద్, జూలై 23

యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ సభ్యులుగా, ఉస్మానియా యూనివర్శిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ డి. యస్. రెడ్డి నియమితులయ్యారు.

ప్రభుత్వమే ఆహారధాన్యాల టోకువ్యాపారంసాగించాలన్న పథకానికి సుముఖత

ముఖ్యమంత్రుల సమావేశంలో పలువురు వ్యక్తపరచినట్లు వెలడి

బెంగుళూరు, జూలై 23

ఆహారధాన్యాల టోకు వ్యాపారాన్ని ప్రభుత్వమే స్వీకరించాలన్న పథకానికి ముఖ్యమంత్రుల సమావేశంలో సుముఖభావం వ్యక్తమైనదని నేడు అధికారప్రతినిధి వెల్లడించారు.

ఆహారపదార్థాల [illegible] ప్రభుత్వమే కొనివేయాలన్న పథకాన్ని సమర్థిస్తూ బొంబాయి ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ చేసిన వాదనలకు ముఖ్య మంత్రుల సమావేశంలో సుముఖభావం వెల్లడైనదని మైసూరు ప్రభుత్వ ప్రతినిధి పత్రికా విలేకరులకు తెలిపారు.

కొన్నిరాష్ట్రాల ముఖ్యమంత్రులు మాత్రం ఈ పథకానికి సూత్రప్రాయంగా తమ ఆమోదం తెలుపుతూనే, పరిపాలనా సంబంధమైన చిక్కుల వల్ల దీనిని తాము అమలుజరుపలేమని చెప్పినట్లు ఆ ప్రతినిధి పేర్కొన్నారు.

ఆహార సమస్యపై జాతీయ విధానాన్ని రూపొందించడానికి నియమించవలసిన ఉన్నతాధికార సంఘం, ఈ పథకం గురించి, ఇతర విషయాలను గురించి పరిశీలించగలదని ఆ ప్రతినిధి తెలిపారు.

వ్యవసాయ ధరల విషయమై నియమించిన దంత్వాలా కమిషన్ నివేదికలోని అంశాలను కూడా ఈ సంఘం పరిశీలిస్తుంది.

నేటి ఉదయం [illegible] రాయబారి డీట్రిచ్ వాన్ మిర్బాక్ [illegible] వచ్చారు.



తవరినవాం.
కలడు భజరంగశాస్త్రి నీకథకు
సాక్షి! ఎవరా భజరంగశాస్త్రి
ఏమిటాకథ తెలియాలంటే
ఆకాశరామన్న
చూడండి!
గౌరి ప్రొడక్షన్స్
ఆకాశరామన్న
నిర్మాత S.భావనారాయణ దర్శకత్వం G.విశ్వనాథం
పూర్ణా రిలీజ్

మన రాజకీయాలు :

నాలుగో ప్రణాళికను వాయిదా వేయాలని ప్రధాని సూచన

ఆహార సమస్యను పరిష్కరించుటలో ప్రభుత్వం ఎందుకు విఫలమౌతున్నదో వివరిస్తూ, 'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక జూలై 22 వ తేదీ సంచిక సంపాదకీయంలో ఇలా వ్రాసింది :

"ధనిక రైతాంగం సానుభూతిని కోల్పోయే ఏపని చేయటానికి ప్రభుత్వం సిద్ధంగాలేదు. అలా చేస్తే వచ్చే ఎన్నికలలో తాము దెబ్బతింటామనీ పాలకవర్గపార్టీ భయపడుతున్నది ఈ రాజకీయఅవకాశవాదమే పెక్కు రాష్ట్రాలలో ధాన్యసేకరణ విఫలం కావటానికి కారణం "

టైమ్స్ ఆఫ్ ఇండియా, వామపక్ష భావాలను ప్రతిబింబించే పత్రిక కాదు. కాంగ్రెసు పార్టీ విధానాలను సాధారణ రూపంలో బలపరుస్తూవుండేపత్రిక. అయినప్పటికీ,ఆహార సమస్యపై కొన్ని వాస్తవాలను ఆ పత్రిక అంగీకరించక తప్పలేదు.

పై అంచనా సరైనదని గ్రహించటానికి ఒక్క బీహార్ రాష్ట్ర ఉదాహరణే చాలు.

ఆకలి చావులు, ఆహార ధాన్యాలకై అన్నార్తుల దాడులు అపుడే ప్రారంభమైన రాష్ట్రం బీహార్.

ఆరాష్ట్రప్రభుత్వం 3 లక్షలటన్నులబియ్యం సేకరించాలని పథకం వేసుకున్నది. తీరా సేకరించింది 30 వేల టన్నులు. లక్ష్యంలో పదోవంతు మాత్రం సాధించిందన్న మాట.

కేంద్రం నుండి జనవరి జూన్ నెలలమధ్య 2 లక్షల 15 వేల టన్నుల బియ్యం, 7 లక్షల 30 వేల టన్నుల గోధుమ కావాలని రాష్ట్రం కోరింది. కాని కేంద్రం 2 లక్షల 10 వేల టన్నుల గోధుమలను, 22 వేల టన్నులపైచిలుకు బియ్యం మాత్రమే; రాష్ట్రం కోరిన బియ్యం కోటాలో పదో వంతు, గోధుమల కోటాలో మూడోవంతు, పంపింది.

వీటన్నిటి ఫలితంగా గత సంవత్సరం ఇదే కాలంలో మణుగు 28 రూపాయలుగా ఉన్న బియ్యం. ఈఏడు 45 రూపాయలకు పెరిగింది ఆకలిచావులు ప్రారంభమైనవి. ఆహార ధాన్యాలపై అన్నార్తులు దాడు చేస్తున్నారు. భూస్వాములు అన్నార్తులను తుపాకులతో కాలుస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీలు సమైక్యంగా రాష్ట్రవ్యాపిత ఆందోళన ప్రారంభించాయి. ఆహార సమస్యను పరిష్కరించుటలో విఫలమైనందుకు బీహార్ మంత్రివర్గంపై ప్రతిపక్షంవారు అవిశ్వాస తీర్మానం ప్రతిపాదించారు.

ఒక్క బీహార్‌లోనేకాక మహారాష్ట్రలోనూ బెంగాల్‌లోనూ, కేరళలోనూ కూడా పరిస్థితి ఇదే విధంగా ఉంది.

ఆహార మంత్రుల సమావేశం

ఇట్టి పరిస్థితిలో బెంగుళూరులో ఆహార మంత్రుల సమావేశం జరిగింది. సమస్య తీవ్రతను మంత్రులు ఏ మాత్రమైనా గుర్తించినట్లయితే వారొక నిర్ణయం తీసుకుని ఉండే వారు.

కాని క్లిష్టసమస్యలను వాయిదా వేయటంలో ఆరితేరిన నాయకులైనందున, తొమ్మిది మందితో కూడా ఒక ఉపసంఘాన్ని నియమించి అంతటితో సభ ముగించారు.

ఆహారమంత్రి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన ఏర్పడిన ఈ ఉపసంఘం ఈ నెలాఖరుకు తన నివేదికను సమర్పించాలని ఆగస్టు 15కు ముఖ్యమంత్రులు తిరిగి సమావేశమై జాతీయ ఆహారవిధానాన్ని రూపొందిస్తారని ఒకప్రకటన వెలువడింది.

ఏనుగ ఏదో చేసు దనుకొంటే తుస్సుమని పోయినట్లు బెంగుళూరు ఆహారమంత్రుల సమావేశం ముగిసింది.

అంతే కాదు ఆ సమావేశంలో ప్రధాని శాస్త్రి తదితరులు చేసిన ప్రసంగాలు చూస్తే అసలు ఆహార సమస్యను పరిష్కరించటానికి వీరు సక్రమమైన నిర్ణయం తీసుకుంటారనే నమ్మకమే కలగటం లేదు.

తరుగు, మిగులురాష్ట్రాల మధ్య ఏర్పడిన వివాదమే, ఆహార సంక్షోభానికంతా మూలకారణమైనట్లు ప్రధాని శాస్త్రి ప్రసంగించారు. ఒక్కొక్క రాష్ట్రం ఒక ఆహార మండలంగా ఉన్న ప్రస్తుత విధానం రద్దై దేశమంతా ఒకే ఆహారమండలంగా ఏర్పడాలని, లేని పక్షంలో నాలుగైదు రాష్ట్రాలు కలిసిన పెద్ద మండలాలు ఏర్పడాలని ప్రధాని శాస్త్రి సూచించారు.

అనుభవం నుండి గుణపాఠం గ్రహించే శక్తి కాంగ్రెసు నాయకులకు లవలేశమూలేదు.

ఆంధ్ర మైసూరు మద్రాసు కేరళరాష్ట్రాలు నాలుగూ ఒకఆహార మండలంగా గత సంవత్సరం వ్యవహరించాయి. ఆ ఏర్పాటువల్ల ఆంధ్రవంటి మిగులు రాష్ట్రాల నుండి ధాన్యప్రవాహంగా తరుగు రాష్ట్రాలకు ధాన్యం తరలి రవాణా అయింది. కాని అక్కడ సైతం ప్రజలకు చౌకగా సరుకులందలేదు. ధాన్యం దొంగ మార్కెట్లోకి ప్రవహించింది. ఈ కారణాలవలననే గతసంవత్సరం నవంబరులో వారంరోజులపాటు కేరళలో ప్రజలకు తిండి దొరకక, ప్రభుత్వ యంత్రాంగమంతా కుప్ప కూలిపోయింది. మద్రాసు రాష్ట్రంలోనూ తీవ్రమైన ఆహార సంక్షోభం ఏర్పడింది.

ఈ అనుభవం తర్వాతనే దక్షిణాదిరాష్ట్రాల ఆహారమండలం రద్దై ఒక్కొక్క రాష్ట్రం ఒక్కొక్క మండలంగా యేర్పడ్డది. రాష్ట్రాల మధ్య జరిగే ధాన్యవ్యాపారం అంతా ప్రభుత్వ స్థాయిలో జరగాలనే ఉత్తర్వు జారీ అయింది

ఉత్తరాది రాష్ట్రాలలో సైతం గత సంవత్సరం యిదే విధంగా జరిగింది.

కనుకనే ప్రస్తుత ఆహార మండలాల పద్ధతి రద్దుకారాదని ఆంధ్రవంటి మిగులు రాష్ట్రాలు మాత్రమే కాక మద్రాసు రాష్ట్రం సైతం కోరుతున్నది. తరుగు రాష్ట్రాల వారు మాత్రం మండలాలు రద్దు కావాలంటున్నారు. అందుకు ప్రధాన కారణం, ప్రభుత్వ స్థాయిలో జరిగే ధాన్యసేకరణ, రవాణా సంతృప్తికరంగా లేకపోవడమేతప్ప మరొకటి కాదు.

ఆహార మండలాలను రద్దుచేసి అంతర్రాష్ట్రీయ వ్యాపారంలో తమకు పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలని వ్యాపారస్తులు కోరుతున్నారు.

ఆకోర్కెనే ప్రధానిశాస్త్రి ప్రతిధ్వనిస్తున్నారు. ఇది అత్యంత హానికరం.

తరుగు, మిగులు రాష్ట్రాల మధ్య తగాదా కేవలం కృత్రిమం

తరుగు మిగులు రాష్ట్రాలమధ్య తగాదా కృత్రిమం. అసలు తగాదా ధాన్యం నిల్వదారులకు, ప్రజానీకానికి మధ్యవున్నది. ఈ వైరుధ్యాన్ని కప్పిపుచ్చటానికి ప్రధానిశాస్త్రి తదితరులు, ఉద్దేశ పూర్వకంగా తరుగు, మిగులు రాష్ట్రాలమధ్య తగాదాను రెచ్చగొడుతున్నారు.

టోకుధాన్యవ్యాపారాన్ని ప్రభుత్వమే చేపట్టి తరుగు రాష్ట్రాలకు సరుకు సప్లయి చేసే బాధ్యతను కేంద్రం స్వీకరించటం ఒక్కటే ఈ సమస్యకు పరిష్కారమార్గం. మహారాష్ట్ర పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రులు బెంగుళూరు సభలో పై సూచన చేశారు. పంజాబ్ ముఖ్యమంత్రి పై వాదనను సూత్రప్రాయంగా ఆమోదిస్తూనే అంతపెద్ద బాధ్యత నిర్వహించడం ప్రభుత్వ యంత్రాంగానికి అసాధ్యమని అన్నారు. కాగా పెక్కు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఈవాదనకు సుముఖంగానే ఉన్నారని. ఆహార మంత్రులు నియమించిన ఉపసంఘం ఈ అంశాన్నికూడా పరిశీలించగలదని మైసూరు ప్రభుత్వ ప్రతినిధిఒకరు చెప్పారు

కాని ప్రధాని శాస్త్రి, ఆహారమంత్రి సుబ్రహ్మణ్యంగారలు పై సూచనకు పూర్తి వ్యతిరేకంగా ఉన్నారు. వీరి ప్రతిఘటనను ఐక్యవిధంగా ఎదుర్కొనగలిగితేనే సవ్యమైన పై సూచనను ప్రభుత్వంచే ఆమోదింపచేయటం సాధ్యం.

కలకత్తాలో ఇప్పటికే రేషనింగ్ అమలులో ఉంది. ఖరగ్‌పూర్, అసన్‌సోల్ మొదలైన నగరాలకుకూడా రేషనింగ్‌ను విస్తరింపచేయాలని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం నిర్ణయించింది. మహారాష్ట్ర ప్రభుత్వం కూడా రేషనింగ్‌ను మరికొన్ని నగరాలకు విస్తరింపచేయాలని నిశ్చయించింది. పది లక్షల జనాభాకు పైగల అన్నినగరాలలోనూ రేషనింగ్ పెట్టాలనే సూచన ముఖ్యమంత్రులు చర్చించారు.

కాగా రేషనింగ్ జయప్రదం కావాలంటే టోకుధాన్య వ్యాపారం ప్రభుత్వం చేతులలో ఉండాలి, దేశంలో సరుకు లేకుండా రేషనింగ్ ప్రవేశ పెట్టినందువలన ఇప్పటికే కలకత్తా, బొంబాయిలాంటి నగరాలోనూ, కేరళలోనూ పరిస్థితి అధ్వాన్నంగా ఉంది.

గత్యంతరం లేక దిగుమతికి లొంగి ప్రభుత్వం టోకుధాన్య వ్యాపారాన్ని నిర్వహించే బాధ్యతను తీసుకొనటానికి నిరాకరిస్తున్నది. వచ్చే కొద్ది వారాలలో అమెరికానుండి 10 లక్షల టన్నుల గోధుమలు దిగుమతి కానున్నాయని, పి. యల్. 480 క్రింద అమెరికాతో మరొకొత్త ఒప్పందం చేసుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వార్తలను ప్రభుత్వం ప్రచారంలో పెడుతున్నది. ఈతరహామైన సాదివేత మాటలద్వారా, తాను నిర్వర్తించవలసిన బాధ్యతనుండి తప్పుకోవటం ప్రభుత్వానికి మామూలైంది. గత సంవత్సరం అలాగే జరిగింది. ఈ సంవత్సరమూ అదే జరిగే ప్రమాదమున్నది.

ఈ సాదివేత విధానాన్ని ఓడించటానికి ప్రజా కార్యచరణ ఒక్కటే మార్గం.

బీహార్‌లో కమ్యూనిస్టుపార్టీ, సంయుక్త సోషలిస్టుపార్టీలుకలిసి రాష్ట్రవ్యాపితప్రదర్శనలు ప్రారంభించాయి. రాష్ట్రవ్యాపితంగా అఖిలపక్ష ఆహార కమిటీలు ఏర్పరచి,దొంగనిల్వలను వెలికిలాగే ఉద్యమాన్ని ప్రారంభించాలనిపశ్చిమ బెంగాల్ కమ్యూనిస్టు సమితి తీర్మానించింది. కలకత్తాలోనూ తదితర నగరాలలోనూ, ఆహార ప్రదర్శనలు ఇప్పటికే ప్రారంభమైనాయి. కేరళలో కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన రాష్ట్రవ్యాపిత పాద యాత్ర జరుగుతున్నది.

వివిధ రాష్ట్రాలలో జరుగుతున్న ఈ ప్రజోద్యమాలను సంఘటితపరచి, ప్రభుత్వ ఆహార విధానాన్ని మార్పించేందుకై అఖిల భారత ఉద్యమం ఒకటి ప్రారంభం కావలసి ఉంది. ఆ సమస్యను చర్చించేందుకై, ఆగస్టు 16,17 తేదీలలో వివిధ కార్మిక సంఘాలకు చెందిన 2 వేల మంది ప్రతినిధులు ఢిల్లీలో సమావేశం కానున్నారు.

ఉత్పత్తిదారుకు గిట్టుబాటైన ధరలు

అధికోత్పత్తిని సాధించటం అనుకున్నంత ఉత్సాహం కలిగించటం ఆహార సమస్య పరిష్కారానికి అత్యవసరం.

ఆహార పంటలకు ప్రభుత్వం ధరలైతే నిర్ణయించింది. కాని, ఆ ధరలు పండించే రైతుకు దక్కటంలేదు. పంట చేతికి వచ్చీ రాకముందే, పేదరైతాంగం ప్రభుత్వం ప్రకటించిన రేట్లకంటె తక్కువ ధరలకు సరుకును నిల్వదారులకు అమ్ముకుంటున్నారు. నిల్వదారులు, పెద్ద భూస్వాములు సరుకును దాచివేస్తున్నారు. చీకటి వ్యాపారం సాగిస్తున్నారు.

పండించే రైతునుండి సరాసరి ప్రభుత్వం సకాలంలో పంటను కొనుగోలుచేసి, సరుకును ప్రభుత్వ గోదాములలో నిల్వచేయాలి అలా కాక, పంట అంతా నిల్వదారుల చేతులలోకి పోయిన మీదట రంగంలోకి ప్రవేశించి ప్రయోజనం లేదు

అంతేకాదు, రైతాంగానికి గిట్టుబాటైన ధరలను నిర్ణయించాలి, వ్యవసాయానికి అవసరమైన ఎరువులు తదితర వస్తువులను రైతు బ్లాక్‌మార్కెట్లో తప్ప కొనలేకపోతున్నాడు. ఇంత కష్టపడి పండించిన పంటకు సరసమైన ధర రాబట్టుకోవాలని రైతు వాంఛించటం సహజం, న్యాయం. కనుక, ప్రభుత్వం కనీస ధరలను నిర్ణయించే సందర్భంలో ఈ అంశం గుర్తించుకోవడం అవసరం.

ఆహార సంక్షోభం ఇంత తీవ్రంగా ఉన్నా బంజర్లను పేద రైతాంగానికి సాగుకు ఇవ్వక ప్రభుత్వం పాడు పెట్టి వుంచటం దారుణం. ప్రస్తుతం దేశంలో సాగుకు లాయకీ అయిన 21 లక్షలఎకరాల బంజరుభూములు ఉన్నవని, వాటిని వినియోగంలోకి తీసుకురావాలని ప్రభుత్వం నియమించిన ఉప్పల్ కమిటీ సూచించింది. ప్రభుత్వ బంజరుభూములేకాక, పెక్కు రాష్ట్రాలలో పెద్ద భూస్వాములవద్ద వేలాది ఎకరాలు బంజర్లుగా పడివున్న విషయం అనుభవైకవేద్యం.

టోకు ధాన్యవ్యాపారాన్ని ప్రభుత్వం నిర్వహించాలన్నా, బంజరను పేదలకు పంచి అధికోత్పత్తి సాధించాలన్నా, భూస్వాముల, ధాన్యం నిల్వదారుల ఒత్తిడిని ప్రభుత్వం తట్టుకోగలగాలి. ఆ వర్గాలు చేసే వాదనలనే, తాము వల్లించే ధోరణిని ప్రధాని శాస్త్రి, తదితర [illegible] విసర్జించాలి. ప్రభుత్వ విధానాలలో అట్టిమార్పు రానిదే ఆహార సంక్షోభం పరిష్కారం కాదు.

అభివృద్ధి నిరోధక వర్గాల వాదనలకు శాస్త్రి వత్తాసు

ఆహార సమస్యపైననే కాదు, నాలుగో ప్రణాళికా లక్ష్యాలపైన కూడా ప్రధాని శాస్త్రి అభివృద్ధి నిరోధక వర్గాల వాదనను పునశ్చరణ చేస్తున్నాడు.

నాలుగో ప్రణాళిక మొత్తాన్ని 21500 కోట్ల కంటె ఏ పరిస్థితులలోనూ తగ్గించరాదని జాతీయాభివృద్ధి మండలికి చెందిన వనరుల ఉపసంఘం నిర్ణయించింది. జాతీయాదాయం కనీసం 6.5 శాతం పెరగాలంటే పై మొత్తం తప్పనిసరి. కాగా 3000 కోట్ల లోటును పూడ్చడానికి ప్రజలపై అదనపు పన్నులవేయటంమినహా మరోమార్గంలేదంటూ అభివృద్ధినిరోధక వర్గాలకు తోడ్పడే సూచనను వనరుల ఉపసంఘం చేసింది.

అసలింత పెద్ద ప్రణాళికను నిర్వహించడం అసాధ్యమని ఆ మొత్తాన్ని బాగాతగ్గించాలని అమెరికాకు చెందిన ప్రపంచబ్యాంకువర్గాలవారు ఆయాచిత సలహా లిస్తూనే వున్నారు వారి సహాయంకొరకై భారతప్రభుత్వం అదేపనిగా అర్రులుచాచటం మామూలైంది కనుక, వారి ఆయాచిత సలహాలకు రుణదాతల మాటల కుండే విలువ ఉండనే ఉన్నది.

మసానీలాంటి స్వతంత్ర పార్టీ నాయకులు ప్రణాళికలను మొత్తం బుట్టదాఖలు చేయాలని పదే పదే ప్రకటనలు చేస్తున్నారు. మద్రాసువాణిజ్యమండలిసభలో మాట్లాడుతూ, మాజీ జస్టిస్‌పార్టీనాయకుడు శ్రీఆర్కాటు రామస్వామి మొదలియార్ అదేమాట అన్నారు.

ఇపుడు బైటవారెవరో కాక, సాక్షాత్తు భారత ప్రధాని శాస్త్రి అదేవాదన చేస్తున్నాడు.

నాలుగో ప్రణాళికను ఒక ఏడాదిపాటు వాయిదా వేయాలని ప్రధాని శాస్త్రి సూచించినట్లు, కాగా ప్రణాళికా సంఘం అందుకు అంగీకరించనట్లు న్యూఢిల్లీ నుండి వార్త వెలువడ్డది అలాంటి సూచన ఏదీ ప్రధాని చెయలేదని ఆర్థిక మంత్రి కృష్ణమాచారి అనవచ్చుగాక కాని ఆ మాట విశ్వసించరాదు ప్రధానిశాస్త్రి ఈ సూచనను చాలాకాలం నుండి చేస్తున్నట్లు రామస్వామి మొదలియార్ ప్రసంగం ద్వారా కూడా వెల్లడవుతున్నది.

ఇది చాలా ప్రమాదకరమైన సూచన ప్రధాని శాస్త్రి ఇట్టి సూచన చేయటం మరీ అభ్యంతరకరం, ఆందోళన కరం.

అటు అమెరికన్లు, ఇటు దేశంలోని అభివృద్ధి నిరోధకులు, ప్రధాని శాస్త్రి – యీ మూడుశక్తులు కలిసి నాలుగో ప్రణాళికలో కోత పెట్టించాలని చూస్తున్నాయి.

ఇందుకు ప్రధాని శాస్త్రి చేసే వాదనలు ఎంతో ఆశ్చర్యంగా ఉన్నాయి.

కాంగ్రెసు అంతఃకలహాలు

పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్, బెంగాల్ వంటి రాష్ట్రాలలో కాంగ్రెసుపార్టీ అంతరంగిక కలహాలతో సతమతమవుతున్నదని, ప్రణాళికా పథకాలపై మంత్రులు శ్రద్ధవహించలేక పోతున్నారు. కనుక ఒక ఏడాది ప్రణాళికా పథకాలను ఆపుచేయాలని ఒక వాదన.

కాంగ్రెస్‌పార్టీ అంతరంగిక కలహాలు పై రాష్ట్రాలలో పరాకాష్ట నందుకున్న మాట నిజం. ప్రణాళికా పథకాలనేకాదు, ఆహార సమస్య పరిష్కారానికి అత్యవసరమైన ధాన్యసేకరణను కూడా ఆ ప్రభుత్వాలు చేయుటం లేదు. ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వ యంత్రాంగమంతా, కాంగ్రెసుపార్టీ ఎన్నికలలో అధికార వర్గాన్ని బలపరచటానికి దుర్వినియోగమవుతున్నది.

కాంగ్రెసుపార్టీ అసమర్థతకు, దివాళాకోరుతనానికి పై పరిస్థితులు తార్కాణం. ప్రజలను పాలించే హక్కు కాంగ్రెసుపార్టీ కోల్పోతున్నదనటానికది చిహ్నం.

కాని నాలుగో ప్రణాళికా కాంగ్రెస్‌పార్టీ స్వంత వ్యవహారంకాదు. జాతి యావత్తూ ఆమోదించిన ఒక లక్ష్యం, స్వతంత్ర ఆర్థిక ప్రగతికి ప్రణాళికలను ఒక మార్గంగా యావజ్జాతి ఆమోదించింది. ఇది జాతీయ మూలసూత్రాలలో ఒకటి. ఆ విధానాన్ని కాంగ్రెసు అంతరంగిక కలహాల పేరుతో ఆపు చేయరాదు. పరిస్థితి అలా ఉంటే కాంగ్రెసు పార్టీ కనీసం ఆ రాష్ట్రాలలోనైనా అధికారం నుండి తప్పుకోవాలి. అంతేగాని ప్రణాళికను వాయిదా వేయాలనే సూచన చేసే హక్కు ప్రధాని శాస్త్రికి లేదు

మూడో ప్రణాళిక పూర్తి కావస్తున్నది. జాతీయ ఆదాయం 1950-51 లో 102 కోట్లు కాగా, 1965 నాటికి 190 కోట్లు అయింది. కాని ఈ ప్రణాళికల ఫలితంగా సంపదలో హెచ్చు భాగం ధనికవర్గాల చేతులలోకే పోయింది.

పట్టణ ప్రాంతాల సంపదలో 70 శాతానికి పైగా ఒకడజన్ కుటుంబాల చేతులలో కేంద్రీకృతమైంది. గ్రామ సీమలలో 60 శాతం సంపద 13 శాతం ప్రజల చేతుల్లోకి ప్రవహించింది.

కార్మికుల నిజవేతనాలలో గత 15ఏండ్లుగా ఎట్టి అభివృద్ధిలేదు. ధరలపెరుగుదల లెక్కలలోని మోసాన్ని కూడా దృష్టిలో పెట్టుకుంటే కార్మికుల నిజవేతనాలు నిజానికి పడిపోయాయి నిరుద్యోగులసంఖ్య పెరిగింది. ఒక్క పశ్చిమ బెంగాల్‌లో 1951 లో సుమారు 9½ లక్షల నిరుద్యోగులుంటే. 1965కు వారిసంఖ్య 11½ లక్షలైంది. నాలుగో ప్రణాళిక ఆఖరుకి ఈ సంఖ్య మరింత పెరిగే సూచనలున్నాయి

ఈ లోపాలన్నిటికి. అసలు ప్రణాళికలే కారణమనికనుక వాటినిబుట్టదాఖలు చేయాలని, స్వతంత్రపార్టీ వాదన. ప్రణాళికానిర్వహణలో ప్రభుత్వం ధనికవర్గాలపట్ల ప్రదర్శిస్తున్న పక్షపాతం ఈ వ్యత్యాసాల పెరుగుదలకు కారణమనేది అసలు వాస్తవం.

ప్రణాళికలు ప్రజలకు ప్రయోజనకరంగా వుండాలంటే వాటి నడకలో సమూలమైన మార్పులు అవసరం. సాధారణబీమా వ్యాపారం, బ్యాంకులు, విదేశీ నూనె కంపెనీలను, ధాన్యం టోకు వ్యాపారాన్ని జాతీయం చేయటం వంటి కనీస గుత్త వ్యతిరేక చర్యలు తీసుకొంటేనే ప్రణాళికలు ముందుకు సాగగలవు.

అర్థికంగా దేశం ముందుకైనా పోవాలి. లేక వెనక్కైనా పోవాలి. ఒక సంవత్సరం వాయిదావేసి, తర్వాత తీరికగా పనులు చేసుకోటానికి ఇదొక ఆటకాదు. ప్రధానిశాస్త్రి సూచన నెగ్గితే మొత్తంప్రణాళికల భవిష్యత్తే ప్రమాదంలోపడుతుంది. ఈ సూచనను దేశంలోని ప్రజాతంత్ర వాదులందరూ తీవ్రంగా ప్రతిఘటించవలసి ఉంటుంది.

— బలరామమూర్తి

'వియత్నాం ప్రజలకు విజయం తథ్యం'

ప్రపంచ శాంతి మహాసభపై వియత్నాం ప్రజారిపబ్లిక్, దక్షిణ వియత్నాం ప్రతినిధివర్గాల విశ్వాసప్రకటన

హెల్సింకి, జూలై 22

శాంతి మహాసభ జయప్రదమైనందుకూ, మహాసభలో వియత్నాం సమస్యకు అధికతర ప్రాముఖ్యమిచ్చి వియత్నాంపట్ల తన దృక్పథాన్ని నిర్ద్వంద్వంగా ప్రకటించినందుకూ తమ ప్రతినిధి వర్గాలు సంతోషం వెలిబుచ్చుతున్నాయని శాంతి, జాతీయ స్వాతంత్ర్యం, సార్వత్రిక నిరాయుధీకరణల కొరకు జరిగిన ప్రపంచ మహాసభలో పాల్గొన్న ప్రజాస్వామిక వియత్నాం రిపబ్లిక్ ప్రతినిధివర్గం దక్షిణ వియత్నాం ప్రతినిధివర్గం జారీచేసిన ఒక సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

యుద్ధప్రమాదంతో కూడుకొని వున్న అమెరికా ప్రభుత్వ దురాక్రమణ పథకాలను, చర్యలను, 'బేషరతు చర్చలు' అంటూ అధ్యక్షుడు జాన్సన్ మాట్లాడే మోసంతో కూడిన సంప్రతింపులను మహాసభ స్పష్టంగా బట్టబయలు చేసిందని వారు సంయుక్త ప్రకటనలో తెలియజేశారు.

అమెరికా సామ్రాజ్యవాదుల దురాక్రమణ పూరిత ఎత్తుగడలను అరికట్టేందుకు, యుద్ధజ్వాలలను రగిల్చేందుకు సామ్రాజ్యవాదులు సాగిస్తున్న ప్రయత్నాలను తుదముట్టించేందుకు వియత్నాం ప్రజలు సాగిస్తున్న చర్యలతో ప్రపంచ వ్యాపిత శాంతి శక్తుల ప్రయత్నాలను ఏకోన్ముఖం చేయుటకు వీలుగా ఆచరణ యుక్తమైన స్పష్టమయిన కార్యక్రమాన్ని మహాసభ రూపొందించిందని వారు తెలియజేశారు.

ప్రపంచ వ్యాపిత శాంతిశక్తులు, యావత్తు సోషలిస్టు శిబిరం, అన్ని స్వతంత్ర దేశాలు స్వాతంత్ర్యం కొరకు పోరాడుతున్న ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల ప్రజలు, పెట్టుబడిదారీ దేశాల ప్రజలు ఐక్యంగా వియత్నాం ప్రజల్ని బలపరచుతున్నారని మహాసభ ప్రకటన తెలియజేస్తోందనికూడా వారా ప్రకటనలో పేర్కొన్నారు.

యావత్తు అభ్యుదయ మానవాళి సాగిస్తున్న ఏకోన్ముఖ ప్రయత్నాల ఫలితంగా వియత్నాం ప్రజల న్యాయ సమ్మతమైన పోరాటం తప్పనిసరిగా విజయం సాధించగలదనీ, వియత్నాంలో శాంతి పునఃస్థాపితం కాగలదనీ, తద్వారా ప్రపంచశాంతి బలపడగలదని స్పష్టపరచిన శాంతిమహాసభ ప్రకటనను వారు తమ సంయుక్త ప్రకటనలో పేర్కొని, మహాసభపట్ల తమకు గల అచంచల విశ్వాసాన్ని మహోత్సాహముతో తెలియజేశారు.

విశాలాంధ్ర

శ్రీ సుందరయ్యను వెంటనే విడుదల చేయాలి

శ్రీ సుందరయ్యగారు, జీర్ణకోశానికి సంబంధించిన వ్రణంతో తీవ్రంగా బాధపడుతూండగా, చికిత్సకై జైలు అధికారులు ఆయనను ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించారు.

శుక్రవారం సాయంత్రం 7 గంటల నుండి 9-30 గంటలలోగా 3 సీసాల రక్తంఎక్కించవలసివచ్చిందంటేనూ ఒకేరోజున రెండుసార్లు రక్తస్రావం జరిగిందంటేనూ పరిస్థితి ఎంతతీవ్రంగా ఉన్నదో గ్రహించవచ్చు.

విచారణ లేకుండా పోటీపార్టీనాయకులను నిర్బంధించివుంచటమే ప్రభుత్వ నిరంకుశ విధానానికి చిహ్నం. తీవ్రమైన అస్వస్థతకు లోనైన శ్రీ సుందరయ్య గారిలాంటివారిని వెన్వెంటనే విడుదల చేయకపోవటం ప్రభుత్వ వర్గాల అమానుషత్వానికి, కక్షతో కూడిన వైఖరికి తార్కాణం

కనుక వెన్వెంటనే ఎట్టి షరతులు లేకుండా శ్రీ సుందరయ్యగారిని విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాము

విఠల్ రావు కుటుంబ సహాయ నిధి

31 వేల రూపాయలకు పైగా వసూలు

కొత్తగూడెం, జూలై 24

అమరజీవి టి. వి. విఠల్‌రావుగారి కుటుంబ సహాయ నిధిక్రింద 22 వ తేదీ వరకు రు. 31 786-46 మొత్తం వసూలైనట్లు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంవారు నేడు తెలియజేశారు

ఈ నెల 16 వ తేదీవరకు వసూలైన మొత్తం	రు. 24,153-50
17 వ తేదీనకొత్తగూడెం కాలరీస్‌లో వసూళ్ళు	రు. 4,711 96
21 వ తేదీన ఇల్లెందు కాలరీస్‌లో	రు. 3,921-00
	రు. 31,786-46

జూన్ 29 వ తేదీనుండి యీ రెండు చోట్ల దినసరి, నెలసరి పనివారివద్ద విరాళాల సేకరణ జరుగుతూ వుంది. మొత్తం రు 50 000 ల నిధి సేకరించాలని నిర్ణయించటమైంది. కొత్తగూడెం ఇల్లెందు ప్రాంతాలలోపలనే, బెల్లంపల్లి గూడా ఇతర కార్మిక సంఘాలవారు యీ కృషికి చేయూతనిచ్చి గని కార్మికోద్యమానికి తమ జీవితాన్ని అర్పించిన చేసిన శ్రీ విఠల్‌రావుగారి సేవపట్ల తమ ఆదరాభిమానాన్ని వ్యక్తం చేయాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ విజ్ఞప్తిచేస్తున్నది

◆ ◆ ◆

ఆహార సమస్యపై బెంగాల్ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమం

జూలై 30 న ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ప్రదర్శనలు

కలకత్తా, జూలై 24

పశ్చిమ బెంగాల్ రాష్ట్ర కమ్యూనిస్టు సమితి మూడు రోజుల చర్చలు జరిపిన అనంతరం ఒక ప్రకటనచేస్తూ రాష్ట్రంలోని దొంగ నిల్వలను బయటకు లాగేందుకు అతివాద పార్టీలు ప్రజా సంఘాలు సంఘటితపడి కృషిచేయాలని పిలుపిచ్చింది ఆహార సమస్యపై ప్రభుత్వ కార్యాలయాల ఎదుట జూలై 30 న ప్రజాప్రదర్శనలను జరపటానికి సమితి నిర్ణయించింది

ఆహార ధాన్యాల తరలింపు క్రమబద్ధంగానూ, క్రమశిక్షణతోనూ సాగించేందుకు ఎక్కడికక్కడ ఆహార కమిటీలు వలంటీర్ దళాలను ఏర్పాటు చేయాలని కమ్యూనిస్టు సమితి పిలుపిచ్చింది.

ప్రస్తుత ఆహార సంక్షోభాన్ని తొలగించేందుకు, రేషనింగ్ ప్రవేశపెట్టబడని ప్రాంతాల్లో రేషనింగ్‌ను ప్రవేశపెట్టాలని, ఆ ప్రాంతాలకు అవసరమైన ధాన్యాన్ని సరఫరా చేయాలని, రేషనింగ్ ఉన్న ప్రాంతాలలో, రేషనింగు హెచ్చించాలని, కిరసనాయిలు ప్రజలకు అందేటట్లు తగు చర్యలను తక్షణమే తీసుకోవాలని రాష్ట్ర కమ్యూనిస్టు సమితి సూచించింది.

దీర్ఘకాల చర్యగా ఆహారధాన్య వ్యాపారాన్ని జాతీయం చేయాలని సమితి డిమాండ్ చేసింది ఆహారధాన్యాల ఉత్పత్తి పెరిగినప్పటికీ రాష్ట్రంలో తీవ్ర ఆహార సంక్షోభం ఏర్పడటం పట్ల రాష్ట్ర కమ్యూనిస్టుసమితి తీవ్ర ఆందోళనను ప్రకటిస్తూ తీర్మానం చేసింది ఈ కోర్కెలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చేందుకు ప్రభుత్వ కార్యాలయాల ఎదుట జూలై 30 వ తేదీన ప్రదర్శనలు, సభలు జరపటానికి నిర్ణయించింది.

గని ప్రాంతాలలో ప్రభుత్వం అమలు జరుపుతున్న నిర్బంధ చర్యలను ఖండిస్తూ సమితి మరో తీర్మానాన్ని చేసింది. ఈప్రాంతాలలో ఎట్టి దుష్టచర్య జరిగినప్పటికీ మజ్దూర్ సభ నాయకులను దేశరక్షణ చట్టంక్రింద ప్రభుత్వం అరెస్టు చేసేదని సమితి వివరించింది.

మిద్నపూర్ జిల్లాలోని దాంటన్‌లో అధిక శిస్తును నిరసించిన ప్రజలపై, ఉద్యోగులపై పోలీసులు జరిపిన హింసాకాండలను సమితి ఖండించింది.

హిందీపరీక్షలు వాయిదా

హైదరాబాద్ జూలై 24

ఆగస్టు 21 నుంచి 23 వరకూ జరగవలసిన హైదరాబాద్ హిందీ ప్రచారసభవారి పరీక్షలు అనివార్యమైన ఇబ్బందులవలన వాయిదా పడినవి. ఈ పరీక్షలు సెప్టెంబరు 11, 12, 13 తేదీలలో జరగగలవనీ హైదరాబాద్ హిందీ ప్రచారసభ రిజిస్ట్రారు ప్రకటిస్తున్నారు.

వెనుకబడిన దేశాలకు పశ్చిమరాజ్యాల సహాయం

పారిస్, జూలై 23

ఆఫ్రికా, ఆసియా, లాటిన్ అమెరికాలలోని అభివృద్ధి చెందుతున్న దేశాలకు మంచి షరతులపై అధిక సహాయాన్ని చేయాలని పశ్చిమరాజ్యాలు నిర్ణయించుకున్నట్లు నేడొక ప్రకటన వెలువడింది.

ఆర్థిక సహకారాభివృద్ధి సహాయక సంస్థ కమిటీ రెండు రోజులపాటు సమావేశమైన అనంతరం విడుదలచేసిన ప్రకటనపై విధంగా తెలియ జేసింది.

నేటి ప్రపంచం :

అమెరికాబెదిరింపుకు అయూబ్ సమాధానం

చైనా పాకిస్తాన్ల ఐక్యం తనకు అవసరమనుకొన్న దానికన్నా ఎక్కువదూరం పోతున్నట్లు తోచింది కాబోలు అమెరికా. పాకిస్తాన్ నియంతను బెత్తం చూపి బెదిరిద్దామనుకొన్నది

పాకిస్తాన్ తృతీయ పంచవర్ష ప్రణాళిక తొలి సంవత్సరానికి 50 కోట్ల డాలర అప్పు ఇచ్చే విషయమై చర్చించడానికి జూలై 19 వ తేదీన జరగవలసిన 'పాకిస్తాన్ సహాయక దేశాల బృందం' సమావేశం వాయిదా వేయవలసిందిగా అమెరికా ప్రభుత్వాంగాలను కోరింది.

ఒకవేళ ఈ సమావేశం జరిగితే తమపాకిస్తాన్‌కు చేయగల సహాయం ఎంతమంటో ఏమీ చెప్పలేమని కూడా అమెరికా స్పష్టం చేసింది

విదేశాలకు అమెరికా చేయగల ఆర్థిక సహాయం సంబంధించిన బిల్లును అమెరికా ప్రతినిధుల సభ ఇంకా ఆమోదించనందువల్ల తామీ వైఖరిని అవలంబించవలసి వచ్చిందని అమెరికా ప్రభుత్వ వివరణ.

విదేశ సహాయపు బిల్లుపై అమెరికా కాంగ్రెస్ ఎట్టి నిర్ణయం చేయకముందే అమెరికా అధ్యక్షుడు అనేక విదేశాలకు ఆర్థికసహాయం మంజూరు చేసిన ఉదాహరణ లున్నాయి. కాబట్టి ఇప్పుడు అమెరికా చెప్పుతున్నది కుంటిసాకు అనేది స్పష్టమే. ఇది కుంటిసాకనే విషయం పాకిస్తాన్‌కు అర్థంకావాలనే అమెరికా కోరికకూడా. అసలు కారణం అందరికీ తెలుసు. దాన్ని దాయడానికి కూడా అమెరికా ప్రయత్నించడంలేదు.

ఇటీవల అమెరికా కాంగ్రెస్ విదేశసహాయ ఉపసంఘంలో ప్రసంగిస్తూ, అమెరికా విదేశాంగ సహాయమంత్రి ఇలా అన్నారు :

"ఆగ్నేయాసియాలో కమ్యూనిస్టు చైనా దురాక్రమణ కుట్రలు రాను రాను స్పష్టమవుతున్న తరుణంలో పాకిస్తాన్ చైనాతో మరింత నెయ్యం నెరపడం ఆందోళనకరంగా వుంది."

వియత్నాం యుద్ధంలో తల మున్కలై పోతూ, పరాజయ పరాభవాలు తప్పని పరిస్థితి ఏర్పడేకొద్దీ అమెరికా సామ్రాజ్యవాదుల దురహంకారం ఉన్మాదస్థాయి నందుకొంటూ వుంది.

ఉత్తర వియత్నాంపై అమెరికా విమాన దాడులు ఆపాలని సూచించిన మాత్రానికే భారత ప్రధానిని ఏదో ఒక రూపంలో అవమానించడానికి తలపెట్టాడు జాన్సన్. తోటి సామ్రాజ్యవాద దేశమూ అట్లాంటిక్ కూటమిలో భాగస్వామీ అయిన ఫ్రాన్సువంటి దేశంపై అమెరికా జంకూగొంకూ లేకుండా గూఢచారి చర్యలకు పూనుకోవడానికి గల కారణాల్లో ఒకటి. డీగోల్ వియత్నాం సమస్యపై జాన్సన్ వైఖరిని బలపరచ నిరాకరించడమే.

తనమాటకు [illegible] లెక్కా. చాలా కాలంగా తన చెప్పుచేతల్లో వుంటూ తానే నేర్పరచిన సీటో, సెంటో సైనిక కూటముసభ్య దేశంగావుంటూ, తానిచ్చిన ఆయుధబలంతో మిడిసిపడే పాకిస్తాన్, వియత్నాంలో తన కొంపలారిపోతూవుంటే చైనాతో మరీ నేస్తంగా వుండటమా అని అమెరికా కన్నెర్ర చేసింది.

పాక్ సహాయక దేశాల సమావేశం వాయిదా వేయాలని అమెరికా కోరుతున్నదనే సంగతిని అయూబ్‌ఖాన్‌కు అధ్యక్షుడు జాన్సన్ కరాచీలోని తన రాయబారిద్వారా తెలియజేసిన వెను వెంటనే పాకిస్తాన్ జాతీయశాసన సభలో విదేశాంగ మంత్రి భుట్టో చేసిన ప్రసంగంలో ఇచ్చిన సమాధానం అమెరికాను ఉద్దేశించి చెప్పిన మాటలా గమనార్హం. శ్రీ భుట్టో ఇలా అన్నారు:

"చైనా సామ్రాజ్యవాద" ప్రస్తావన

'ఆఫ్రో ఆసియా మహాసభ ఐక్యతను చైనా ఉపయోగించుకొంటున్నదనీ ఆ మహాసభ చైనామహాసభతప్ప ఇతరం కాదనీ ఆరోపణ వస్తూవుంది. ఈ ఆరోపణను నిరాకరిస్తున్నాం. మేము చైనా పెత్తనాన్ని కాని మరే దేశం పెత్తనాన్ని గాని అంగీకరించము ఒక సామ్రాజ్యవాదం స్థానే మరో సామ్రాజ్యవాదం రావాలని మేముకోరటం లేదు. చైనాకు అటువంటి భయాలు వుంటే దానికి త్వరలో కనువిప్పు కలుగుతుంది....'

దీనితోపాటు ఆఫ్రికా ఆసియా దేశాల మహాసభలో తమ ఆసక్తికి అసలు కారణాలేమిటో కూడా భుట్టో బయట పెట్టారు.

"భారత దేశం సాగిస్తున్న మోసాన్ని బట్టబయలు చేయడానికి ఈ వేదికను ఉపయోగించవలెననే" తాము ఆశిస్తున్నట్లు భుట్టో అన్నారు.

13 వ తేదీ భుట్టో అన్న ఈ మాటలవల్ల జాన్సన్‌కు నమ్మకం కుదిరినట్లులేదు. 14 వ తేదీ అయూబ్‌ఖాన్ గొంతు మార్చారు. పాకిస్తాన్ ముస్లింలీగ్ వార్షిక మహాసభలో ప్రసంగిస్తూ ఇలా అన్నారు :

ఏ అర్థమైన కారణంలేకుండా మేము చైనా సోవియట్ యూనియన్‌లతో ద్వేషం పెట్టుకోవాలని అమెరికావారు కోరుతున్నట్లయితే, ఈ విషయంలో మేము అంగీకరించజాలము"

ఉద్దేశం ఏమైనాసరే సోషలిస్టు దేశంతో స్నేహంగా వుండదలచుకొన్నామనీ, అమెరికా షరతులను అంగీకరించబోమనీ అయూబ్‌ఖాన్ బహిరంగంగా ప్రకటించడం ముదావహం.

(అదే ప్రసంగంలో భారతదేశం తమపై కయ్యానికి కాలు దువ్వుతున్నదని ఆరోపిస్తూ మాట్లాడారు. కాని అది వేరే విషయం)

ఐతే, ఇవి వట్టి మాటలు కాకుండా వుండాలంటే అయూబ్‌ఖాన్ కొన్ని కనీసచర్యలు తీసుకోవాలి. వాటిలో ముఖ్యమైనవి. సామ్రాజ్యవాదులు మధ్య ఆసియా, ఆగ్నేయాసియాలలో తమ ఆధిపత్యం కొనసాగడానికి ఏర్పరచిన సీటో, సెంటో యుద్ధకూటముల నుండి పాకిస్తాన్ వైదొలగడం.

రెండవది తన దేశంలోగల అమెరికా యుద్ధస్థావరాలకు స్వస్తి చెప్పడం మూడవది వియత్నాంపై అమెరికా దురాక్రమణను బహిరంగా ఖండించడం.

ఇవి జరగకపోతే యివి అమెరికా నుండి ఆర్థిక సహాయం, మరికొంత ఆయుధ సహాయమూ పొందడానికై చెప్పుతున్న బెదిరింపు మాటలుగానే భావించవలసివుంటుంది

అయూబ్‌ఖాన్‌కు ఈ మాత్రమైనా మాట్లాడే గుండెధైర్యం కలగడానికి కారణం సోవియట్ చైనాలు, ప్రధానంగా సోవియట్ యూనియన్ బేషరతుగా పాకిస్తాన్ ప్రణాళికకు సహాయం అందిచేయ గలదనే హామీయే.

అయూబ్‌ఖాన్ సోవియట్ యూనియన్ సందర్శించినప్పటి నుండి పాకిస్తాన్‌కు ఆర్థిక సహాయం చేయడానికి సోవియట్ యూనియన్ సిద్ధంగా వున్నదనే వార్తలు వస్తూనేవున్నాయి.

తదనుగుణంగానే, పాకిస్తాన్‌కు సహాయం ఇవ్వడానికి అమెరికా నిరాకరించినట్లయితే, తాము బేషరతుగా ఇతోధిక సహాయం చేయగలమని సోవియట్ చైనాలు హామీ ఇచ్చినట్లు ఈనెల 16 వ తేదీ పాకిస్తాన్ ప్రభుత్వ ప్రతినిధి వెల్లడించారు.

అంతకుముందు రావల్పిండిలో అమెరికా రాయబారితో భుట్టో సంప్రతింపులు జరిపిన అనంతరం చైనా సోవియట్ రాయబారులు వేరువేరుగా భుట్టోను కలుసుకొని ఈ హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

అయూబ్‌ఖాన్ పై వైఖరి అవలంబించడానికి మరొక్క కారణం కూడా వుంది.

పాకిస్తాన్ ప్రజలలో అమెరికా వ్యతిరేకత రాను రాను ఉధృతమవుతోంది. ఢాకా మొదలగు ప్రాంతాలలో లోగడే అమెరికా వ్యతిరేక ప్రదర్శనలు జరిగాయి. ఈ సందర్భంలో ఈనెల 12 న తూర్పు పాకిస్తాన్ నాయకుడు భషానీ ఒక ప్రకటనచేస్తూ ఇలా అన్నారు:

ప్రస్తుత పాక్ ప్రభుత్వం సామ్రాజ్యవాదాన్ని తుదకంటా ఎదిరించి పోరాడుతుందనే భ్రమలకు ఎవరూ లోను కాకూడదు. దేశంలోని అభివృద్ధి నిరోధక శక్తులైన గుత్త పెట్టుబడి భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా విస్తృత ప్రాతిపదికపై సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్య సంఘటన నిర్మించవలసిన అవసరమున్నది.

పాకిస్తాన్ అభివృద్ధి కార్యక్రమాలకు అమెరికా తన సహాయం వాయిదా వేసినట్లు వెలువడిన వార్తపై 19 వ తేదీన వ్యాఖ్యానిస్తూ "అమెరికా బెదరింపులకు పాకిస్తాన్ లొంగిపోదని, ఏమైనప్పటికీ పాకిస్తాన్ ఆగ్నేయ పశ్చిమాసియా సైనిక కూటములనుండి వైదొలగాలని కోరారు.

అయితే ఆయనే అంతకుముందు ప్రకటనలో స్పష్టంచేసినట్లు అధికకాలంలో గుత్త పెట్టుబడి భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా సామ్రాజ్యవాద వ్యతిరేక ఐక్య సంఘటన ఏర్పడి బలీయమైన శక్తిగా రూపొందినప్పుడే ఆయన కోర్కె సఫలం కాగలదు.

అమెరికా తన సహాయాన్ని వాయిదా వేయదలచిందనే వార్త తెలియగానే ఈనెల 19 న ఢాకాలో ఢాకా విశ్వవిద్యాలయ విద్యార్థులు అమెరికన్ కార్యాలయం ఎదుట 'యాంకీస్ వెనక్కుపో' "అమెరికా యుద్ధ కూటములనుండి పాకిస్తాన్ వైదొలగాలి" 'మాకు డాలర్లువద్దు' అనే నినాదాలతో పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపారు. ఇటువంటి ప్రదర్శనలే కరాచీ [illegible] ప్రకటించడం, ఎల్లా అమెరికా కార్యాలయ రక్షణకు సాయుధపోలీసుల కావలా పెట్టవలసి వచ్చింది.

పాక్ వాణిజ్యసారి కామికవరాలు కూడా అమెరికా ఒత్తిడిని ఖండిస్తూ ప్రకటనలు చేశాయి. దేశమంతటా అమెరికన్ వ్యతిరేకత రోజురోజుకూ ఉధృతరూపం ధరిస్తున్న సూచనలు కనిపిస్తున్నాయి

అయూబ్‌ఖాన్ భవిష్యత్తులో ఎట్టి వైఖరి అవలంబించినప్పటికీ పాకిస్తాన్ ప్రజానీకంలో అమెరికన్ దురహంకారానికి వ్యతిరేకంగా పెరుగుతున్న ఆగ్రహం శుభ సూచకం, ఇది ముమ్ముందు సత్ఫలితాలకు దారి తీయగలదని ఆశిద్దాం.

—రామచంద్రరావు

గ్రీస్‌లో ప్రజాతంత్రస్థాపనకై ఉద్యమం: కమ్యూనిస్టుపార్టీ కర్తవ్యాలు

పపాండ్రియో ప్రభుత్వ వైఫల్యాలను ఆధారం చేసుకొని ఫాసిస్టుశక్తుల విజృంభణ

గ్రీస్ కమ్యూనిస్ట్ పార్టీ హెచ్చరిక

గ్రీస్‌లో రాజు పపాండ్రియో ప్రభుత్వాన్ని రద్దుచేసి సంక్షోభాన్ని సృష్టించాడు. గత ఫిబ్రవరిలో గ్రీస్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ చేసిన సమీక్షను ఈ వ్యాసంలో పొందుపరుస్తున్నాం. జూన్ నెలలో "పీస్ ఫ్రీడమ్ అండ్ సోషలిజం" (వరల్డ్ మార్క్సిస్టు రివ్యూ)లో ప్రచురించిన ఈ వ్యాసం ప్రస్తుత సంక్షోభాన్ని అర్థం చేసుకోడానికి ఉపయోగపడుతుంది.

గ్రీస్‌లో నేషనల్ రాడికల్ యూనియన్ (ఇ. ఆర్. ఇ.) ను అధికారంనుండి తొలగించిన తర్వాత గ్రీస్‌ను స్పెయిన్, పోర్చుగల్, పశ్చిమజర్మనీలాంటి దేశాలతో పోల్చివెయ్యడంలేదు. అయితే ఈ మార్పును బూర్జువా ప్రజాతంత్రం పునరుద్ధరింపబడినట్లు కొందరు భావించుచున్నారు. కాని యిది వాస్తవంకాదు.

1965 ఫిబ్రవరిలో సమావేశమైన గ్రీస్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ గ్రీసు పరిస్థితులను సమీక్షించి, విశాలమైన ప్రజాతంత్రంకై సాగించే పోరాటంలో కొన్ని లక్ష్యాలను నిర్దిష్ట కర్తవ్యాలను నిర్దేశించింది.

1

మితవాద ఇ. ఆర్. ఇ. పార్టీ పరిపాలనను తుదముట్టించడానికి రెండు సార్వత్రిక ఎన్నికలలో ఆ పార్టీని ఓడించడానికి ప్రజా ఉద్యమం ప్రముఖపాత్ర వహించింది. దానిలో కమ్యూనిస్టులు నాయకత్వం వహించారు. దేశంలో నూతన పరిస్థితిని ఆ ప్రజా ఉద్యమం సృష్టించింది.

ప్రజా పోరాటాలు

ఈ నూతన పరిస్థితిలో గమనించదగిన అంశం ఏమంటే గ్రీ దమనకాండ ప్రజలను రక్షించే కారమాన్లిస్ ప్రభుత్వం పతనంతో తమ కోర్కెలు నెరవేరుతాయనీ, దేశం ఎదుర్కొంటున్న అనేకసమస్యలు పరిష్కారం అవుతాయనీ ప్రజలు ఆశించుచున్నారు. 1964 వంవత్సరమంతా, 1965 ప్రారంభంనుండీ, కార్మిక వర్గ నాయకత్వాన ప్రజా ఉద్యమం క్రమంగా పెంపొంది విస్తరించింది. అనేక రూపాలు ధరించింది. 1964 లో 5 లక్షల మంది శక్తివంతమైన సమ్మె ఉద్యమంలో పాల్గొన్నారు. రైతులు, పట్టణాలలో మధ్య తరగతి రైతులు కార్యాచరణ ప్రారంభించారు. 1964 ఏప్రిల్ 6 వ తేదీన ఏథెన్సులో 80 వేల మంది కార్మికులు ట్రేడ్‌యూనియన్లలో ప్రజాతంత్రం కావాలంటూ యాత్ర సాగించారు. 1965 లో 40 వేలమంది యాత్రసాగించారు. ఏథెన్సులో మరొకసారి లక్షమందితో శాంతిమహాయాత్ర సాగింది. గ్రీసు సముద్రజలాల్లో అమెరికా అరవనౌకాదళం ఉండటానికి వ్యతిరేకంగా అసమ్మతి ప్రదర్శనలు చేశారు. సైప్రస్‌కు అండగా అనేకనగరాలలో సామ్రాజ్యవాదవ్యతిరేకచర్యలు జరిగాయి. ప్రజాతంత్రం కావాలంటూ పెద్దపెద్ద సభలు, ప్రదర్శనలు జరిగాయి. అత్యవసర చట్టాలను రద్దుచేయాలని, మిగిలియున్న రాజకీయ ఖైదీలనందర్నీ విడుదల చేయాలనీ, ఇతర ఖైదీలనందరినీ విడుదల చేయాలనీ కోరుతూ లక్షలాది వంతకాలతో కూడిన పెటిషన్లు పంపారు; సభలుజరిపారు.

ఇదే సమయంలో యునైటెడ్ డెమాక్రటిక్ లెఫ్ట్‌పార్టీ (ఇ.డి.ఎ.) బలమూ, పలుకుబడీ పెరిగింది. గత సంవత్సరం దాని సభ్యత్వం మూడురెట్లయింది. ఆ పార్టీకి చెందిన యువజన సంస్థ "లాంబ్రాకిస్ యూత్" సభ్యత్వంకూడా విపరీతంగా పెరిగింది.

పాక్షిక విజయాలు

ఈ ఉమ్మడి పోరాటం మూలంగా రాజకీయ ఖైదీలు చాలామంది విడుదలయ్యారు. గుత్తపెట్టుబడిదారులూ, ప్రభుత్వమూ కొంత ప్రతిఘటించినా కార్మికుల ఆర్థిక కోర్కెలు కొన్ని అంగీకరింపబడ్డాయి. రైతు సమస్యలు కూడా కొన్ని పరిష్కరింపబడ్డాయి. కార్మిక సంఘాలలో మున్సిపాలిటీలలో, సహకార సంస్థలు, తదితర ప్రజాసంస్థలలో ప్రజాతంత్రశక్తులు బలపడ్డాయి. ప్రజలు తమ పోరాటాలలో ప్రదర్శించిన సమరశీల శక్తిని నిలబెట్టుకోడమేగాక పెంపొందించుకొంటూ వచ్చారు. సెంట్రల్‌యూనియన్‌పార్టీ, ఇ.ఆర్.ఇ. పార్టీలు ఒక ఒడంబడిక చేసుకొని కేంద్ర మితవాద ప్రభుత్వాన్ని ఏర్పరచాలనే ప్రయత్నాన్ని సకాలంలో గ్రీస్ కమ్యూనిస్టుపార్టీ, ఇ. డి. ఎ. లు బట్టబయలు చేశాయి. అందుచేత అవి తమ పథకాన్ని కొనసాగించ సాహసించలేకపోయాయి. పైన చెప్పిన లాంటి ప్రభుత్వాన్ని ఏర్పరచాలనేది రాచరికానికీ, రాచరిక వీరాభిమాని ప్రభువులకూ విదేశీ సామ్రాజ్య వాదులకూ లక్ష్యమే.

సైప్రస్ ప్రజలు సాగించిన పోరాటానికి మద్దతిస్తూ గ్రీసు ప్రజలు సాగించిన పోరాటం, సోవియట్ యూనియన్ తదితర శాంతి కాముక దేశాలు ఈ పోరాటాలను బలపరచటం మూలంగా సైప్రస్ సమస్యపై ఉత్తర అట్లాంటిక్ కూటమి దుర్దేశపరిష్కార పథకం వమ్మయింది.

ఇన్ని విజయాలు సాధించినా గ్రీస్ దేశ రాజకీయ జీవితాన్ని ప్రజాతంత్రం చేయటం చాలా నెమ్మదిగా కొనసాగుతున్నదనీ ప్రమాదకరంగా ఉన్నదనీ, గ్రీస్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ హెచ్చరించింది.

ఇ ఆర్.ఇ. తిరిగి అధికారంలోకి రావాలనే దుస్తంత్రంతో ప్రజాతంత్ర ఉద్యమాన్ని ప్రతిఘటించుతోంది. అభివృద్ధి నిరోధక మితవాద శక్తులు ఈ పార్టీ ప్రజల వాణిని విన్నట్లుగా కొన్నాళ్లు ఎత్తుగడ కోసం నటించింది. కాని తర్వాత విదేశీ సామ్రాజ్య వాదులు, స్థానిక రాచరిక వర్గాల నియోఫాసిస్టులతో ఒప్పుదలగా వారి నిజస్వరూపాన్ని బయట పెట్టింది. గ్రీస్ కమ్యూనిస్టుపార్టీ, అతివాద శక్తుల పలుకుబడి పెంపొందడంతో గాభరాపడిన ఇ. ఆర్. ఇ. సెంటర్ యూనియన్ ప్రభుత్వ ఊగిసలాటు వైఖరిని, దాని వైఖరిని ఆధారం చేసుకొని ప్రజల విజయాలపై దాడి ప్రారంభించింది. దీనికి విదేశీ సామ్రాజ్య వాదులు ముఖ్యంగా అమెరికన్లు, రాచరికమూ మద్దతు ఇస్తున్నారు. ఇటీవలి కాలంలో లెమ్నోస్, నియో ఫాసిస్టు ప్రమాదంలాంటి దురాపాలను అవి పరించాయి.

1961 ఎన్నికల్లో ఎన్నికల్ని ఆధారంచేసుకొని తిరుగుబాటు చేయడానికి ఇ. ఆర్. ఇ. కుట్ర పన్నింది. ఈ విషయం కమ్యూనిస్టుపార్టీ ముందుగానే హెచ్చరించింది. తర్వాత సైన్యాధికారులు ప్రచురించిన ఒక పత్రంలో ఈ విషయాన్ని ధృవీకరిచారు. మాజీప్రధాని కారమాన్లిస్, ఉత్తర అట్లాంటిక్ కూటమి ఈ కుట్రకు ప్రధాన కారకులు. అప్పుడది పైపడ్యంలేదెంచినా, తర్వాతనూడా తమ ప్రయత్నాలను వారు వదులుకోలేదు.

ఇ. ఆర్. ఇ. తర్వాత అధికారానికి వచ్చిన సెంటర్‌యూనియన్‌పార్టీ దేశంలో ప్రజాతంత్ర పునరుద్ధరణకు తానుచేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనలేకపోవటం, మితవాదులనుండి లొంగిపోవటం, ప్రజా ఉద్యమాలను బలహీనపరచాలని ప్రయత్నించడం మొదలుపెట్టింది. అందుచేత ప్రజాతంత్రీకరణ నెమ్మదిగానూ, దాఖాలుగానూ కొనసాగుతూంది.

ప్రభుత్వ వైఫల్యాలు

ప్రభుత్వ విధానంలోని పరస్పర వైరుధ్యాలకు మూలం సెంటర్ యూనియన్ పార్టీలోనే ఉన్న విభిన్నధోరణులు ప్రస్ఫుటంచేస్తుంది. పేరుకు ఐక్యంగావున్నా, వివిధ పార్టీల, రాజకీయ వేత్తల కూటమిగా అది వ్యవహరించుతోంది. కార్మికవర్గ ఉద్యమం పైన, అతివాదులపైన సాగించే పోరాటంలో సాధ్యమైనంతవరకు పట్టు విడుపు వద్దని అవలంబించుతోంది. దాని ప్రధాన ఉద్దేశం పెట్టుబడిదారీవర్గ రాజకీయాధికారాన్ని నిలబెట్టటం. దానిలో గుత్త పెట్టుబడి దారులూ ఉన్నారు. కాని సామాన్య పెట్టుబడిదారులూ ఉన్నారు. జాతీయ ప్రముఖోద్యమంలో పాల్గొన్న అతివాద ప్రజాతంత్ర వాదులూ, ఇతర ప్రజాతంత్ర వాదులూకూడా ఉన్నారు.

సెంటర్ యూనియన్ మంత్రివర్గంలో మితవాదులది పైచేయి అయింది. అందుచేతనే ప్రభుత్వ విధానాలపైన ఆ ప్రభావం పడుతోంది.

ఈ మంత్రివర్గం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లో కొన్ని సంస్కరణలు చేసినా, గ్రీసు ప్రజల వాస్తవ అవసరాలు తీర్చే విధంగా దాని విధానంలేదు. ఎన్నికలవాగ్దానాలు కార్యక్రమాలు నెరవేర్చలేదు. ఆ సమస్యలను పరిష్కరింపజేయకుండా ఉండటమేగాదు, సరియైన ప్రజాతంత్ర విధానాలను కూడా అవలంబించలేదు. ఉదాహరణకు సైప్రస్ సమస్య క్లిష్టదశకు చేరుకొంది.

ఆర్థిక రంగంలో ప్రభుత్వం కొన్నిచర్యలు తీసికొంది. దీని అర్థం కార్మికుల కోర్కెలు తీర్చిందని కాదు, తీవ్రమైన ఆర్థిక సమస్యను సరిగా పరిష్కరించిందనీ కాదు. గుత్త వ్యాపారుల వ్యతిరేకంగా కార్మిక ప్రజలు సాగించిన పోరాటంలో ప్రభుత్వం గుత్త వ్యాపారుల పక్షాన నిలబడేది. కార్మికుల కోర్కెలను మొండిగా నిరాకరించుచున్న యజమానులను ప్రభుత్వ విధానాలు ప్రోత్సహించాయి. ఇదే సమయంలో విదేశీ గుత్త వ్యాపారుల ఒత్తిడికి లొంగుతూ, విదేశీ గుత్తవ్యాపారులకు దేశాన్ని తాకట్టు పెడుతూ వచ్చింది.

కామన్ మార్కెట్టులో చేరడానికి గ్రీస్ లోని బూర్జువా వర్గాలన్నీ అంగీకరించాయి. కామన్ మార్కెట్టులో సుంకాలను తగ్గించడం వల్ల ఉత్పన్నమయ్యే సమస్యలవల్ల గ్రీసు ఆర్థిక విధానం కూడా దెబ్బతింటుంది. ఇంతే గాక విదేశీ గుత్తవ్యాపారుల ఒత్తిడి కూడా పెరిగే సూచనలున్నాయి. దీని ఫలితంగా ప్రజల జీవన ప్రమాణాలపై, హక్కులపై, గుత్తపెట్టుబడిదారులు, స్థానికరాచరికవాదులు దాడిచేసే ప్రమాదముంది.

గ్రీసు విదేశాంగ విధానం రెండు బలహీనతలతో కూడివుంది. స్వతంత్ర విదేశాంగ విధానం అంటూ దానికి లేదు. ఉత్తర అట్లాంటిక్ కూటమిలోగాని, దాని మిత్రరాజ్యాలతో కలిసి అది వ్యవహరించే పద్ధతిలోగాని దానికి స్వాతంత్ర్యంలేదు. అంతర్జాతీయ సంబంధాలలో నేడు వస్తున్న పరిణామాలను గుర్తించి, తదనుగుణంగా చొరవ తీసుకునే శక్తి దానికి లేదు.

ప్రజా ఉద్యమం ఒత్తిడి మూలంగా ప్రభుత్వం కొన్ని చర్యలు తీసుకొన్న మాట నిజమే. ఉదాహరణకు, గ్రీస్–బల్గేరియా ఒడంబడికలు, యుగోస్లావియాతో స్నేహ వైఖరి, సోవియట్ యూనియన్‌ను సందర్శించడానికి ప్రధాని పపాండ్రియో సమ్మతించడం మొదలైనవి. అయితే ఈ ఉపయోగకరమైన చర్యలను విచ్ఛిన్నపరిచే మరి కొన్ని పనులు జరిగాయి. క్రీట్‌లో మిసైల్ స్థావరానికి అనుమతించడం, బహుముఖ అణు సేనలో పాల్గొనడానికి సూత్రప్రాయంగా అంగీకరించడం, సైనిక వ్యయాన్ని హెచ్చించడం. మిసైల్‌లతో కూడిన అమెరికా ఆరవ నౌకాదళం గ్రీసు రేవుల సందర్శించడానికి అనుమతి నివ్వడం. వియత్‌నామ్‌లో అమెరికా వాళ్ళు సాగించే నీచ యుద్ధంపై మూగనోము పట్టుకు పడ్డారు.

అన్నిదేశాన్న ప్రజాతంత్ర సూత్రాన్ని పునరుద్ధరించి విస్తృత పరచాలనే కీలకసమస్య విషయంలో సెంటర్ యూనియన్ ప్రభుత్వం ప్రజాతంత్ర పరిస్థితిని స్థిరపరచడానికి గాని, నియోఫాసిస్టు మితవాద ఎత్తులను నిర్మూలించడానికి గాని, న్యాయ ప్రభుత్వ సంస్థలలో ప్రజాతంత్రం నెలకొల్పడానికి గాని అది ఏమీ చేయలేదు.

గతంలో కారమాన్లిస్ ప్రభుత్వం తీసుకొన్నచర్యలను జ్ఞాపకంచేసే చర్యలనే పిరికితనంతో ఈ ప్రభుత్వమూ తీసుకొంది. ఉదాహరణకు నమ్మదేనే వారిని బలవంతంగా పోర్ కార్యాలయాలకై సమీకరించడం, ప్రదర్శనలపై పోలీసుల హింసాకాండ, కార్మిక సమూహ్య నాయకత్వంలో కార్మికవర్గ శత్రువులను తిరిగి ఉంచడం, వియత్నామ్‌లో నీచ యుద్ధాన్ని సాగించే అమెరికా సామ్రాజ్యవాదులకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరిపిన విద్యార్థులపై దమన నీతిసాగించడం, ఉత్తర అట్లాంటిక్ కూటమిద్వారా సైప్రస్ సమస్యను పరిష్కరించాలని ప్రయత్నించడం వగైరా దానినే వ్యక్తంచేస్తున్నది. ప్రజాతంత్రమైన సూత్రాల ప్రభావంవల్ల చేయబడిన వాటికి చట్టరూపం ఇవ్వలేదు ప్రభుత్వం. అంతర్యుద్ధ కాలంనాటి, ఆ తర్వాతి అభివృద్ధి నిరోధక ప్రభుత్వంనాటి అత్యవసరచట్టాల విషయంలో కూడా ప్రజాతంత్రీకరణ జరగలేదు.

సంవత్సరంక్రితం 'అత్యవసర చట్టాలను రద్దుచేసే' బిల్లు ముసాయిదా తయారుచేసింది. అసలు ఉద్దేశ్యాలు సంతృప్తికరంగా నెరవేరడానికి ఈ బిల్లు సరిపడకపోయినా దానినైనా పార్లమెంటుకు ఇప్పటివరకూ సమర్పించలేదు.

కారమాన్లిస్ ప్రభుత్వం పతనమై సెంటర్ యూనియన్ ప్రభుత్వం ఏర్పడి 18 మాసాలయినా, అంతర్యుద్ధకాలంనాటి అత్యవసర చట్టాలు ఇంకా ప్రజాపోరాటాలు వాటిని వమ్ముచేయనిమేరకు, అమల్లోనే ఉన్నాయి.

ఫాసిస్టు శాసనాలు

ఫాసిస్టులా 375 ఇంకా అమల్లోనేవుంది. ఇది 'గూఢచారి చర్యం' పేరుతో ప్రయోగించే దమన శాసనం. 88 మంది రాజకీయ ఖైదీలు – ఇందులో ఎనిమిదిమంది స్త్రీలు – ఇంకా జైలులోనే ఉన్నారు. కమ్యూనిస్టుపార్టీ, ప్రముఖుల ఉద్యమాల కార్యకలాపాలను నిషేధించే 509 వ లా కూడా ఇంకా అమలులోనేవుంది.

రాజకీయ ఖైదీల ప్రవాసశిక్ష అనుభవించుతూనే ఉన్నారు. "సామాజిక నేర సర్టిఫికెట్లు" అనేవి కూడా అలాగే ఉన్నాయి. వేలాదిమందికి యిప్పటికీ రాజకీయ హక్కులు లేవు. రాజకీయ ప్రవాసులకు తమ మాతృదేశానికి రప్పించే కార్యక్రమం కొద్దిమంది వ్యక్తులకు మాత్రమే పరిమితమయింది. రాజకీయ కాందిశీకులు, ప్రవాసంలో ఉండగా వారికి పుట్టిన బిడ్డలు గ్రీసులోవున్న తమ బంధువులను చూడటానికి అనుమతించబడటం లేదు. బల్గేరియాతో ఒడంబడికలు చేసుకొన్నప్పటికీ యుగోస్లావియాతో సంబంధాలు పెంపొందినప్పటికీ, ఫాసిస్టులా 376, ఇంకా అమలులోనే వుంది. ఈ చట్టం క్రింద గ్రీస్ లోని ఉత్తర ప్రాంతాలు, "నిషిద్ధ మండలం"గా, ప్రకటించబడింది. ఇక్కడి సైనికాధికారులు, అంటే తమ మాజీ అధికారాలనునిలబెట్టుకున్న ఇ.ఆర్.ఇ. సైనిక నాయకులు, "జాతీయ భద్రతకు ప్రమాదకారులు" అనే పేరుతో ప్రజాతంత్రవాదుల్ని దేశం నుండి ప్రవాసం పంపించే హక్కు కల్గివున్నారు. ఇదే సమయంలో పరిపాలనలోని కీలకస్థానాలు అత్యంత మితవాదుల చేతుల్లో ఉన్నాయి.

ఇంకా గ్రామసీమల్లో అర్ధ సైనిక సంస్థ (టి బి ఎ.) అభివృద్ధి నిరోధక ఉద్యోగుల సంస్థ (ఐ. డి. ఇ. ఎ.) కేంద్ర భోగట్టా సంస్థ (కె. యస్. ఐ.) రక్షణ దళాలుగా ఫాసిస్టుల ప్రముఖ్యానికి సన్నిహితంగా ఉన్న ఫాసిస్టు సంస్థలు, దేశ ప్రజాతంత్రీకరణాన్ని కలుషితం చేస్తున్నాయి.

తిరిగి ఇ ఆర్. ఇ. గనుక అధికారంలోకి వస్తే దాని అరాచక ప్రభుత్వాన్ని సమర్థించుకోడానికి తగినన్ని కారణాలు ఇప్పటికే ఉన్నాయి.

అందుచేత గ్రీస్‌లో ప్రజాతంత్ర పునరుద్ధరణ దానిని బలపరచి విస్తృతం చేయవలసిన సమస్య ఎంతైనా అవసరం. గ్రీస్ లో విశాలమైన ప్రజాతంత్రం మాట అటుంచి, పశ్చిమ యూరప్‌లో నేడు కనబడుతున్న బూర్జువా ప్రజాతంత్రం కూడా లేదు. ప్రగతి ప్రజలేవగించుకొనే మితవాద ప్రభుత్వం తిరిగి నెలకొనే ప్రమాదముంది.

1965 ఫిబ్రవరిలో గ్రీస్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ సమావేశమై పై విధంగా పరిస్థితులను సమీక్షించిన తదుపరి జరిగిన పలు వలు పై విషయంలోనే ధ్రువపరిచాయి. వర్గ పోరాటం మరింత ఉధృతమౌతుందని అదివేసిన హెచ్చరిక కూడా నిజమైంది.

సైప్రస్ వ్యవహారంలో విదేశసామ్రాజ్యవాదుల, ముఖ్యంగా అమెరికా సామ్రాజ్యవాదుల జోక్యం తీవ్రమౌతున్నది. దీనివల్ల ఉద్రిక్తత పెరుగుతున్నది. ఇంకో వైపు దురాక్రమణను ఏ స్వతంత్రం చేస్తూ, శాంతికి ఎదురుగా రెచ్చగొట్టే చర్యలు కొనసాగుతున్న అమెరికా సామ్రాజ్యవాదులు అన్ని దేశాలలో తమకు అనుకూలమైన "నమ్మకమైన" వాతావరణం ఏర్పడాలని కోరుకుంటున్నారు.

సామ్రాజ్యవాదుల జోక్యం

ఉత్తర అట్లాంటిక్ కూటమి ఆగ్నేయ పార్శ్వమైన టర్కీలో వారి జోక్యం దీనికే స్పష్టం చేస్తోంది. ఉత్తర అట్లాంటిక్ కూటమిలో బలమైన కేంద్రమైన గ్రీస్‌పై ఒత్తిడి కూడా ఇదే తెలియచేస్తోంది "గ్రీస్ టర్కీలకు కమ్యూనిస్టు ప్రమాదంవుంది" అని మెక్‌నమారా అనడం. గ్రీస్‌సముద్ర జలాల్లోకి అమెరికా నౌకాదళం రావడం, అమెరికా సైనిక నాయకులు, రాజకీయ వేత్తలు అమెరికా రాయబారి పదేపదే రావటం మిలిటరీ వాహక "నెరెట్" లు రావటం కూడా ఈ విషయాన్ని స్పష్ట పరుస్తున్నాయి. ఉత్తర అట్లాంటిక్ కూటమి సర్వసేనాధ్యక్షుడు లెమ్నిట్జర్ ఇలా అన్నాడు "ఉత్తర అట్లాంటిక్ దక్షిణ పార్శ్వంలోని ప్రాంతంలో సమిష్టి భద్రత కోసం గ్రీసు టర్కీలు తప్పనిసరిగా చురుగ్గా పాల్గొంటాయి. వాటికి అప్పజెప్పే కార్యాన్ని నెరవేర్చడానికి సంసిద్ధంగా ఉంటాయి."

సైప్రస్‌సమస్యపైన గ్రీస్ టర్కీలమధ్య ఘర్షణవల్ల ఏర్పడిన అఘాతాన్ని పూడ్చాలని అమెరికా తాపత్రయ పడుతోంది. అందుకనే గ్రీస్ వ్యవహారంలో అమెరికా ఎక్కువ జోక్యం కలుగ చేసుకుంటూవుంది. ఉత్తర అట్లాంటిక్ కూటమిద్వారా సైప్రస్‌ను సాధ్యమైనంత త్వరలో "పరిష్కరించా"లని అమెరికా ప్రయత్నించుతోంది.

సార్వత్రిక ఎన్నికలకూ ముందూ, తర్వాత చేసిన కృషిలోని లోపాలను గ్రీసులోని బహుముఖ పరిస్థితినీ దృష్టిలో పెట్టుకొని కొన్ని ప్రధాన సమస్యలపై దృష్టిని కేంద్రీకరించాలని కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ పార్టీసభ్యులను కోరింది.

కమ్యూనిస్టుపార్టీ
నిర్దిష్ట సూచనలు

మొదటిది: స్పష్టమైన వైఖరి. స్వతంత్ర విధానం, పట్టువిడుపుల ఎత్తుగడలు, పార్టీ విధానాన్ని కొనసాగించుటలో దైర్యమూ, దృఢమైన ఐక్యత ఉండాలి. ప్రజలను ప్రజాతంత్ర శక్తులను ఐక్యపరచే కృషిలో, ప్రజల పోరాటాలను సంఘటిత పరచడంలో పార్టీ కార్యక్రమం పార్టీ సభ్యులకు మార్గదర్శిగా ఉండాలి. ఎనిమిదవ పార్టీ కాంగ్రెస్‌లో ఆమోదించిన జాతీయ-ప్రజాతంత్ర మార్పుల కార్యక్రమానికి మాత్రమే కాదు ఇది వర్తించేది. దేశ అంతరంగిక జీవితంలో ప్రజాతంత్రంకై సాగించేపోరాట నిర్దిష్ట కార్యక్రమానికి కూడా ఇది వర్తిస్తుంది. ఈ కార్యక్రమం పరస్పర పోరాటానికీ, ప్రజాతంత్రపార్టీల మధ్య సహకారానికీ ప్రాతిపదిక కాగలదనీ ఇతర ప్రజాతంత్ర పార్టీలకు కూడా సూచించడమైంది.

ఈ కార్యక్రమంలోని ప్రధాన అంశాలివి :

— జాతీయ వనరులను బాగా ఉపయోగించుకోడానికి సాధ్యమయ్యే విధంగా ఆర్థిక విధానం ఉండాలి. శారీరకంగా పనిచేసే సామర్థ్యం ఉన్న వారందరికీ పనిచూపించడం, విదేశ గుత్త పెట్టుబడిదారులనుండి జాతీయ వనరులను కాపాడటం, జీవన ప్రమాణాలను పెంచటం.

— శాంతి, అన్ని దేశాలతో శాంతియుత సహజీవనం అనే విదేశాంగ విధానం అనుసరించాలి. బాల్కన్ దేశాల అణురహితమండలంగా ప్రకటించాలి అన్నిదేశాలలోముఖ్యంగా సోషలిస్టు దేశాలతో వ్యాపారం సాగించాలి క్రియాశీలమైన తటస్థ విధానానికి దారితీసే పంథాను అవలంబించాలి.

— దేశంలో రాజకీయ మార్పులుచేయాలి. ప్రజాతంత్ర విరుద్ధమైన చట్టాలను చర్యలను రద్దు చేయాలి. పరిపాలనా వ్యవస్థలో ఉన్న ఫాసిస్టులను తొలగించాలి. రాజకీయ ఖైదీలకు స్వేచ్ఛ యివ్వాలి. గ్రీస్ కమ్యూనిస్టు పార్టీకి చట్టబద్ధ స్థానం యివ్వాలి. ఖైదీలందరినీ విడిచిపెట్టాలి. ఫాసిస్టులను అణచడానికి చర్యలు తీసుకోవాలి. శాసనసభను, ప్రభుత్వ సంస్థలను ప్రజాతంత్రం చేయాలి. రాజకీయ జీవితంలో కార్మికులను పాల్గొనచేయాలి.

కమ్యూనిస్టుపార్టీ కార్యక్రమాన్ని, కమ్యూనిస్టులు చూపించే పరిష్కార మార్గాలను ప్రతిచోటా కార్మిక ప్రజలకు తెలిపేటట్లు పని చేయాలని కేంద్రకమిటీ అభిప్రాయపడింది. ప్రజలకు ఈ కార్యక్రమాన్ని ఎంతవరకు బోధించగల్గితే దానిపైననే ప్రజాతంత్ర పునరుద్ధరణ ఆధారపడుతుందని కేంద్ర కమిటీ స్పష్టంచేసింది. ప్రజలతో సంబంధాన్ని పార్టీ సభ్యులు దృఢతరం చేసుకోవాలని పునరుద్ఘాటించింది. ప్రజలకు ప్రజాతంత్రాన్ని ఎవరూ వరంలా ఇవ్వబోరు. తమ పోరాటంద్వారానే ప్రజలు ప్రజాతంత్రాన్ని సాధించుకొనగలరని హెచ్చరించింది.

పార్టీ చేసిన పొరపాట్లను గురించి తర్వాత కేంద్ర కమిటీ హెచ్చరించింది. సార్వత్రిక ఎన్నికల తర్వాత పార్టీ ఎత్తుగడలలో చేసిన తప్పులవల్ల, పార్టీ విధానానికి సెంటర్ యూనియన్ పార్టీ విధానానికిగల విభేదం కనబడని పోకడకి దారితీశాయి. దీనివల్ల దుష్ఫలితాలు సంభవించాయి.

రెండవది : ఇ. ఆర్. ఇ, మితవాద పార్టీల పథకాలను వమ్ముచేయనైనా సరే పార్టీ, ప్రజాతంత్ర ఉద్యమం, మామూలు ప్రజాతంత్ర జీవనం కోరేవారంతా ప్రయత్నం చేయాలి. ప్రజలను వారి పదవుల నుండి వేరు చేయాలి. హింస, దౌర్జన్య కాండను వారు ఉపయోగించడానికి అవకాశాలు సాధనాలు లేకుండా చేయాలి. అని ఒక ప్రక్క నొక్కి చెబుతూనే, సెంటర్ యూనియన్ పార్టీ మొత్తం, దాని ప్రభుత్వం మొత్తం సరియైన ఎత్తుగడలు ఉపయోగించాలని కేంద్రకమిటీ నొక్కి చెప్పింది.

కారమాన్లిస్ ప్రభుత్వాన్ని రద్దుచేసిన తర్వాత ప్రజలు సెంటర్ యూనియన్‌పార్టీపైన ఆశలు పెట్టుకొన్నారు. ఆ పార్టీపై వారికి భ్రమలున్నాయి. ఈ విషయంకూడా పార్టీ గుర్తించుకోవాలి.

సెంటర్‌యూనియన్ ప్రభుత్వ మితవాదుల ప్రజాతంత్ర వ్యతిరేకుల, నియోఫాసిస్టులకోరలను అరికట్టడానికి తీసుకునే చర్యలను పార్టీ బలపరచుతుంది. ప్రభుత్వం చేసే ప్రజావ్యతిరేక చర్యలన్నిటినీ బట్టబయలు చేస్తుంది. అటు కమ్యూనిస్టులకూ ఇటు మితవాదులకూ మేము దూరం అంటూ సెంటర్ యూనియన్ పార్టీ అవలంబించే "ద్విముఖ" ఎత్తుగడలను కూడా పార్టీ వ్యతిరేకించుతుంది. మితపక్షాలే నిజానికి ప్రమాదకరమైనవి. కమ్యూనిస్టుపార్టీ, ఇ. డి. ఎ. ప్రజాతంత్ర శక్తులన్నిటినీ ఐక్యం చేసి నిస్వార్థంగా ప్రజలు సాధించిన ప్రజాతంత్ర హక్కుల సంరక్షణకోసం పోరాడుతున్నాయి. అందువే ఆచరణలో సెంటర్ యూనియన్ "ద్విముఖ" ఎత్తుగడ అతివాదులపైన ప్రజాతంత్రవాదుల పైనా దాడికీ, నియోఫాసిస్టు మితవాదులకు లొంగడానికి దారితీస్తుంది. అభివృద్ధి నిరోధకులకూ విదేశీ సామ్రాజ్యవాదులకూ కావలసింది కూడా ఇదే.

కారమాన్లిస్ ప్రభుత్వాన్ని కూల్చివేసిన, ఇ. ఆర్. ఇ. ప్రజాతంత్ర వ్యతిరేక ధోరణులను ఓడించిన ప్రజాతంత్ర శక్తులపై ఆధారపడి కమ్యూనిస్టుపార్టీ తన విధానాలను నిర్ణయించుకోవాలి. ఉద్యమ ఐక్యత, కార్యాచరణ ఐక్యత అవసరం. ప్రజాతంత్ర శక్తుల ఐక్యత, సహకారం అవసరం. దీనికై కృషి చేయటం కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యం.

పార్లమెంటు వెలుపల, లోపల ఉన్న ప్రజాతంత్ర శక్తులన్నీ సజీవమైన ప్రజాతంత్ర కార్యక్రమాన్ని కొనసాగించే ప్రాతిపదికపైననే ప్రజాతంత్రాన్ని ప్రభుత్వం సంరక్షించగలదని పార్లమెంటు లోపలా వెలుపలా సాగించే పోరాటం ద్వారా పార్టీ రుజువుపరుస్తుంది.

మూడవది: మితవాద శక్తుల ప్రమాదం తప్పించాలంటే శక్తివంతమైన, ఫాసిస్టు వ్యతిరేక, గుత్తవ్యతిరేక ఐక్య, ప్రజాఉద్యమాన్ని నిర్మించాలి. దీనిలో కార్మికవర్గం ప్రధానపాత్ర వహించాలి.

కమ్యూనిస్టుపార్టీ, ఇ డి.ఎ. అంతర్ద్వంద్వాన్ని ప్రారంభించారు. మితవాద శక్తులు ఒక ప్రక్క ప్రచారం చేస్తున్నాయి. మరో ప్రక్క సెంటర్‌యూనియన్, సమ్మెల్నీ, ప్రజా ఉద్యమాల్నీ అణచివేడానికి ప్రయత్నించుతోంది.

అనేక సంవత్సరాల అంతర్యుద్ధ ఫలితాలను అనుభవించిన దేశంలో కొంతవరకు ఈ ప్రచారం పనిచేసినా క్రమంగా ప్రజలు వాస్తవాన్ని గ్రహిస్తున్నారు.

'కమ్యూనిస్టు బూచి' లోని బండారాన్ని గ్రహిస్తున్నారు. దీనినిబట్టి కమ్యూనిస్టుపార్టీ నేర్చుకోవలసిన గుణపాఠం ఇది: ప్రజా ఉద్యమం బలంగా ఉండాలి బాగా సంఘటితమై ఉండాలి. అత్యంత సమర్థవంతమైన నాయకత్వం ఉండాలి. పాక్షిక సమస్యలలాంటి సాధారణ పోరాటాలనుండి, దేశానికంతటకూ వర్తించే అత్యంత క్లిష్టసమస్యలపై సాగించే పోరాటాలవరకూ అన్ని పోరాట రూపాలనూ ఉపయోగించుకోగల్గే సమర్థవంతమైన నాయకత్వం ఉండాలి.

కార్మికవర్గ కోర్కెలను తీర్చడానికి, ప్రజాతంత్రాన్ని రక్షించడానికి, ట్రేడ్ యూనియన్ ఉద్యమాన్ని పటిష్టంగా పెంపొందించడానికి కమ్యూనిస్టులు తమ దృష్టి కేంద్రీకరించుతారు.

శాంతి ఉద్యమాన్ని విస్తృత పరచడం, సైప్రస్ స్వాతంత్ర్యానికై పోరాటాన్ని పెంపొందించడం, శాంతిని రక్షించే విదేశాంగ విధానం, సైనిక వ్యయాన్ని తగ్గించడం, సైనిక జీవితకాలాన్ని, వ్యయాన్ని తగ్గించడం మొదలైన కోర్కెలకోసం పోరాడటం. బాల్కన్, మధ్యధరా ప్రాంతంలో అణు రహిత మండలం ఏర్పరచాలని కోరడం. తటస్థ విధానం అవలంబించాలని కోరడం.

(మిగతా 4 వ పేజీలో)

విశాలాంధ్ర

కాపరులు



— ఏ. అప్పారావు

రుద్రనేత్రం తెరుస్తా నీరాత్రి

శ్రీ సోమసుందర్

దయచేసి యీ రాత్రికి నన్నెవరూ
పలకరించకండి :
కదన కుతూహలరాగాయత్తంగా స్వరమేళనచేసి
బిగించి లాగించిన విపంచిక నా హృదయం
కించిత్స్పర్శ ప్రసరణకు నైతం
పర్వతంత్రులా పులకించి పలికించి
మూర్ఛనలు పోయేందుకు సంసిద్ధంగా ఉన్నది
దయచేసి నన్నేకాంతంగా విడువండి.

నా లోంచి నేనొక నవ వ్యక్తి ఆవిర్భవించ
నున్నాడు

ఆత్మ వంచనకు పర్యాయంగా
భ్రమించిన నిన్నటి వాడు కాదితడు
లోకవంచనకు లొంగి భూమికగా ఆత్మ
వంచనను
ఆవాహించిన అపహాస్య రూపుడు కాదితడు
అధికార బధిరాంధకుల విషోద్వేగ
నిశ్వాసాలకడలి
భీషణ మారిన పదరుబోతు
పదానందుడు కాదితడు
దయచేసి ఈ రాత్రికి నన్నెవ్వరూ
పలకరించకండి.

నవల పాల తలాల పొలాలలో
కష్టాల దుష్కాలాన్ని పండించుతున్న
ఆ పోరంబోకు శివతో ఎరికోరింపి
హతమారుస్తా నీ రాత్రి
నన్నెవరూ ఆపలేరు. అనునయించలేరు
అనుసరించలేరు. అనురోధించలేరు.
క్విలిక్ జ్వాలా జిహ్వాగ్రాల హాహాకను ఈరాత్రి
వదు వదు ఎవ్వరూ నా దరికి చేరకండి.
నన్ను తాక కండి, కదిలించ కండి
సాంత్వన వచనాల గాలి వీచకండి.

నా లలాట లిఖితం పద్యం
[illegible]
తోక నెత్తుక పటిపి పడాలు పడగలు తీస్తోంది
గరళాల నురుగులు కక్కుతోంది
హిప్పో పొటమస్‌లా, బైసన్‌లాగ
రినోసిరస్‌లాగ కథుకట్టి గంతులు వేస్తోంది.

మౌలికంగా చచ్చి చైతన్యం పుచ్చి
భౌతికంగా బ్రతుకుతూన్న ఒకానొక
జడవ ద్రవ్యంవంటి పదార్థాన్ని మనం
సమాజమని పిలుస్తున్నాము
అది కదలదు పలుకదు మాటాడదు
కానిదానిహృదయం ఘనీభవించిన మోమునుం
దుఃఖించడంలేదు. అనుకరించడంలేదు.
మనిషి మెదడు దట్టించడంలేదు.
ఏదీ నేటిరాత్రి ఒక్క దీపమైనా కనిపించదు
ఏదీ నేటిరాత్రి ఒక్క గీతమైనా కనికరించదు
కవిత వరించదు, భవితకు తరించదు
సవిత సాక్షాత్కరించదు.

జీవితానికి మారు పేరు ప్రేమ అనుకొని
భ్రమించాను నేనిన్నాళ్ళూ
సమాజ గమనానికి ఆశ చోదకశక్తి అనుకొని
భ్రమించాను నేనిన్నాళ్ళూ
ఇన్నాళ్ళూ కన్నకలల్ని తరగేసి
తోడుక్కుంటున్నా నీ రాత్రి
ఒకానొకనాడు నేనే కన్నకలలు
కుణపంవిడిచి మసకొడుతున్న వీరాత్రి.

నేను కన్న కలలు కొన్ని నిర్మల కాసారాలు
— తన్మధ్యంలో దాగిన మొసళ్ళు
నేనుకన్నకలలు కొన్ని నిమిరించని సముద్రాలు
తన్మధ్యంలో తిరిగే తిమింగలాలు
కాంతారమధ్య కాసార జలాలలో విహరించే
జంట అంచల ప్రణయ క్రీడా సముత్సాహ
క్రేంకారాలు
నా కలలన్నీ పిలిచించి మరణించి స్మశానాలలో
కొరివి దయ్యాలుగా ఆహ్వానిస్తున్నవీ రాత్రి
కనుకనే పాత కొత్తగా రాసిన కవిత్వాన్ని
తలక్రిందులుగా చదువుకొంటున్నా వీరాత్రి.

ఈ రాత్రి సప్తసముద్ర తీరాలలోనూ
పీతలు అతి కోలాహలంగా పెళ్ళిళ్లు
చేసుకొంటున్నాయి.
సృగాలాలు మృగమదాన్ని పూసుకొంటున్నాయి.
ఏదుపందులు మంచిగంధం పులుముకొంటున్నాయి.
ఈ చైత్రమాసపు బద్ధరాత్రిలో మన్మథుడు
శత సహస్ర మకరధ్వజాల రెపరెపలాడిస్తూ
బ్రోతల్సు మీదికి దండయాత్ర సాగిస్తున్నాడు.
నా హృదయం ద్రవించడం లేదు
నా మనసు రమించడం లేదు

యూప్సు తీర భూములలో
పురికించిన సజీవ అనుమోదమును
నేంపై సంచరిస్తున్న కర్మ క్షేత్రాలలో
చుక్కలూ బారలుగా బెబ్బులులు చేరి
కాంక్షపవ్యాసాల వల్లిస్తున్నా
వియత్నాం ప్రజా సమూహాల కమెరికన్
నాగరికతా ప్రచారకులు హాలాహలాన్ని
విందు చేస్తున్నా
నా మనసు కేంద్రీకృతం పట్టడంలేదు
నా మెదడు యుద్ధకాల పేనదు లేదు,
కొరియా ఉరోజాల పరవర
తెగనరకబడిన నాటి గాథ
క్యూబాపై 'కెనిడాక్' దండులు
మికిసిపకిన నాటి గాథ
నిరియాలో పెల్లుబికిన ఆక్రందన
లావోస్‌లో ధుగధుగ పొగ
లెగతిమ్మిన హాహాకారం
కాంగోలో హతవీరుల గోరీల
లక్షలాదిగా రాలిన ఎర్రని పూరేకుల జారిపాట
నా ఎదలో ఒకే ఒక్క వీట్‌నామ్ ఉక్కిరిగా
గెరిల్లాల నినాదంగా నిన్నదినో ఈ రాత్రి
నిర్ యుద్ధిస్తోంది, పద్ పొరిస్తోంది.

హనోయ్ జనరల్ హాస్పిటల్స్‌పై
జాన్సన్ బాంబులు కురిపించినప్పుడు
రేపోమాపో ప్రసవించనున్న నిండుచూలాలు
గర్భం విచ్చిన్నమై బాలెంత వికలప్రాణియై
నెత్తుటిమడుగులో అలమటిస్తున్న నకనక
లాడుతున్న
ప్రాణమున్న శిశువు తుది రోదన,
బాంగియా నగర వీధులలో దిక్కులేని దేవలేని
వికలాంగుల ఆగొన్న గుండెలలో
మూలుగుతున్న కాహళ.
నాకు విస్పష్టంగా వినిపిస్తున్న దీ రాత్రి.
నాలోని కోపం ప్రళయరుద్రుని
విరూపాక్షంగా ప్రజ్వరిల్లుతున్న దీ రాత్రి
వీరభద్రుం జటా జూటాటవీజనిత
విలయ జ్వాలాతోరణమై దహించుకున్న
దీ రాత్రి
ఈరాత్రికి నన్నెవ్వరూ పలకరించకండి.

నేనీ రాత్రి ఎక్కుపెట్టిన గాండీవాన్ని
పూరించిన పాంచజన్య దుందుభిని
[illegible]
ప్రేలబోతున్న డైనమైట్‌ని
వద్దువద్దు నాదరికి రాకండి.
నాతిని మిటకండి, జానకిరాలు ముట్టించకండి.

వర్తమానంలోని ప్రతిక్షణం
సన్నద్ధిస్తోంది.
పరుమతి హృదయంలోని ప్రతికణం
నన్నవమానిస్తోంది
కనుకనే యీ రాత్రికి
[illegible]
[illegible]
[illegible]
[illegible]
రత్నకెక్కనిపోతే నలుకికి లేదు రక్ష
ఈరాత్రికి పెంచిమిక్కిలి పాలిక అలంక
రించనీయండి
ఈ రాత్రికి నన్నెవరూ పలకరించకండి.
కదల్చకండి.





అమర్‌కోశ్
కావాలంటున్నాడు
ఆవస్తాడు

ఆ నాటి కార్యక్రమం పూర్తి అయింది. అతడు ఇంచుమించుగా తన లక్ష్యాన్ని సాధించినట్లే. కాని అది పూర్తి చెయ్యడం ఎంతో శ్రమ సాధ్యమైనది. అతడు కోల్పోయిన శక్తిని భర్తీచేయడానికి అమర్ కోశ్ అవసరం. అమర్ కోశ్ కల్తీలేని గ్లూకోస్ పొడి. అది మీ పని పాటలకు కావలసివున్న సత్తువనంతా యిస్తుంది.

అమర్‌కోశ్
కల్తీలేని గ్లూకోస్ పొడి

ఆరోగ్యం గలవారికి, జబ్బుచేసి కోల్కొంటున్నవారికి, ఆ బాల గోపాలానికి అమృతంలా పని చేస్తుంది. పక్కెరకు బదులు అమర్ కోశ్ సేవించి ఆ భేదాన్ని తెల్సుకోండి: అది ఎంతో చౌక కూడాను

తయారు చేయువారు:
అమర్‌చంద్ శోభచంద్
39, నైనప్ప నాయక్ వీధి, మద్రాసు-1.

రైతాంగ ప్రయోజనానుగుణంగా ఎస్టేట్ల రద్దు చట్టాన్ని సవరించాలి

ఇనాం ఖండ్రికలను, శివారులను, గర్భఖండ్రికలను ఎస్టేట్లుగా నిర్వచించి, లోపాలను సరిదిద్దాలని విజ్ఞప్తి

వి. వి. నరసింహాచార్యులు (అడ్వొకేట్)

మునగా పెంచలవ్వు

మద్రాసు ఎస్టేటు లాండు ఆక్టు 1908 నుండి ఆ తరువాత మద్రాసు ఎస్టేట్సు రద్దు చట్టము 1948 వరకు, ఆ తరువాత అనేక రకములైన ఎస్టేటులను, ఈనాములనురద్దు చేసి రైత్వారీ గ్రామాలుగా మార్చుటకు అనేక సవరణ బిల్లులు తేబడినవి.

ఇందులో ప్రధానంగా సెక్షన్ 3 (2) డి లో అనేక సవరణలు మార్పులు జరిగినవి. రైతాంగం జమీందారుల, ఇనాందారుల క్రింద నలిగి, నలిగి, శిస్తులు చెల్లించలేక, అప్పుల పాలై అనేక విధాల ఆందోళన చేస్తూరాగా, ప్రభుత్వం వారు అప్పుడప్పుడు కొన్ని సవరణలు చేస్తూ వచ్చారు.

ఈ వచ్చిన సవరణలను, శాసనరూపంగా తయారు చేయువారికిగాని, అమలు జరుప వారికి [illegible] సవరణ చట్టాలను వ్యాఖ్యానించే వారికిగానీ, [illegible] ఎవరి పాలు భూములకిపోవడం, ఆ చట్టాలను రైతులకు వుపయోగపడే రీతిలో నిర్వచించకపోవడం, మొటమొదటినుండి జరుగుచున్నది. ఇందువలనే వచ్చిన ప్రతి సవరణ చట్టంలోను ఏదోఒక లోపం కన్పడుచున్నది.

సెక్షన్ 3 (2) డి

సెక్షన్ 3 (2) నిర్వచనంలో 3 (2) ఎస్టేటు అనగా 3 (2) డి)(1) ఏ ఇనాంగ్రామమైనను లేక (ii) ప్రభుత్వంవారు రికగ్నయిజు చేసిన ఏ ఇనాం గ్రామమునకు చెందిన మజరాగాని, లేదా కండ్రికగాని (1956 లో సవరణచట్టం)

వివరణ I: ఒకపేరు పెట్టబడిన ఇనాం గ్రామమును మజరాను, కండ్రికను గ్రాంటుగా ఇచ్చినచో, పదరు గ్రాంటులో ఇవ్వబడిన భూములలో కొన్ని సర్వీసులకు ఇచ్చినను సాముదాయక అవసరముల నిమిత్తం ఇచ్చినను దానినంతను ఎస్టేటుగా పరిగణింప బడును.

వివరణ I ఏ: ఒక ఇనాంగాని, ఇనాం గ్రామంలోని మజరాగాని, కండ్రికగాని, ప్రభుత్వం వారిచే వివిధ తేదీలలో రికగ్నయిజు లేదా కన్‌ఫరమ్ కాబడినను, లేదా వివిధ వ్యక్తులకు, వివిధ టైటిల్‌డీడ్సు ద్వారా సంక్రమింపచేసినను, దానిని గూడ ఎస్టేటు క్రింద పరిగణించబడును.

వివరణ I బి: సబ్‌క్లాజు (డి) ఐటమ్ (ii) లో చెప్పబడిన అవసర నిమిత్తం ఏ మజరాగాని, లేదా కండ్రికగాని, ఇనాం గ్రామము గాని రెవిన్యూ లెక్కలలో చూపబడినచో తరువాత ఒకవేళ రెవిన్యూ లెక్కలలో రైత్వారీ గ్రామముగాగాని, జమీందారీ గ్రామముగాని, లేదా అందులో భాగముగాని, చూపబడినను, అదిగూడ ఎస్టేటు క్రిందికి రాబడును.

1956 ఆంధ్ర వీక్లీ రిపోర్ట్సు (పేజి 357లో ప్రస్తుత ఆంధ్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి (అష్ట న్యాయమూర్తులలో నొకరు) ఇచ్చిన తీర్పులో : ఒక గ్రాంటులో ప్రధాన గ్రామం మాత్రమే వుండి, మజరా గ్రామం లేనియెడల, ఆ ప్రధాన గ్రామంగాని లేదా దాని మజరాగాని ఎస్టేటుగా పరిగణింప బడవు అలాటి గ్రామాలు సెక్షన్ 3 2) (డి) నిర్వచనం క్రిందకు రావు. వారిచ్చిన ప్రధాన కారణ మేమనగా ఒక గ్రామంలో ప్రధాన గ్రామమే గాక, దాని మజరా గ్రామాలు గూడ కలిసివుంటాయి కాబట్టి మజరాగూడ గ్రామములో భాగమే. మజరా గ్రామం గనుక, ప్రధాన గ్రామంలో కొంత భాగమయితే, ప్రధాన గ్రామంగూడ గ్రామంలో కొంతభాగం మాత్రమే కావలెను అందుచేత మొత్తం ప్రదేశమునంతా గ్రామంగా గుర్తించుటకు వీలేదు ఒక్కొక్క గుంటుక్రింద మొత్తం ఊ గ్రామం ఇవ్వలేదు. కాన సెక్షన్ 3 2) డి. క్రిందకురాదు, అందుచేత ప్రధాన గ్రామంగాని, మజరా గ్రామంగాని ఎస్టేటు క్రిందకి రాదు.

ఈ తీర్పు 1-12-1955 న ఇవ్వబడినది సుమారు ఒక సంవత్సరం తరువాత ఆంధ్ర శాసన సభవారు మద్రాసు ఎస్టేటు లాండు (ఆంధ్రసవరణ) చట్టం నొకదానిని చేశారు.

ఆ సవరణలో పైనవివరించిన 1 వ వివరణపై భాగమును చేర్చారు,

ఈ సవరణ చట్టప్రకారం వచ్చిన మార్పేమనగా, ఒక ఇనాంగ్రామమునకు చెందివుండే మజరాగ్రామంగాని, లేదా ఖండ్రికగానీ, ఎస్టేటుగా పరిగణింప బడును.

ఈ సవరణ చట్టమును, వరుసగా ఆంధ్ర హైకోర్టులోమూడు డివిజన్ బెంచీ పరిశీలించి (1) 1957 (2) ఆంధ్రవీక్లీరిపోర్టు పేజీ 114 12 వర్త (2) 1957 (2) ఆంధ్ర వీక్లీ రిపోర్టు పేజీ 33 (3) 1958 (2) ఆంధ్ర వీక్లీరిపోర్టు పేజీ 134) చెప్పినదేమనగా, ముఖ్య చట్టములోని 'ఎస్టేటు' యొక్క పాత నిర్వచనమును ఈ సవరణ చట్టంవలన మార్పేమి కాబడలేదు అయితే ఆ నిర్వచనమును మరికొంత విశాలపరచి, ఇనాం గ్రామములకు చెందివుండే మజరా గ్రామాదులను, ఖండ్రికలను ఎస్టేట్సు క్రిందికి తీసుకరాబడినవి.

1957 (2) ఆంధ్ర వీక్లీ రిపోర్టు పేజీ 39 లో ఆంధ్ర హైకోర్టువారి తీర్పు ప్రకారం, ఇనాం గ్రామాదులకు చెందిన ఖండ్రికలు ఈ సవరణ చట్టం క్రిందికిరావు అని స్పష్టంగా తీర్పు చెప్పబడినది,

అనగా ఇంకా వివరంగా చెప్పాలంటే, రైత్వారి గ్రామాలకు చెందివుండే ఇనాం మజరాగ్రామాదులు దాని ఇనాం ఖండికలుగాని ఈ సవరణ చట్టం ప్రకారం ప్రభుత్వంవారు స్వాధీనం చేసుకొనుటకు వీలులేదు

1956 లో తేబడిన సవరణ చట్టమును మరికొంత విశాలపరచవలెనే వుద్దేశంతో అనగా రైత్వారీగ్రామాదులకు చెందివుండే ఇనాం మజరా గ్రామాదులను ఇనాం ఖండ్రికల గూడ "ఎస్టేటు" నిర్వచనం క్రిందకు తేవాలనే వుద్దేశంతో 1957 లో మరొక సవరణను సెక్షన్ 3 (2) (డి) కి తేవడం జరిగింది. దీనికి ప్రెసిడెంటు ఆమోదముద్ర 7-12-1957 లభించింది

ఈ సవరణ చట్టప్రకారం పైన వివరించిన సెక్షన్ 3 (2) డి లోని వివరణ I బిలో అంతకు క్రితంగల "ఏ ఇనాం గ్రామము" అను పదమును తొలగించారు,

పైన వివరించిన 1957లో సవరణబిల్లు ఉద్దేశ మేమనగా, అంతకు క్రితం వివరణ 1 బిలోగల, 'ఏ ఇనాంగ్రామమునకు చెందిన మజరాగ్రామంగాని, ఖండికగాని" అను వాక్యములో నుండి "ఏ ఇనాంగ్రామము' అను పదములను తొలగించిన యెడల, ఏ మజరా గ్రామమునైనాగాని ఖండికనైనాగానీ, అది రైత్వారీగ్రామాలకు చెందినదైన ఎస్టేటుగా నిర్వచించ వీలు కలుగును వుద్దేశంతో సవరణ తీసుకరాబడినది,

కాని ఈ సవరణ చట్టం, ప్రధాన సెక్షన్ అయిన 3 2)(డి) లో గల "ఏ ఇనాం గ్రామము' అను పదమును తొలగించలేదు. ఇది చాల సాంకేతికమైన పొరపాటుతప్ప మరేమీ గాదు.

దీనిని ఆసరాగా తీసుకొని వేలకువేలు ఖర్చుపెట్టి మరల ఇనాందారులు హైకోర్టు కెక్కినారు ఈ సవరణ చట్టాల నిర్వచనాలు, సెక్షన్‌లోలేని సవరణ క్లాజులో వున్ననూ నిరుపయోగమని. అవి సెక్షనుకు వర్తించవని, వాదనలు మొదలు పెట్టారు.

ఈ సవరణచట్టంగూడ రైతులకు వుపయోగపడక ఇనాం దారులే హైకోర్టులో నెగ్గినారు 1960 (2) ఆంధ్ర వీక్లీ రిపోర్టు పేజి 181 తీర్పు ప్రకారం 188 పేజీలో న్యాయమూర్తులు తీర్పుచెప్పుతూ. 'ఏ ఇనాంగ్రామము" అను పదమును సెక్షన్‌లోనుండి. వివరణ ఇచ్చుచున్న క్లాజులోనుండి తొలగించవలెననే వుద్దేశంతోనే సవరణచట్టం తేబడినది. కాని చట్టం మాత్రం ఒక్క వివరణ క్లాజులోనే ఆ పదాన్ని తొలగించినదనీ, ఇది పూర్తిగా పొరపాటు అయి వుంటుందనీ, తమ తీర్పులో స్పష్టంగా పేర్కొన్నారు.

అందుచేత హైకోర్టు న్యాయమూర్తులు ఆ తీర్పులో, ప్రధాన సెక్షన్‌లో మార్పు లేని వుపక్లాజులో మార్పు చేసినంత మాత్రానచే... ఇనాంగ్రామాలకు చెందని, మజరాగ్రామాలకుగాని. ఖండికలకుగాని, ఈ సవరణచట్టం వర్తించదన్నారు. పైగా వారు తీర్పు చెప్పుతూ, ఒక సెక్షన్‌లోని వివరణ ప్రధాన సెక్షన్‌యొక్క అర్థమును కుంచించుటకుగాను ఏర్పరచబడదన్నారు

1962 (2) ఆంధ్రవీక్లీ రిపోర్టు పేజి 9; 1964 1) ఆంధ్రవీక్లీ రిపోర్టు పేజి 18 షార్టునోట్సు తీర్పులు పై తీర్పును బలపరచు చున్నవి.

ఈ నెలలో జరుగు అసెంబ్లీ సమావేశంలో చర్చించనున్న బిల్లులో గతంలో జరిగిన పొరపాటును సవరించుకొని, ప్రధాన సెక్షన్ అయిన 3(2)(డి)లో గూడ 'ఏఇనాంగ్రామము" అను పదములు తొలగించి, రైత్వారీ గ్రామాలకు చెందివుండు, ఇనాం మజరా గ్రామాలకు, ఇనాం ఖండికలను. ఎస్టేటు నిర్వచనం క్రిందకు వచ్చునట్లు చూడవలసి వున్నది.

నెల్లూరుజిల్లా పరిస్థితి

నెల్లూరుజిల్లాలో రైత్వారీ గ్రామములకు మజరా గ్రామాలుగా ఖండికలుగా సుమారు 85 గ్రామాలదాకా ఇనాములుగా వున్నవి. ఈ గ్రామాలకు ఇప్పటికి ఏ సవరణ చట్టం వర్తించక రైతాంగం, ఇనాందార్ల చేతుల్లో నానకష్టాలు అప్పుల పాలగుచున్నారు.

ప్రధానంగా కావలి తాలూకాలో బోగోలు (రైల్వే బిట్రగుంట) రైత్వారీ గ్రామం. దీనికి ఈ క్రింది ఇనాం మజరాలు గలవు. 1. అహూరాజువారి ఖండ్రిక (2) చింతలగిరి వారిఖండ్రిక జక్కిపల్లి గూడూరు మజరాలు (3) యజ్ఞ నారాయణపురం (4) అనంతభొట్ల వారి ఖండ్రిక (5) భాస్కరవారి ఖండ్రిక (6) సుందరగిరివారి ఖండ్రిక దామదలమజారా (7) ఆదిరెడ్డిపాలెం (8) గుర్వారెడ్డి పాలెం మనుబోలు బోడుమజారా (9) దర్మవరం గ్రామము (10) సోమవరప్పాడు (11) కొత్త పాళెము (12) అగ్రహారము.

పై గ్రామాదులు ఇనాం గర్భ ఖండ్రికలైన వున్నవి.

రైతాంగం పరిస్థితి

పై గ్రామాదులలో వంశపారం పర్యంగా అనేక తరతరాలనుండి రైతాంగం భూములను అంటిపెట్టుకొని భూములను మరమ్మత్తు చేసుకుంటూ. రైతాంగం తమ మధ్యభూముల క్రయ విక్రయాదులు, సెటిల్ మెంటులు జరుపుకుంటూ వున్నారు. రైతులందరికి జిరాయితీ హక్కులుగలవు. ఇనాందారునికి శిస్తు వసూలు చేసుకొనే హక్కుతప్ప మరే యితర హక్కు లేదు. ఇనాందారు ప్రభుత్వమునకు క్విట్ రెంటు కట్టుచుండెను. చింతలగిరి వారి ఖండ్రిక గ్రామంలో రైతుల మధ్యక్రయ విక్రయాదులు జరిగినపుడు ఇనాందారుడు సాక్షి సంతకం చేశాడు. ఇలాంటి ఘటనలు అనేకం గలవు. నిజంగా ఇనాందారుకు కుడివారం హక్కులువుంటే, అతనే భూమి యజమాని అయితే. రైతుల క్రయవిక్రయాదులలో ఎలా సాక్షి సంతకం చేస్తాడు? ఇనాందార్లు ప్రస్తుతం చేయు వాదన ఏమనగా తాము భూ కామందులమనీ, ఈ రైతులంత తమ కౌలుదారులనీ, తమకు చెల్లించునది శిస్తుగాదని, రొఖ రూపమైన మక్తాయనీ అంటున్నారు, రైతులను భూముల నుండి వెడలగొట్టుటకు, కౌలుదారీ చట్ట క్రింద న్యాయమైన కౌలు రేటు కొరకు కౌలుదారీ కోర్టులలో దావాలు వేసి. హైకోర్టుదాక తిప్పుతున్నారు చింతలగిరి వారిఖండ్రిక రైతులు ఇనాందారు ప్రైవేటు దురుద్దేశాల రామచంద్రయ్య చేయుచోపించిన అవస్థలు చెప్ప నలవిగాదు.

శిస్తు రెమిషన్లు - చెరువుల రిపేర్లు

పండినా ఎండినా రైతుల వద్ద గోకూడ గొట్టి శిస్తు వసూలు చేస్తారు. పంటలు పండని సంవత్సరం ఇనాందార్లను శిస్తు రెమిషన్ కోరితే రెవిన్యూ అధికారులను అడుగమంటారు. రెవిన్యూ వారి వద్దికి ఇనాం దారుని అడుగమంటారు. పుర్రయులు నిరాకరించుతారు.

రెవిన్యూవారు మాత్రం శిస్తుకొరకై ఇనాందారుని ఆస్తులు జప్తులు చేయకుండా, భూమి ప్రధమ చార్జి అంటూ. రైతుల పైర్లను, భూములను జప్తులు చేస్తున్నారు.

చెరువు మరమ్మత్తులు ఏ 30-40 సంవత్సరాల నాడో చేయించినారు. మరల ఈ నాటికి గతిలేదు. చెరువులన్ని శిథిలావస్థలో వున్నవి. ఒక్కొక్క చెరువు 4 పార్లు నిండినా పైరు పండవు. పదక పులవరి నిర్బంధంగా వసూలు చేస్తారు.

ఈ గ్రామాలలోని రైతాంగం, ఇనాందారుల చేతిలో నానా అవస్థలకు గురికాబడుచున్నారు. ఇనాందారులు రైతులను మాటమాట్లాడితే చీటికి మాటికి కోర్టులచుట్టు తిప్పుచుంటారు. ఈ రైతాంగానికి ఒకే ఒక్క తరుణోపాయం గలదు, సెక్షన్ 3 (2) (డి) ని పైన వివరించినట్లు సవరించి, ఈ గ్రామాదులను ఎస్టేటు నిర్వచనం క్రిందకు తేల్చి, ప్రభుత్వం వారు స్వాధీనం చేసుకొని, రైతులకు రైత్వారీ పట్టాలిచ్చి. ఇతర రైత్వారీ గ్రామాదులలోగా ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించవలసి వున్నది.

పై పరిస్థితులన్నీ ఆంధ్రప్రదేశ్ రెవిన్యూ శాఖామంత్రి పబ్లిక్ వర్క్సు శాఖామంత్రి ఈ సంవత్సరం జనవరినెల 24వ తేదీ కావలి వచ్చిన సందర్భములో పై గ్రామాదుల రైతాంగం వారిని కలుసుకొని తమ ఇక్కట్లను వివరించారు. తప్పక చట్టమునకు సవరణ తెచ్చుటకు ప్రయత్నం చేయగలమన్నారు. కాంగ్రెసు శాసనసభ్యులైన శ్రీ ఆనం సంజీవరెడ్డిగారు కూడా ఈప్రత్యేక పరిస్థితులు ఈ జిల్లాలో నే గలవనీ, శాసన సవరణ అవసరమని మంత్రుల దృష్టికి తెచ్చారు.

అందుచేత ఈసారి తేబడిన సవరణ చట్టంలోనయినా, గతంలో దొర్లిన పొరపాట్లు లేకుండా సక్రమంగా చట్టం సవరించబడి, తమ గ్రామాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని, రైతాంగం ఎదురు చూస్తున్నది.

ఆడియో మీటర్ సహాయంతో వింటున్న చెవిటి కుర్రవాడు.

మూగపిల్లలచే - - మాట్లాడించవచ్చు

చెవిటి - మూగపిల్లలనబడే వారిలో మూగతనం చాలవరకు చెవుడు మూలంగానే వస్తుంది. చెవుడు సాధారణంగా సహజమైనది కాదు. అది అరుదుగా వస్తుంది. ఎక్కువ తరుచుగా అంటువ్యాధుల మూలంగానే చెవుడు వస్తుంది. ఒక్కొక్కప్పుడు దెబ్బ తగలడంవల్ల కూడా చెవుడు రావచ్చు. తల్లి దండ్రులూ, [illegible] దానిని ఎంత త్వరగా తెలుసుకోగలిగితే నయం చేయడం అంత సులభం అవుతుంది. మాట్లాడగలిగిన వయస్సువచ్చి అంటే 2-4 సంవత్సరాల తర్వాత చెవుడువచ్చిన పిల్లలలో కొంతకాలంవరకూ మాట్లాడే శక్తి వుంటుంది. ఈసామర్థ్యాన్ని బలపరచడం, కొనసాగించడం అభివృద్ధి చేయడం ముఖ్యం.

అయితే. చెవిటి-మూగవారికి మాట్లాడటం నేర్పేదెలాగ?

ప్రముఖ సోవియట్ ఉపాధ్యాయిని అయిన

మేరినా వెలెనోవస్కాయా

బ్రోనిస్లావా కార్షునోవస్కాయా, ఈ సమస్యను పరిష్కరించడానికే తన జీవితాన్ని అంకితం చేశారు. చెవిటి-మూగ పిల్లల మనస్తత్వాన్ని బాగా పరిశీలించి అనేక ప్రయోగాలు చేసిన తరువాత అటువంటి వారిచే మాట్లాడించ వచ్చుననే నిర్ణయానికి ఆమె వచ్చారు. వారికి ప్రత్యేక పాఠాలు నేర్పితే వారు మాటలాడే సామర్థ్యాన్ని పెంపొందించుకోగలరు. మాట్లాడే వారి పెదవుల కదలికను బట్టి వారు పదాలను, వాక్యాలను అర్థం చేసుకోగలరు. ఆ తరువాత వారే మాట్లాడటం ఆరంభిస్తారు. ఈ పద్ధతి యొక్క సారాంశం ఏమిటి?

చెవిటి మూగవారు. ఇతర జ్ఞానేంద్రియాలైన కన్ను, ముక్కు, స్పర్శ మొదలైన వాటి సహాయంతో ప్రపంచాన్ని గురించి తెలుసుకుంటారు, సరిగా వినలేకపోవడం వల్ల చెవిటి - మూగవారిలో మాటలనుగురించిన ఆలోచన అభివృద్ధికాదు. అందుచేత ఉపాధ్యాయుడు చెవిటిపిల్లల భాషను నమనుసరిస్తాడు, మాటల ఉపయోగాన్ని గురించి తెలిపే వివిధ ఉదాహరణ వారికి చూపడానికి ప్రయత్నిస్తాడు ఆ విధంగా వాటి అర్థాలను వారు బాగా తెలుసుకునేట్లు చేస్తాడు ఉదాహరణకు తెరచుట అనే మాట నేర్పడంకోసం, దానిని ఒక కాగితంమీద రాసి బ్లాక్ బోర్డుకు వేలాడదీస్తారు. దానికున్న వివిధ అర్థాలు ప్రత్యక్ష దర్శనంద్వారా ప్రదర్శించబడతాయి మూసివున్న తలుపు, కిటికీ పుస్తకం పెట్టె మొదలైన వాటిని తెరచి చూపుతారు, ఆవిధంగా ఆ పిల్లవానికి ఆ మాటయొక్క అర్థం బోధపడుతుంది.

చెవిటి-మూగ పిల్లలు, స్వతంత్రంగా గ్రహించలేని మాటల అర్థాలను ఉపాధ్యాయుని సహాయంతో వారికి తెలియచెబుతారు. పిల్లవాడు ఆ మాటలను గురించి ఆలోచించడంతోపాటు వాటిని ఉచ్చరించడం కూడా వారికి వచ్చేటట్లు ఉపాధ్యాయుడు చూడాలి.

అలా చేస్తే పిల్లలు క్రమంగా తమ చుట్టుప్రక్కల వుండేవారితో మాటాడటం ప్రారంభిస్తారు. అయితే ప్రతి ఉపాధ్యాయుడు ఆ పనిని నెరవేర్చగలిగిన సామర్థ్యం కలిగివుండడు. సురో ఉపాధ్యాయుడు అనబడే వారు మాత్రమే ఆ కర్తవ్యాన్ని నెరవేర్చగలిగి ఉంటారు. బ్రోనిస్లావా కొర్సునోవస్కాయా వివరించిన పద్ధతిని వారు వుపయోగిస్తారు. చెవిటి - మూగ పిల్లలు తాముచేసే శబ్దాన్ని మాటలలో చెప్పగలిగేటట్లు వారు బోధిస్తారు. గాలిని పీల్చడం వదలడం లాంటి వ్యాయామాలు చేయిస్తారు. మాట్లాడేటప్పుడు సరియైన ఉచ్చారణ రావడమనేది గాలిని పీల్చడం వదలడం మీద ఆధారపడి వుంటుంది. చెవిటి - మూగ పిల్లలు సరిగా గాలి పీల్చడం వదలడమనేది వెంటనే నేర్చుకోలేరు వారికి మాటలను నేర్పడంలో అద్దం, పాఠాలు సహాయపడుతుంది. విద్యార్థి అద్దం ముందు కూర్చుని సరియైన ఉచ్చారణను నేర్చుకుంటాడు. చెవిటి-మూగ పిల్లల పాఠశాలలకు దృగ్గోచర సంబంధమైన పాఠాలు చాలా ముఖ్యం.

ఆ కారణంవల్ల. పాఠాలు చెప్పే గదులలోనే దృశ్యాలు తయారుచేసే పరిశ్రమ, వడ్రంగం, కుమ్మరి పనిచేసే వర్క్‌షాపులు, డ్రాయింగు స్టేషనరీ మొదలైనవి అందుబాటుగా వుంటాయి. సాధారణ విద్యాభ్యాసాన్ని పూర్తిచేసే సరికి చాలామంది చెవిటి-మూగ వారు డ్రాయింగులో తయారవుతారు చిత్రకళలో ఆసక్తిగలవారు దానికూడా నేర్చుకుంటారు.

మామూలుగా సెకండరీ పాఠశాల విద్యాభ్యాసం 10 ఏళ్ళలో అవుతుంది. కాని వీరికి 12 సంవత్సరములు పడుతుంది. ఆ తరువాత కాలేజీల్లో ఎస్ ఎస్ ఎల్.సి. ఉత్తీర్ణులకిచ్చే సర్టిఫికెట్లే ఈ విద్యార్థులకునూ ఇవ్వబడతాయి

పట్టభద్రులైన చెవిటి, మూగవారికి జీవితంలో లభించే స్థానం ఏమిటి? చాలా మందికి సాంకేతిక విద్యాలయాలలోను ఆ యా సాంకేతిక సంస్థలలో వారు పని చేస్తారు

గ్రంథసమీక్ష

(5వ పేజీ తరువాయి)

విచ్చలవిడిగా వెండి తెరమీద న్యూస్‌ప్రింట్ తెరమీద ప్రదర్శింపబడుతున్న ఈరోజుల్లో యువతీ యువకులలో యెంతో ఆరోగ్యకరమైన దాంపత్య జీవనాన్ని ఈ కథలు ఆలోచింపచేస్తాయనడంలో అతిశయోక్తి ఏమీ ఉండదు

రాధమ్మ బాకీ అన్న కథ ముఖ్యంగా ఆయిదు కథలకు ఆణిముత్యంలాటిది రాధమ్మ-గోపాలం కాలేజీ విద్యార్థులుగావుంటూ ఒకరిపై మరొకరు ఆకర్షితులవుతారు. అందుకోసం ఉభయులు ఒకరి కంటే మించి మరొకరు ఖర్చు పెట్టుకొని ఒకరికొకరు బాకీలు పడటం ఇవన్నీ యెంతో సునిశిత హాస్యంతో మేళవించి, హృదయంగమంగా చిత్రించబడినాయి.

అంత శృంగారమయ జీవిత కథనంలోను, కఠోర జీవిత వాస్తవికతలు తొంగిచూస్తూనే వుంటాయి, మధ్యతరగతి ప్రజల అప్పుల బాధలు, అప్పులు చేయడాన్ని ఒక కళగా రూపొందించిన విధానాలు, వ్యంగ్యాత్మక ఫక్కీలో రచించబడినాయి.

అయిదు కథలలోను రాధాగోపాలంగార్ల ప్రేమైక జీవనం ప్రోదిచేసుకొంటుంది.

"నల్లని అసందింపిక ఆమె ధర్మ ప్రభవి మరుగుపరచబోయి మెరుగు పడుతున్న" దృశ్యాలు పక్కను ఒత్తిగిల్లి "వనుపులీనే కోల నుదురుమీద కెంపులాంటి పెద్ద బొట్టులో లక్ష్మీకళ" దృగ్గోచరమవుతుంది.

సునిశిత వ్యంగ్యంతో, ఆధునిక యువతీ యువకుల దాంపత్యానురాగాన్ని చిత్రించడంలో శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ తొక్కిన సరికొత్త పాఠకాణికి శ్రీ బాపూ రచించి యిచ్చిన బొమ్మలు బంగారానికి తావి అద్దినట్లుగానే అమరినాయి బాపూ చిత్రరచనా సంవిధానం తెలుగు చిత్రకళారంగంలో అపూర్వ సంచలనం ఎందుకు కల్గించిందో "రాధాగోపాలం"లోని చిత్రాలను చూసి తెలుసుకోవచ్చును. ఈ రచయిత - చిత్రకారుడు మరిన్ని కథలను, చిత్రాలను సాహిత్య ప్రియులందరికీ అందించాలని ఆశిస్తున్నాము.

—శ్రీధర్

గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ

[3వ పేజీ తరువాయి]

మొదలైన కర్తవ్యాలను మనపార్టీ ఎదుర్కొంటోంది. ఉత్తర అట్లాంటిక్ కూటమి నుండి, కామన్ మార్కెట్‌నుండి గ్రీస్ ఉపసంహరించుకోవాలనీ, అవి, గ్రీస్ ప్రయోజనాలకు అవసరమనీ కమ్యూనిస్టుపార్టీ భావిస్తోంది.

ప్రజాతంత్రాన్ని పునరుద్ధరించి, పటిష్టం చేసి, విస్తృత మొనర్చడానికి చాలా అవకాశాలున్నాయి. అందుకు ప్రజాఐక్యమే అవసరం ఈ సందర్భంలో పార్టీ ఇచ్చే పిలుపును అన్ని తరగతుల ప్రజలను ఆకర్షించుతున్నాయి

కమ్యూనిస్టుపార్టీపై నిషేధం తొలగించాలి

కమ్యూనిస్టు పార్టీని చట్టబద్ధ పార్టీగా ప్రకటించాలనీ కోరే ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని కేంద్రకమిటీ సూచించింది. ఇది ఒక్క కమ్యూనిస్టులకే కాక ప్రజాతంత్ర వాదులందరికీ సంబంధించిన సమస్య. పార్టీపై నిషేధం కమ్యూనిస్టులకు వ్యతిరేకంగా ప్రధానంగా ఉద్దేశించబడినా అది మొత్తం ప్రజలకు వ్యతిరేకంగా, వారి హక్కులకు వ్యతిరేకంగా ఉద్దేశించబడింది. రాజకీయ ప్రతిపక్షి ఎవరినైనా ఈ పేరుతో కక్ష సాధించటానికి ఈ నిషేధం ఉపయోగపడుతుంది. దేశాన్ని ఎదుర్కొనే తక్షణ సమస్యలను పరిష్కరించడానికి సమస్త శక్తుల సమీకరణ అవసరం. అందుకే ఏవిధమైన వివక్షత లేకుండా అన్నిపార్టీలకు అభిప్రాయ ప్రకటనా స్వాతంత్ర్యం అవసరం.

పరస్పర అభిప్రాయాలను వెలిబుచ్చుకునేందుకు, సిద్ధాంత చర్చలకు అన్ని రాజకీయ పార్టీల కార్యక్రమాలు, పథకాలు ప్రచారం చేసుకోవడానికి హక్కు ఉండాలి అనే పద్ధతిని గ్రీస్‌లో ప్రజలనేకమంది అంగీకరించుకున్నారు. పార్టీపై నిషేధం తీసివేయాలని రాజకీయ నాయకులు, ప్రముఖులు పక్షంలో ఉన్నప్పుడు సూచిస్తున్నారు, అనేక మంది రాజకీయపార్టీ నాయకులు కమ్యూనిస్టు పార్టీపై నిషేధాన్ని తొలగించాలని కోరుతున్నారు.

ప్రస్తుతం దేశంలోని పరిస్థితిని ప్రపంచ ప్రజలకు కూడ తెలియచేసి. ఈ ఉద్యమానికి వారి సంఘీభావాన్ని సాధించడం అవసరం.

III

1958 నుండి పార్టీ వ్యతిరేక గ్రూపులు తమ విచ్ఛిన్న కార్యకలాపాలు సాగిస్తూనేవున్నాయి. కాని కమ్యూనిస్టులలోగాని, దేశంలో ఇతర సమరశీల ప్రజలలోగాని బలం సంపాదించలేకపోయాయి. కాని అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమంలో భేదాభిప్రాయాలు తలయెత్తడంతో ఇవి తిరిగి తలయెత్తాలని ఆశించాయి.

దేశంలోనూ, విదేశాల్లోనూ కూడా పిడివాదుల, సంస్కరణవాదుల లక్ష్యం గ్రీస్ కమ్యూనిస్టుపార్టీని దెబ్బతీయడమే. నిందలు వక్రభాష్యాలు, బహిరంగంగా రెచ్చగొట్టే చర్యలు వారు సాగిసారు, ఇక తమలోతాము ఆ తరువాత ఆ గ్రూపులలో విభేదాలతో తన్నుకులాడుకుంటూ అతివాదులు చీటికి మాటికి తమ అభిప్రాయాలను మార్చుకుంటారు. ఒక్కొక్కప్పుడు పిడివాదులు సంస్కరణవాదుల అభిప్రాయాలను కలగాపులగం చేస్తుంటారు. మా పార్టీ కార్యక్రమానికి బదులు వారికి ప్రత్యేక కార్యక్రమం అంటూ లేదు.

పిడివాదుల ధోరణి

పిడివాదులు పాక్షిక సమస్యలపై కార్యాచరణ ప్రాముఖ్యతను నిరసిస్తారు. ప్రజల తక్షణ హక్కులకోసం, ప్రజాతంత్ర సాధన కోసం, జాతీయ ప్రజాతంత్ర సంస్కరణల కోసం సాగించే పోరాటాల సూక్ష్మగతిని వారు చూడలేరు, తక్షణ వ్యూహాత్మకం జాతీయ ప్రజాతంత్ర సంస్కరణలని కొందరు భావిస్తుండగా, పిడివాదులు గ్రీస్‌లోరావున్న విప్లవం మొదటిదశ సోషలిస్టు విప్లవమేనని భావిస్తున్నారు, వాళ్ళది "అంతా ఒక్కసారే - లేకపోతే అసలేవద్దు" అనే సిద్ధాంతం. "ప్రధానంగా విప్లవ" మార్పులు కావాలని వీరు ఉత్త కథనాలు వినిపిస్తారు. వారి అభిప్రాయాలకే పైచేయి వస్తే ఉద్యమప్రధాన లక్ష్యం నెరవేరడానికి సంవత్సరాల తరబడి వాయిదా పడతాయి. గతంలోకూడా ఇదే అనుభవం.

ప్రజాతంత్రీకరణ కార్యక్రమానికి పిడివాదులు వ్యతిరేకం. వారిదృష్టిలో ప్రజాతంత్ర కోర్కెలు 'ప్రజలను మోసగించడం' అట. కాని ఆ ప్రజాపోరాటాలే అభివృద్ధిచేస్తాయి కార్మికవర్గపార్టీ ప్రతిష్ఠను ఇనుమడింప చేస్తాయి

పపాంద్రియోను, కారమాన్లిస్‌ను పిడివాదులు ఒకే గాటను కడతారు. పూర్వం నేషనల్ ప్రోగ్రెసివ్ సెంటర్ యూనియన్ నాయకుడు ప్లాస్టిరాసును నయా ఫాసిస్టు గ్రీక్ అసెంబ్లీపార్టీ నాయకుడు జనరల్ పాపగాస్‌తో కలిపి ఒకేగాటను కట్టారు. ఆవిధంగా వారు అభివృద్ధి నిరోధకుల చేతిలో పావులవుతున్నారు.

కమ్యూనిస్టుపార్టీ అత్యంత అభివృద్ధినిరోధక నియోఫాసిస్టులను వేరుచేసి వారి నోడించి గ్రీసులో ప్రజాతంత్ర ఉద్యమాన్ని పెంపొందింప చేయాలని తలపెట్టింది. అందుకు సాధ్యమైనంత విశాల ప్రాతిపదిక పై ప్రజాతంత్ర శక్తుల సంఘటనను ఏర్పరచదల్చింది. ఈ కృషిని వమ్ముచేయడానికి అభివృద్ధి నిరోధకులు తీవ్రంగా కృషి చేస్తున్నారు. పిడివాదుల చర్యలు వారికి ఉపయోగపడుతున్నాయి.

మరొక పక్క సంస్కరణవాదులు తక్షణ సాంఘిక కోర్కెలే పరమలక్ష్యంగా పెట్టుకుంటారు ప్రజాపోరాటాల అవసరాన్ని తిరస్కరించుతారు మన ఉద్యమ ప్రధాన లక్ష్యాలను తిరస్కరించుతారు జాతీయ ప్రజాతంత్ర సంస్కరణలు ప్రజాపోరాటంద్వారా తీసుకవచ్చిన పెద్ద మార్పుగా వారు భావింపరు. కార్మికవర్గం ప్రధానపాత్ర వహిస్తూ తీసుకవచ్చిన మార్పుగా పరిగణించరు. బూర్జువా ప్రజాతంత్ర మార్పనివారు భావిస్తారు.

ఐతే ఈ రెండు గ్రూపులూ పార్టీ విధానాన్ని ఏమీ మార్చివేయలేవు. దీని అర్థం ఇవి నిరపాయకరమని కాదు

పిడివాదులను మా పార్టీని చీల్చడానికి, మాఉద్యమాన్ని చీల్చడానికి సహాయపడేవారు విదేశాలలోకూడా వున్నారు.

అందుచేతనే కేంద్ర కమిటీ. రాజకీయ, నిర్మాణ సిద్ధాంత కృషిని పెంపొందించడం తక్షణ కర్తవ్యమని నిర్దేశించింది.

* * *

అనేక తక్షణ సమస్యలను పరిష్కరించవలసిన బాధ్యత గ్రీస్ కమ్యూనిస్టులపైన వుంది. దేశవిదేశ గుత్తవ్యాపారులకు వ్యతిరేకంగా, దేశ విదేశ అభివృద్ధి నిరోధకులకు వ్యతిరేకంగా సాగించే పోరాట సారథిగా ఉండదని వారు గుర్తిస్తున్నారు. కాని వారిసమస్యను భవిష్యత్తుపై ఆశతో ఎదిరించుతున్నారు. ఎందుకంటే వారికి అనేక సంవత్సరాల పోరాట అనుభవమువుంది. వారి విధానం వాస్తవికతపై ఆధారపడి, ప్రజల మెప్పును పొందుతూంది. ప్రజాతంత్రం, శాంతి, అభివృద్ధి అనే సరియైన పంథాను ప్రజలకు గ్రీస్ కమ్యూనిస్టు పార్టీ చూపిస్తోంది. సోషలిస్టు దేశాల విజయాల ప్రభావం మూలంగా కూడా కమ్యూనిస్టు సిద్ధాంతంపట్ల ఆకర్షణ పెరుగుతోంది. ఆ విజయాలు మనదేశంలోనూ, ప్రపంచమంతటాను రోజురోజుకూ కార్మిక ప్రజల సానుభూతిని పొందుతున్నాయి.

స్వీకారం

మానవుని మానసికశక్తి

(కొత్త వుహోదన)

రచయిత : శ్రీ వాడ సుదర్శనరెడ్డి

ప్రతులకు : రచయితపేర, ధర్మసాగరం, వరంగల్ అని వ్రాయాలి.

* *

మణిమాల : అభినవ కౌముది

రచయిత : శ్రీ కూచి సూర్యప్రకాశశర్మ

వెల : రూపాయి

ప్రతులకు: కె. ఎ. యస్. పబ్లికేషన్స్, అనకాపల్లి, విశాఖజిల్లా.

* *

సత్యధామంజరి

(షష్ఠమ సంపుటము)

వెల : రూపాయి.

రచయిత : శ్రీ పురాణానంద రామకృష్ణవర్మ

ప్రతులకు: ఆధ్యాత్మిక ప్రచార సంఘము

విక్రమహాలు - రాజమండ్రి 1

నూనె పరిశ్రమలో ఆల్జీరియా-ఫ్రాన్సుల మధ్య కొత్తఒప్పందం

పారిస్, జూలై 23

నూనె పరిశ్రమ రంగంలో ఫ్రాన్సుతో ఆల్జీరియా నూత్న ప్రభుత్వం నూతన ఒప్పందాన్ని కుదుర్చుకొన్నది.

వచ్చే గురువారంనాడు ఆల్జీర్సులో ఈ ఒప్పంద పత్రంపై సంతకాలు జరుగుతాయని తెలుస్తున్నది.

ఈ ఒప్పందం ప్రకారం ఫ్రాన్సు ఆల్జీరియా ప్రభుత్వాలు సమిష్టిగా 50-50 ప్రతిపత్తిపై ఒకనూనె కంపెనీని నెలకొల్పుతారు. ఫ్రాన్సులో నూనె వినిమయం పెరుగుతున్న దృష్ట్యా ఈ ఒప్పందం చేసుకోబడినట్లు తెలుస్తున్నది. ఈ ఒప్పందం వలన ఆల్జీరియాలో నూనె ఉత్పత్తి గణనీయంగా పెంపొందడం జరుగుతుందట. ఇదివరకటికన్నా ఎక్కువగా ఫ్రాన్సు నూనెను దిగుమతి చేసుకోగలదని తెలుస్తున్నది. ఈ ఒప్పందా నుసరించి ఆల్జీరియాకు దీర్ఘకాలిక రుణంగా 200 కోట్ల రూపాయలను అప్పుగా యిస్తుంది.

'రోమియో'ల పరువు తీసిన ఆడపిల్లలు

హైదరాబాద్, జూలై 23

జూలై 21 న ఏలూరు బస్ స్టాండ్ సమీపంలో నల్గురు విద్యార్థినులు, ఆడపిల్లలను గోల చేసే ఒక 'రోమియో'ను పట్టుకొని కొట్టిన ఉదంతం ఒకటి తెలియ వచ్చింది

ఈ నల్గురు ఆడపిల్లలు బస్ స్టాండుకు వస్తూండగా ఇద్దరు రోమియోలు వారివెంటబడి గోల చేస్తూ వచ్చి వేధించటం మొదలెట్టారు

ఒక్కసారిగా నల్గురు ఆడపిలలు ఒక రౌడీపైబడి చితకబాదారు. వరస తప్పిందని తెలుసుకొన్న రెండో రోమియో కాలికి బుద్ధి చెప్పాడు.

అనంతనాగ్‌కు అఫ్జల్ బేగ్ బదిలీ

శ్రీనగర్, జూలై 23

అబ్దుల్లా అనుచరుడు మిర్జా అఫ్జల్‌బేగ్‌ను ఆదివారంనాడు శ్రీనగర్ మీదుగా అనంతనాగ్‌కు తీసుకొనిపోవనున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది. అనంతనాగ్ శ్రీనగర్‌కు 32 మైళ్ళ దూరంలో వుంది. అదే ఆయన స్వస్థలం.

ఉదక మండలంలో నిర్బంధంలో వుండిన శ్రీ. బేగ్‌ను వైద్య పరీక్షకోసం ఈ వారమే ఢిల్లీకి తీసుకొని వచ్చారు.

ఆయనను అనంతనాగ్‌కు తరలించడం ఎందుకో తెలియ రావడంలేదు.

కావలెను

మా 110 క్రొత్త డిజైనులతో సరసమైన రేట్లలో నున్న 1966 వ సం॥ క్యాలెండర్లు అమ్ముటకు ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమిషన్. వ్రాయండి :

The Navrang Art Calendars,
P. B. No. 87, Cochin-2.


1965 సరికొత్త మోడల్
ప్రసాద్
(REGD)
గోల్డెన్ క్లాస్ జర్మన్ పాళీ బాల్ పాయింటు కలములిస్తు
PRASAD (DISTRIBUTING) AGENCIES
TENALI.(A.P)

ఏజెంట్లు కావలెను

మా యొక్క 1966 కాలెండర్లకు మరియు డైరీలకు ఉచిత ఏజెన్సీ షరతులకు వ్రాయండి.

Imperial Calendar Co. P. Ltd-
Sovabazar St. Calcutta.5.

రిస్టువాచీ రు. 7-8-0 కే



మా డైను సిస్టంలో వాటర్ ప్రూఫ్, 17 జ్యూయల్సు, సెంటరు సెకెండుగల వాచీ 10 సంవత్సరాల గ్యారంటీతో రు. 7-8-0 కే పొందండి. పోస్టేజి రు.1-8-0 అదనం.

నచ్చకున్న పైకం వాపసు.

PRINCE & Co.,
Govt. Regd. No. 3075
TANUKU (WG)

ఏజెంట్లు కావలెను

క్యాలెండర్లు, ఆర్డర్లు బుక్ చేయుటకు అనుభవంగల ఏజెంట్లు కావలెను. ఆకర్షణీయమైన కమీషను. వ్రాయండి :

Ajanta Art Calendar Mfg. Co;
P. B. 255, MADRAS-1.

నారసింహ లేహ్యం

బంగారు వంటిది, మేహము, వీక్నెస్ విన్నత్తువను హరించి బలమును, రక్తవృద్ధిని కలిగించును. 20 తు. డబ్బీ రు. 4-00.

రోజాపుష్ప లేహ్యము

అజీర్ణం, గర్భవాతం, మలబద్ధకం హరించి చక్కగా విరేచనమును, జీర్ణశక్తిని కలిగించును. 15 తు. డబ్బీ రు. 1-50. పోస్టేజి రు. 1-30. మా క్యాటలాగు, క్యాలెండరు ఉచితం

పి.సి.ఏ. అండ్ కో., ఆయుర్వేదసమాజ.
పెరిదేపి. నెల్లూరుజిల్లా.



ఆరోగ్యాభివృద్ధికై తీసుకోవలసిన తక్షణ కర్తవ్యము

పనిలో మీరు అలసిపోవటం...పనిచేయటానికి తగినశక్తి పొందలేక పోవటం లేక జబ్బులతో బాధపడటం...లేక ఒకవేళ ఆహారంమీద ఇష్టంలేక పోవటం లేక మీరు తీసుకున్న ఆహారాన్ని సక్రమంగా జీర్ణంచేసుకోలేక పోవటం.

ఈపరిస్థితులలో మీరుగనుక రెండు చెంచాల మృతసంజీవనితో నాలుగు చెంచాల మహాద్రాక్షారిష్ట (6 సంవత్సరాల నాటిది) కలిపి సేవించిన మొదల మీ ఆరోగ్యం అతిశీఘ్రంగా అభివృద్ధి చెందును.

సాధనా ఔషధాలయ-ఢక్కా
36 సాధనా ఔషధాలయ రోడ్
సాధనానగర్, కలకత్తా - 48
అధ్యక్ష డా॥ జోగేశ్ చంద్రఘోష్
ఎమ్. ఎ. ఆయుర్వేదశాస్త్రి
ఎఫ్. సి. యస్ (లం.డ)
ఎమ్. సి. యస్ (అమెరికా) భాగల్పూర్
కాలేజీ మాజీ రసాయన అధ్యాపకులు

మృత సంజీవని
మహా ద్రాక్షారిష్ట
(6 సంవత్సరముల నాటిది)

కలకత్తాకేంద్రము : డా॥ నరేశ్ చంద్రఘోష్
ఎం. బి. బి. యస్. (కాలిఫోర్నియా) ఆయుర్వేదాచార్య.

సాహితీస్రవంతి

సీరియల్

'విషవలయం'

శ్రీ బోసుబాబు

మేడ పైన మూడో గది — ఎంతో అందంగా అలంకరించబడి వుంది. కలవారి భవంతులు కళ కళ లాడుతూనే వుంటాయి. మరి వీళ్ళు కష్టజీవులు కాదు. ఫుట్‌పాత్ పైనయినా కన్నుమూసి ఆదమరచి నిద్రపోగలగడానికి... అందుకే గదినిండా సోఫాలు, కుర్చీలమయం. పవ్వళించడానికయితే వెల్వెటుపరుపుల దొంతరలు — అదైనా స్ప్రింగ్‌కాట్స్ పైన — పాదాలు మునిగిపోకుండా నేలమీద తివాచీలు ఆ తివాచీమీద మెల్లగానడచి సోఫా మీద కూర్చున్నాము. సులేఖ, తన చేతిలో వున్న మునికన్య చిత్రాన్ని టేబిల్‌మీద పెట్టింది.

తనువేసిన బొమ్మలు చూపించింది. అన్నీ బాగానే వున్నాయని చెప్పాను. అలా అంటే అన్యథా భావిస్తుందని గ్రహించి వాటిలో ఒకటి రెండు అంతగా నచ్చలేదని చెబుతూ, మెరుగులు దిద్దడానికి వీలుగా కలరు కాంబినేషన్ వగైరా విషయాల్లో కొన్ని సలహాలిచ్చాను. అప్పటికి ఆ తంతంగం పూర్తి అయింది. కొత్త పరిచయంలో మాటలు పెగలవు...సంభాషణ ముందుకు సాగదు. మళ్ళీ ముఖముఖాలు ఓసారి చూసుకున్నాము. సులేఖ తన చిత్రాలు తీసి బీరువాలో పెట్టింది.

ఎదురుగా వున్న సోఫాలో కూర్చుని కాలు మీద కాలువేసుకుంది. రెండు చేతులు వెనుకకు మడిచి తలను హాయిగా ఆనించింది. కుడికాలు ఊపుతూ నావైపు ఒక్కక్షణం నా చిత్రం మునికన్యవైపు మరోక్షణం ఇలా వాలుగా చూసింది. నివ్వెరపోయినట్లు నేను చూస్తున్నాను.

నేను ఎంతసేపటికి సంభాషణ ప్రారంభించనందున తనే అందుకుంది.

'వినోద్'

— 'ఊ' అంతకంటె నాకు మాటరాలేదు. మునికన్య నన్ను మైమరపిస్తోంది వినోద్.

అలాగా ?

'అవును'...అంటూ ఉచ్ఛ్వాస నిశ్వాసాలు పొంగులు వారినప్పుడల్లా, ఆమె వక్షంకూడా పెల్లుబికింది.

'మునికన్యలా నేనుంటే...'

'ఎందుకు వుండకూడదూ...?'

'కనీసం అలా చిత్రంలోనైనా...'

'ఓ. తప్పకుండా...'

ఈమాట నేను అన్నప్పుడు ఎందుకు వెనుకకు ఊగుతూ. రెప్పలల్లార్చి, చిరునవ్వు నవ్వింది. నేను అంతే చేశాను.

మళ్ళీ ఇలా అంది...'జీవితంలో ఎవరైనా ఏమిటి కోరుకుంటారు?'

సంతృప్తి. ఆనందం అనే పదాలు అక్కడ ఉపయోగించడానికి ఇష్టం లేక ఆపోటులో అపదార్థ వ్యాఖ్యానను ఉచ్చరించి అపస్వరం చేయడం నాకు ఇష్టంలేక, కాసేపు తడుముకున్నా 'సుఖం' అన్నాను

అంతేనా? ప్రశ్నార్థకంగా చూచింది.

'స్వేచ్ఛకూడా...' తిరిగి అన్నాను.

'వట్టి స్వేచ్ఛకాదు వినోద్, సంపూర్ణ స్వేచ్ఛ' ఈ మాట లన్నప్పుడు ఆమె హృదయం మళ్ళీ పొంగింది

'మరి, వీటన్నిటికి మూలమేమిటి, మరోటి వుంది కదా...?' ఏదో ప్రశ్న వేసి బోల్తా కొట్టిద్దామన్నట్టుగా అడిగాను.

'ఏమిటది?'... ఎదురు ప్రశ్న వేసింది.

'చెప్పలేవా?'

'ఊహూఁ' నాకు తట్టడంలేదు.

'డబ్బు...' అన్నాను మెల్లగా.

సులేఖ పకాలున నవ్వి...'ఛా...అసలు దాన్నిగురించి నేను ఎన్నడూ ఆలోచించను. ఆ ప్రాబ్లెమ్ అంటూ ఒకటి ఉన్నదంటే నేను నమ్మనుకూడా ... అదనా ఎవరైనా చెప్పినా, నాకు బోధపడదు.' వేగా పట్టించుకోను.'

'సర్లే...మీరు చెప్పింది నిజం. డబ్బు సమస్య. దానితో అవసరమున్న వాళ్ళకే వుంటుంది, మనకు వానితో నిమిత్తమేలేదు 'ఈ డబ్బుసమస్య వున్నవాళ్ళకు 'సుఖం' అనే పదం చాలా దూరం'

కష్టపడటం అంటే ఏమిటో మీ కెంత తెలుసో...సారీ...మనకెంత తెలుసో, సుఖం అన్నా వాళ్ళకు అంతే తెలుసు అయినా ఓ సత్యం చెప్పుకోక తప్పదుగా ... ఈ తరహా సమాజంలో కొందరు కేవలం సుఖపడుతున్నారూ అంటే, మరికొందరు కష్టపడుతున్నారన్నమాట.

'అసలు కష్టపడడ దేనికి వినోద్?'

'బతుకును వెళ్ళబుచ్చడంకోసం...'

'ఏ పుట్టిన వాళ్ళందరు బ్రతకలేక చచ్చిపోతున్నారంటావా?'

'లేదు చావలేక బ్రతుకుతున్నారంటాను.'

'ఏమిటో నీమాటలు నాకు అర్థం కావటం లేదు. అయినా మనకు దేనికి చెప్పు. ఒకరి గొడవ, గోడును మన సమస్యను తీర్చుకోగలిగితే అదే పదివేలు.'

'ఏమిటా సమస్య...?'

'స్వేచ్ఛ...హాయిగా జీవితాన్ని గడపగల సంపూర్ణమైన స్వేచ్ఛ...'

'ఎందుకా చెప్పావు సులేఖా? ఇది మనకు ఒక సమస్యా? అసలు ఈ స్వేచ్ఛలో రకరకాల సమస్యలు ఇమిడి వున్నాయి. అన్ని రకాల స్వేచ్ఛలకు అన్నిరకాల చట్టాలతో కళ్ళెం వేసినా. తప్పించుకోడానికి సవాలక్ష మార్గాలున్నాయి. అయినప్పుడు నీవు కోరుకుంటున్న స్వేచ్ఛకు మాత్రం భంగం కలిగించేముంది? అంతేకాదు. నా స్వభావానికి అడ్డాలనేవి అందరికీ వర్తించేవయినా. మనకు సమాజంలో వున్న హోదా. ఉన్నత స్థానం ముందు అవి తలవంచాల్సిందే. అలా జరుగుతున్నది కూడా... మరి మనకు ఈ చట్టాల బెడద లేకుండా సంపూర్ణమైన స్వేచ్ఛను ప్రసాదించిన నేటి మన ఆర్థిక వ్యవస్థకు ఒక్కసారి జోహార్ చేయలేవా సులేఖా'

మెల్లగా చప్పట్లు చరచి. మృదువ స్వరంగా అన్నది సులేఖ...! 'జోహార్ వినోద్... జోహార్...' అని. తడుముకోకుండా వెంటనే అందుకున్నాను.

'సెహబాష్...లేఖా సెహబాష్...' అని ఏదో జ్ఞాపకం వచ్చినట్టు చటుక్కున లేచి కాలింగ్‌బెల్ మ్రోగించింది. రెండు నిమిషాలలో ఇంట్లో పనిచేసే మనిషి కాంతమ్మ గదిలోకి వచ్చింది.

'కాంతమ్మా! ఇదిగో చూడు, ఆ బీరువాలో ద్రాక్ష దానిమ్మ, ఆపిలు వున్నాయి గాని తీసుకురా...' అని చెప్పింది.

కాంతమ్మ బీరువాతీసి పళ్ళు ప్లేట్లలో పెట్టింది, టేబిల్ మధ్య పెట్టి దానిమీద ఆ ప్లేట్లువుంచింది.

'త్వరగా కోకో కలిపి ఇవ్వు...ఈవేళ కూడా పంచదార తక్కువైనదంటే పళ్ళు రాలిపోతాయి. జాగ్రత్త.'

'అలాగేనమ్మగారూ' అని కాంతమ్మ వెళ్ళిపోయింది.

'ఊఁ. వినోద్...తీసుకో'

సులేఖ ఒక్కొక్క ద్రాక్షపండు నోటో వేసుకుని గింజలు తివాచీమీద ఊస్తోంది. అందులో కొన్నేతే క్రిందపడి. నా కాళ్ళ మీద వచ్చి పడుతున్నాయి.

'వినోద్ నీవు మాట్లాడుతోంటే ఎంతో బావుంటుంది. ఏదైనా చెప్పు వింటాను...'

నేనేమీ మాట్లాడలేదు

'ఊఁ'...అని దీర్ఘం తీసి. 'పో నీ లే, ఎప్పుడూ వాగుతూనే వున్నా...'ఊఁ' అని మళ్ళీ దీర్ఘం తీసి ... 'అయితే షికారుకెళదామా?' అని అడిగింది.

'షికారంటే అడవిలో వేటకా?' అని తిరిగి ప్రశ్నించాను

'ఊహూ,, కాదు...భలేవాడివే. ఉత్తుత్తినే అన్నాను...పోనీ షైర్ అనుకో...అని తల అటు ఇటు ఆడించి... ఊరికె దూరంగా కారులో వెళ్ళిపోయి...కొలనులో కలువలు నవ్వుతుంటున్న చోటు వెదుకుదాము...చిన్న చిన్న అలలపై చేతులు దోసిలిస్తూ. దాగుడుమూతలు ఆడుకుందాము ... మన దాగుడుమూతల్ని [illegible] తెరచాటునుంచి సూర్యుడు తొంగిచూస్తే నేను సిగ్గుపడి పారిపోతాననుకో...అప్పుడు నీ వేం చేసావు' అని ఇక్కడే సోఫాలో సిగ్గుపడుతూ ముఖాన్ని చేతుల్లో దాచుకుని 'వినోద్‌వినోద్' మెల్లమెల్లగా కలవరింపులా అంటోంది. నే ఊఁ కొడుతున్నప్పటికీ వినిపించుకోందా 'సులేఖా ఇటుచూడు' అన్నాను.

తలయెత్తింది. ముఖాన రింగుల ముంగురులపడి, పెండ్యులంలా ఊగిసలాడి ఆగిపోయాయి. మనసులో తన్మయత్వం కళ్ళలో మైకంగమ్మి ప్రతిఫలిస్తోంది. పెదవులు ప్రకంపిస్తూ ఆరాటం చూపుతున్నాయి.

యౌవనపు పొంగులో వేడిరక్తం ప్రవహింప, వెక్కిళ్ళు వెనుక గూడుకట్టింది. అలా సులేఖను చూస్తూ అన్నాను ...

'రహస్యం అంటేమిటో నీకు బాగా తెలుసు'

'ఊఁ' అని నిట్టూర్చి, మళ్ళీ వెనక్కి ఆనుకుని...

'సరేలే ఇదంతా నా స్వంతం అనుకుంటున్నావు కాబోలు మా గురువుగారి చలవ'

'అంటే' అని వెంటనే ప్రశ్నించాను.

'సరేలేదు ... మా గురువుగారు జగద్విఖ్యాతిగాంచిన రచయిత్రి...'

'ఎవరామె?'

'ముదిత' వినలేదూ పేరు?'

'ఓ ఆమె అవును ఉన్నాను. అయితే ఆమెగారి రచనలు చదవలేదు, ఆమెను చూడనూ లేదు'

'ముదితగారు మా మహిళామండలి ప్రెసిడెంటు...రిక్రియేషను క్లబ్ కార్యదర్శి'

'ఓ అలాగా'

'విను వినోద్ ఆమె నవలలే మాకు జ్ఞానభిక్ష పెట్టాయి స్త్రీకి వుండవలసిన స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలు ఏవేవో ఆమె ఎంతో చక్కగా వివరించారు. అవి ఏయే మార్గాల్లో సాధించుకోవాలో కూడా చెప్పింది'

'ఇంతకు ఆమె కాస్త ఉన్నవాళ్ళా?'

'లేదు. పాపం, ఆమెకు ఏది కావాలన్నా మేం ఆదుకుని సహాయం చేస్తుంటాము. ఎక్కడో ఓచోట ఉద్యోగం చేసుకుంటోంది. ముష్టి రెండు వందల రూపాయలు ఇస్తారట ...పాపం [illegible] ఆ డబ్బుతో ఎలా గడుపుతుందో జీవితం! నేను ఒక్కసారి షాపింగ్‌కు వెడితే మూడు పెద్ద నోట్లులేందే అసలు కదలను. వీటి మాటికి ఇంట్లోవాళ్ళను అడగడం దేనికని బ్యాంకులోనే నాపేర కొంత డబ్బు వేస్తుంటారు.

'నేనే ఇష్టం వచ్చినప్పుడు వెళ్ళి కావలసినంత డ్రా చేసుకుంటాను.'

'సరేగాని, ఆ 'ముదిత'గారి పరిచయ భాగ్యం...?'

'సరేసి ...ష్యూర్, నీవు ఎప్పుడంటే అప్పుడే...'

ఇంతలో కాంతమ్మ కోకో పట్టుకొచ్చింది. పంచదార ఎక్కువ తక్కువల సంగతి మరచిపోయి త్రాగడం ప్రారంభించింది సులేఖ. ఆమెతోపాటు నేను కూడా గ్లాసు అందుకొన్నాను. చేతులు కట్టుకుని నిలబడింది కాంతమ్మ.

సులేఖ కాంతమ్మవైపు చూసి, బహుశః ఊరికే పనిలేకుండా నిలబడి వున్నదని గాబోలు...'ఏం అలా మొద్దులా గుడ్లు మిటకరించి చూస్తూ నిలబడ్డావేం! క్రింద పడిన తొక్కలు, గింజలు తీయరాదూ?' అంది.

కాంతమ్మ క్రింద కూర్చుని యాపిల్ తొక్కలు తీస్తూ ఒక్కో అడుగు మెల్లగా వెనుకకు వేస్తున్నప్పుడు ఓ అడుగు సులేఖ పాదం మీద పడింది. గగ్గోలు పెట్టినట్లు కెవ్వన కేకవేసి సులేఖ ఇలా అంది...

'అబ్బ! దద్దమ్మండ' అని రెండో కాలు విసిరింది. ఆ కాలు విసురు ప్రక్కగా వచ్చి కాంతమ్మ చెంపకు తగిలింది. మరు మాట్లాడితే ఒట్టు. వెంటనే సులేఖ కాలు పట్టుకుని

'చూడలేదు అమ్మగారూ! మీ కాలికి దెబ్బ తగిలిందా? అంది కాంతమ్మ.

'పీనుగులే మోస. తినితిని ఎనుబోతులా తయారవడం తప్ప ఎన్నాళ్ళున్నా. మంచి చెడు విచక్షణం తెలిసిచావదు అయినా మీ మొఖాలకివన్నీ దేనికి లే చాకిరీ చేసుకు బతికే వాళ్ళకి పో...లే...ఇక్కడి నుంచి'

నేను ఉండబట్టలేక ఇలా అన్నాను. "అమ్మాయ్! కాంతమ్మా ...లే...అరటాకు ముల్లు సామెత తెలియదూ! తప్పుమరి, నీ కంటె సులేఖ వయసులో చిన్నది కాక పోవచ్చు, అయినా అలా పొరపాటునైనా తప్పుచేయవచ్చా? పొరపాటు. గ్రహపాటు అవన్నీ అక్కడ చెల్లవని తెలియదూ! నీవు బ్రతుకుతెరువుకోసం వచ్చిన దానివి. అందుకు తగినటుగానే నడుచుకోవాలి."

'నే నేమన్నాను అయ్యాగారూ!' అని కాంతమ్మ గుడ్లనీరు కుక్కుకుంది. పమిట కొంగుతో అద్దుకుంది.

'షటప్, ఇంకా వాగుతావే బుద్ధిలేకుండా' ఆయన చెప్పింది నీ మంచికేననైనా అర్థం చేసుకోలేవు మొద్దు...ఛీ. ఛిఛీ....వినోద్ ఈ పనివాళ్ళతో నా తల బొప్పికట్టిపోతోం దనుకో...పోతేపోయింది ముష్టిడబ్బు కాస్త చదువుకున్నవాళ్ళనే నా ప్యూన్‌గా పెట్టుకుందామా అనిపిస్తోంది. కనీసం స్కూలుఫైనలయినా చదువుకున్న వాళ్ళయితే చెప్పింది అర్థం చేసుకోగలరేమో!? వెధవది ఇంకా మన కా సంప్రదాయం రాలేదు. ముందుగానే నేనే ఆ పద్ధతి ప్రారంభిస్తాను ..'

'సులేఖా, ఇంట్లో దాసీపనికి కూడా స్కూలుఫైనలు చదువుకున్నవాళ్ళు వస్తారంటావా?'

'అవసరం వున్నవాళ్ళే వస్తారు. ఏం పోయిందీ ఆ ఆఫీసులో ఇచ్చే ముష్టి జీతం డబ్బులకంటే ఎక్కువే పారేస్తాం మంచేసరి, వాళ్ళే వస్తారు.'

అవునవును 'ముష్టి' ... అని నేనుకూడా వంతపాడాను...

'లేకుంటే దీనితో నేను పడలేను బాబు ఈ తిప్పలు...పేపరులో ప్రకటన చేసాను 'నాకు హెల్పర్‌గా ఓ అమ్మాయి కావాలి' అని. ఉండవలసిన విద్యార్హతలు కూడా ప్రకటిస్తాను. అలా చేయనా? మరునాటి రోజు చూడు ఎన్ని అప్లికేషన్లు వస్తాయో! ఇంటర్వ్యూకి పిలిచినప్పుడు నీవే సెలెక్టుచేద్దువు గానిలే సరేనా అని సులేఖ పకాలున నవ్వింది.

ఆ నవ్వులోనే దృష్టిమళ్ళి కాంతమ్మ పైపు చూసి ఇంకా కోపంతో ఈసడింపుగా వెంటనే ఇలా అంది: 'ఇంకా నా కంటికి ఎదురుగానేవున్నావు తీయి ఇవన్నీతీసి ఇంట్లో తగలెయ్యి... మళ్ళీ నా కంటబడకు నీ ముఖం చూపించకు పో ఇక్కడనుంచి...'

సులేఖ లేచి పోతున్న ఏమోనని భయపడ్డాను. కాంతమ్మ కూడా అలానే అనుకున్నదేమో పోగు చేసినంతవరకు యాపిల్, ద్రాక్షతొక్కలు తీసి ఎడమచేతిలో పెట్టుకుని, కుడిచేతితో కోకో గ్లాసులు పట్టుకుంది. కదలబోయేసరికి, సులేఖ మళ్ళీ పిలిచి, 'పోయి ఆ చేతులు శుభ్రంగా కడుక్కుని ఇట్లా తగలడు, త్వరగా' అంది.

కాంతమ్మ బాత్‌రూమ్‌లోకి వెళ్ళి చేతులు కడుక్కొని, పమిటచెంగుతో తుడుచుకుంటూ వచ్చి, నిలబడింది.

'ఇదిగో మొద్దూ!'

కాంతమ్మ తలయెత్తలేదు.

'ఓ. మొద్దూ నిన్నేపిలిచేది ..'

ఈసారి కాంతమ్మ తలయెత్తింది.

'రోజూ నీకు చెప్పాలన్నమాట ..నీవు స్లిప్పర్లు...అని ప్రక్కకుతిరిగి కాలు అందించింది.

కాంతమ్మ క్రిందకూర్చుని స్లిప్పరు తొడిగింది.

'అమ్మాయ్, కాంతమ్మా! జాగ్రత్త! నీవి అసలే పనిచేసే చేతులు. కోమలమైన పాదాలకు గరగర తగిలి బాధ పుట్టిస్తాయేమో! 'నువ్వు చెప్పులే ముట్టుకో, జాగ్రత్త' అన్నాను నేను.

సులేఖ అందుకుని 'యీ మాత్రం కూడా తెలుస్తుంది మొద్దుకి. అబ్బ బండబారిన మొరటు శరీరం. పెకు ముఖాలు... చూస్తేనే చికాకు పుట్టుతుంది. ముట్టుకుంటే మరీకంపరం. ఒళ్ళు గగుర్పొడుస్తుందేమోకూడా.

కాంతమ్మ స్లిప్పర్లు తొడిగిన తర్వాత రెండు చేతుల్లోను పెట్టుకొని కిమ్మనకుండా నిలబడింది.

'ఇక చాలు నీ నిర్వాకం పోమ్మా కాంతమ్మా' అని విదిలించింది వాడతో సులేఖ ఏదోపెద్ద ఎడ్వంచర్ చేసిన హీరోయిన్‌లా...

కాంతమ్మ కిందకు వెళ్ళిపోయింది.

'వినోద్...' అంటు కనురెప్పలల్లార్చి, పెదవి కొరికి 'షేర్'...అని మెల్లగా అని తల దించింది సులేఖ.

'సరే...' అన్నాను చేసేదిలేక.

మళ్ళీ తలయెత్తి, స్వరాన్ని తగ్గించి, 'సాయంత్రం నాలుగుగంటలకు బుహారీకి' వస్తాను. అప్పటికే నీవు...అక్కడ 'నా కోసం' ..ఈ పదాన్ని నవ్వులో కలిపేసి... 'వెయిట్ చేయాలి' అంది.

ఈసారి 'ఊఁ' అనకు డానే తల ఊపాను

ఇద్దరం సోఫాలొంచి లేచి క్రిందకు దిగి వెళ్ళాము.

'ఏమ్మా! ఆర్టిస్టుగారికి నీ బొమ్మలు చూపించావా?' అని శ్రీ ధర్మారావుగారు ప్రశ్నించారు

'చూపించాను డాడీ ఇంకా బాగా ప్రాక్టీసు చేయాలని చెప్పారు. అందుకు పర్మిషన్సుకూడా ఇచ్చారు' ఇది కూతురు సమాధానం.

వెంటనే నే నిలా అన్నాను, "అవును డీ అమ్మాయిగారిచేయి చాలమంచిది. త్వరలోనే పైకి రావచ్చు.

'ఆఁ, ఏదోలెండి దాని వ్యాపకం' అని ముసలాయన నవ్వాడు.

నేను వెళ్ళివస్తానని చెప్పి ఇద్దరికి సమస్కరించాను

'ఆర్టిస్టుగారూ అప్పుడప్పుడు మా ఇంటికి వస్తూ వుండండి' అంది సులేఖ.

'అలాగేనండి' — అని అక్కడనుండి నిష్క్రమించాను.

....

నేను బుహారీకి వెళ్ళిన పావుగంటకు సులేఖ ప్రత్యక్షమైంది. ఇద్దరం పరస్పరం ఏకస్వరం విష్ చేసుకున్నాము. ఏదైనా తీసుకొని బయలుదేరుదామా అన్నది సులేఖ

'ఎందుకు లేద్దూ!' అని వద్దన్నటుగా అన్నాను.

'నో నో. జస్ట్ రిఫ్రెష్‌మెంట్...అంతే.'

ఏవో రెండు కేకులు, ఫ్రూట్‌సాలిడ్. కూల్‌డ్రింకులు సేవించి బయలుదేరాము.

కారు డ్రైవ్‌చేస్తున్నది నేను. ప్రక్కన కూర్చున్నది సులేఖ —మెలమెల్లగా మా కారు పోతోంది.

మా మాటల్లో కారు విచిత్రంగానే ఓ సందులోకి తిప్పాను.

'వినోద్ ఏ సందిదోవ?'

'షార్ట్‌కట్...'

'[illegible] కుళ్ళు...వినోద్...వాంతులవుతాయి తెలుసా. త్వరగా ఈ సందు దాటించు' అంటూ ప్రక్కకు చూసింది. ముక్కు మూసుకుని...'అబ్బబ్బ దుర్వాసన' ఏమిటిది ఊరా, నరకమా వీళ్ళు మనుషులా. ఆ కుక్కలా! నాకు భయం కూడా వేస్తోంది.

ఒక్కమాటకూ నేను తిరుగు సమాధానం చెప్పడంలేదు.

'వినోద్! నా గోడు వినిపించడంలేదూ...' అన్నది గాభరా పడుతున్నట్లు ..

'సులేఖా, ఏం, వీళ్ళు మనుషులు కానట్టుగా కనబడుతున్నారా?'

'బుద్ధివున్న వాడెవడూ వీళ్ళు మనుషులని అనడు.'

'ఏం, వీళ్ళకు మాత్రం రెండుకళ్ళు, రెండు చెవులు, ముక్కు, నోరు, కాళ్ళు, చేతులు, జుట్టు...మరేం కావాలి? మనిషికి వుండే అవయవాలన్నీ వున్నాయికదా?'

'ఏమో బాబు, నా కలా అనిపిస్తోంది వీళ్ళది నూతనసృష్టిగా కనిపిస్తోంది. చూడు వినోద్ వీళ్ళు కట్టుకున్నవి. అసలు గుడ్డలేనా అని అహా. ఈ కాలువలు, ఈ రోడ్డు ఈ చింకిచాపలు నా జన్మలో చూడలేదు. ఇటువంటి వీధిని ఆ చాపలు రోడ్డుమీదనే పరచుకుని హాయిగా పడుకున్నారుగా. ఇలా సులేఖ వ్యాఖ్యానిస్తుండగా పిల్లలమూకవచ్చిందికారుకు అడ్డంపడింది. విధిలేక కారును ఆపవలసి వచ్చింది.

కారు ఆగడం తరువాయి పిల్లలగుంపు రెండువైపులనుంచి వచ్చి నయాపైసా ... నయా పైసా...అని కేకలు మొదలుపెట్టారు. సులేఖ మూర్ఛపోతుందేమోనని భయపడ్డాను. ఈ గోల వినలేక చెవులు గట్టిగా మూసుకుంది. నావైపు [illegible] చూస్తోంది.

చిరునవ్వు చూపుతూ అన్నాను.

'లాభంలేదు సులేఖా వీళ్ళకు ఏదైనా ఇవ్వందే వదిలేలా కదలరు' అని.

సులేఖ వెంటనే అంది. 'నయాపైసలు నాదగ్గర ఎక్కడున్నాయి. లేవు అని...

ఇక అప్పుడు ఏం చేయాలి. పెద్ద సమస్య వచ్చి పడింది. తప్పించుకుపోదామన్నా చోటు లేదు. పోనివ్వడు కూడా నా దగ్గరున్న చిల్లరడబ్బులన్నీ గుప్పెట్లోకి తీసుకుని దూరంగా విసిరేశాను. వాటిలో కొన్ని ప్రక్కనున్న కాలువలో ఎగిరి పడ్డాయి. పిల్లలమూక ఆడబ్బులు పడిన వైపుకు పరుగెత్తింది కొందరు పిల్లలు కాలువలోకి దూకారు. ఒళ్ళంతా బురదమయమైంది. అందులో ఈదుతున్నట్లుగా చేతులతో వెదుకుతున్నారు పాపం చిల్లర డబ్బులకోసం. ఒకడికి కాబోలు దొరికిందో కాసు. వాడు గట్టునెక్కి పరమానందభరితుడై చిందులు తొక్కుతున్నాడు. రోడ్డుండా బురద చిమ్ముతుంటోంది బురదలో మునిగితేలిన మరో కుర్రాడు కోపంతోవచ్చి. వాడిమీద కలియబడ్డాడు. వాళ్ళు కొట్టుకుంటుంటే ఎవరు పెడదీయకుండా చుట్టూ జేరి నవ్వులతో కేరింతలు కొడుతున్నారు. వాళ్ళ దెబ్బలాట ముగిసిన తర్వాత, ఆ పోటీలో నెగిన వాడు ముక్కు మీద రక్తం తుడుచుకుంటూ 'హేయ్...' అని వెర్రి సంతోషంతో కేకలువేస్తున్నాడు. ఓడిపోయినవాడు మోకాటి పుండునుంచి కారుతున్న రసి, రక్తం తుడుచుకుంటూ నానా బూతుమాటలతో వెళ్ళిపోయాడు.

ఈ హడావుడి అంతా చూస్తూ ఓ ముసలమ్మ [illegible] నడకతో వచ్చి, 'నయాపైసా' అన్నది కాబోలు ఆమాట వినబడలేదు గాని బోసినోటి విన్యాసం మాత్రం అలాగే వుంది.

ఆ అవ్వచంకలో మనుమడున్నాడు. సులేఖ వాళ్ళిద్దరి రూపాలను చూసి దడుసుకున్నది కాబోలు ముఖాన్ని చేతుల్లో దాచుకుంది. నేను, తదేకంగా ఆ అవ్వవంక చూశాను. ముగ్గుబుట్టలా జుట్టు చీకిన తాటిటెంకలా వుంది. ముఖంలో ముడుతలు వయసు చెబుతున్నై. చూపులు అనుభవాన్ని సూచిస్తున్నాయి. జీవంలేని గాజు కళ్ళతో, ముడుతలుపడి క్రిందికి వాలిపోతున్న కనురెప్పల చాటునుంచి ప్రయత్నపూర్వకంగా చూస్తూ ... 'ఇదే జీవితమంటే' అని హేళన చేస్తున్నట్టుగా వుంది అవ్వ. చంకలో వున్న పాపడు చీమిడి ...... అవ్వ కళ్ళ పుసుల రుచికోసం ఈగలు దోగాడుతున్నాయి. అందులో కొన్నింటిని తన బోసినోటిలోకి పోకుండా, నయాపైసకోసం చాచిన చేతిని వెనక్కి తీయలేక, ఈగలను తోలలేక అవ్వ నానాయాతన పడుతోంది. పాపడు కేరింతలు కొడుతూ తన బుల్లి చేతిని అవ్వబోసి నోటికేసి కొడుతున్నాడు.

పాంటు జేబులోవున్న రూపాయి నోటును తీసి అవ్వచేతిలో పెట్టాను ప్రక్కచూస్తే సులేఖముఖం ఇంకా చేతుల్లో దాచుకునేవుంది. చేరుమాలుతో వెలికి వస్తున్న గుడ్ల నీరు అద్దుకున్నాను.

ఇంతలో కుర్రాళ్ళగుంపు ఓచోటచేరి కేరింతలు కొడుతోంది. అవైపు చూశాను. ఎవరో పిచ్చివాడు బహుశః ఆర్టిస్టు కాబోలు బొగ్గుతో గోడమీద గాంధీజీ బొమ్మ వేస్తున్నాడు.

ఆ బొమ్మను చూస్తూ కారు స్టార్టు చేశాను. కారుకదలడం చూసి సులేఖ తలయెత్తింది.

'హమ్మయ్య?...వినోద్...ఈ వేళ నా ఒళ్ళు చేశావు...అని మళ్ళీ నాలుక కరచుకొని...'ఛో వినోద్, నీతో ఇకరాను ఇలా అయితే...'అని మారాంచేసినట్టుగా ముఖం పెట్టింది.

కారు సాగిపోతోంది...

'వినోద్! ఏమిటి వీళ్ళు కిందకూర్చున్నారు?'

'ఏమీలేదు, బ్రతుకుతెరువు... కావాలా భోజనం...'

'భోజనమా! ఎక్కడ, ఏదీ'...

'ఇవన్నీ చిన్న చిన్న హోటళ్ళు సులేఖా. పప్పు, సాంబారు. ఇంకేం కావాలి.

అన్నీ కలిసి పావలా, తిందామా?

'ఏంటి నువ్వు చెప్పేది!' ఆశ్చర్యంగా అన్నది.

'నేను చెబుతున్నది కట్టుకథకాదు. నిజమే అదుగో నీవేచూడు'—అంటూ ఓ హోటల్‌ను వేలుతో చూపించాను.

ఆ సందులో పదిగజాల కొకటి చొప్పున ఫుట్‌పాత్ మీల్స్ హోటళ్ళు అప్పుడే తెరచారు.

హోటల్ యజమానురాలు, కాస్త బారజాపి కుండలో అన్నాన్ని కర్రతో కలదిప్పుతోంది. ప్రక్కనేవున్న మరో పొయ్యిలో చేపలు కాలుస్తోంది. మరో పొయ్యిమీదవున్న కుండలో సాంబారు కళపెళ కాగుతోంది. మూడు పొయ్యిలు చుట్టూ వంచినరేకును నిలబెట్టి, ఎదురుగా కర్రపుల్లలు పోగు పెట్టింది. నిర్లక్ష్యంగా వదిలేసిన రొమ్మునుంచి పసిపాప, పాలను చేపుకొంది. ఆ రోడ్డుమీదనే చింకి చాపలు, గుడ్డపేలికలు, గోనెసంచాలు పరుచుకుని ఎవరో సినిమా పాటలే గాబోలు పెద్దగా అరుస్తూ పాడుకుంటున్నారు.

కార్చిన తుమ్మ మొదలు నిటారుగా నిలబడి నడచివస్తున్నట్లుగా ఎవరో మనుషుల ఆకారంలోవున్న వాళ్ళు ఇద్దరువచ్చి ఆ ఫుట్‌పాత్ మీల్స్‌హోటల్‌ముందు కూర్చున్నారు. చేతుల్లో ఆకులు పెట్టుకుని వేడి వేడి సాదం సాంబారు తింటూ. ఆయాసం, అలసట,

(మిగతా 6వ పేజీలో)

బస్తీకి



— సి. యస్. ప్రభాకరరెడ్డి.

అదే గీతి

— సానికొమ్ము కృష్ణారెడ్డి

నడిరోడ్డు మీద
జారి
పడి
పగిలిన అద్దం
చెల్లా చెదరైన ముక్కల్లో
చిరిగి ముక్కలై కనిపిస్తుంది ఆకాశం

అపుడుగురుస్తారెందుకు
అతకవలసింది అద్దాన్నికాని
ఆకాశాన్ని కాదు —

అదే విధంగా
ఏకీకరించవలసిందీ
శకలాలై పోయిన వ్యవస్థనే కాని
వర్గాలై
విడివడినట్లు కనిపించే జనాన్నికాదు—

ముక్కలు ముక్కలుగా తెగిన
పుష్పమాల
దారాలు కలిపి ముడివేస్తే
దండగా తిరిగి మూర్తీభవించదా!

మంచుగా
ఆవిరిగా
నీరుగా భిన్నమైయున్న నీరాన్ని
సముచిత వాతావరణం కల్పించి
సలిలంగా మార్చగా లేమా!

అన్ని రాగాలనూ స్వనించ గల
ఒకే వీణను సృజించిన వాళ్ళం
అన్ని రంగుల జనావళిలో
రక్తపు ఎర్రదనాన్నే గమనించిన వాళ్ళం
ఇప్పుడిక
అంతరాలకు
లిమిటేషన్ తెప్పించగలం
ఎలాగనిన
మనం మనం
పరస్పరం
స్నేహించగలం
నవ్వించగలం

అందుకనే
ఇంక మనం
దీపాన్నీ
విద్యుద్దీపాన్నీ
మణిదీపాన్నీ
బ్రతుకు పంచలో
వెలుగును నింపడానికే వాడుకుందాం

అణు ఆయుధం అంటే
అవనీ చేలాంచలాన ముడుచుకున్న
అగ్నికణం
అది జగతికి 'రాచవ్రణం' —
ఆయుధాలు కాదు కావాల్సింది
అమృతం
అపరంజి పాత్రల్లోని
హాలాహలం కాదు ఆసవం,
మట్టి చిప్పల్లో
ఆకు దొన్నెల్లో
నింపుకొని కూడా త్రాగగల
జీవనానందం – పానీయం!
ఎవరి గృహ ప్రాంగణంలోనే
వాళ్ళం ఉండి
హరిదనష్టంకారం విందాం

ఎవరం మోసుకుంటున్న గొడుగు
యిస్తున్న నీడను
వాళ్ళం వాడుకొనే సావకాశం కోసం
హక్కుల్ని స్థిరపరచుకుందాం

అద్దంలో అనేక రంగులు
ఒకే కాలంలో ప్రతిబింబించ గలిగినట్లు
అన్ని దేశాల వాళ్ళం
ఐక్యంగా
ఒకే గీతి –
శాంతి గీతి పాడుకుందాం
అదే గీతి – విశ్వానికి శాంతి గీతి
అదే గీతి –

మహిత మానవతా
పునీత జ్యోతి
అదే గీతి –
ఐక్యంగా పాడుకుందాం.

గ్రంథ సమీక్ష

నాటికలు

సాహిత్య అకాడమీ ప్రచురణ
సంకలనం – శ్రీ ముద్దుకృష్ణ
వెల. మూడు రూపాయలు
యం. శేషాచలం కంపెనీ. మద్రాసు,

సుప్రసిద్ధులైన తెలుగు రచయితల పది నాటికలు ఈ సంపుటిలో ఉన్నాయి. ఈనాటికలన్నీ ఇంతకు ముందే ఆంధ్ర పాఠకులకు పరిచితమైనవి. ప్రాంతీయభాషలలోని ఉత్తమ రచనలను ఇతరభాషలలోకి తర్జుమాచేయించే పథకంక్రింద ఈపది నాటికల సంపుటిని సాహిత్య అకాడమీవారు తెలుగులో ప్రచురించారు.

శ్రీ పి. వి. రాజమన్నార్ గారి ఏమిమగవాళ్ళు, చలంగారి సంకెళలు, దీక్షితులుగారి శర్మిష్ఠ ఒక కోవకి చెందినవి. ఇందులో మొదటి రెండు సాంఘికాలు. మూడోది పౌరాణికం. [illegible] కామప్రవృత్తి. స్త్రీలపట్ల అపనమ్మకం, అసూయాగ్రస్తులైన పురుషుల చిత్రీకరణ. స్త్రీల ఉదాత్తత ఈ నాటికలలో సామాన్య వస్తువు.

ముద్దుకృష్ణగారి అనార్కలీ, మొగలాయి చక్రవర్తుల రాజవంశ గౌరవానికి బలియైన దీన చరిత్ర. ఇందులో అక్బరు, జహంగీర్, అనార్కలీల పాత్రల పోషణ అత్యుత్తమంగా ఉంది.

నార్ల వెంకటేశ్వరరావుగారు రచించిన ప్రారబ్ధం, మూఢాచారాలపై నిశిత విమర్శ కూతురు ప్రాణం పోతున్నా పట్టించుకోక ప్రారబ్ధం అంటూ కాలం గడిపే పాత కాలపు ఛాందసులపై బాణప్రయోగం.

విశ్వనాథ కవిరాజుగారి నాటిక హాస్య ప్రహసనం. హాస్యం అడుగునా, భగ్నప్రేమ విషాదంకూడా ఇమిడి ఉండటంతో నాటికకు గురుత్వం హెచ్చింది.

రమణారెడ్డి, వేణుగారల రాజీవం సాంఘిక దురాచారాలకు పురుషుల అకృత్యాలకు బలైన ఒక 'పతిత' విషాదగాధను చిత్రిస్తుంది. ఇందులో మిగతా పాత్రలంతా మాట్లాడుతారు రాజీ నోటమాటరాదు. కేవలం మూకాభినయం మాత్రమే. నాటికా రచనలో ఇదొక కొత్త ప్రక్రియ. సమాజం దౌష్ట్యానికి గురై నోటమాట పలికే స్థితి కూడా లేని దయనీయమైన పాత్ర రాజీ.

ఇక మిగతా మూడు నాటికలలోనూ. కథావస్తువు వేరు, పేదరికం, దొంగ వ్యాపారస్తులు, ధనికవర్గాలుసాగించేమోసం, కాపట్యం, మనుషులు మారినా, మారని నిరంకుశత్వం ఈనాటికలలో కథావస్తువులు.

కొప్పరపు సుబ్బారావుగారి అగ్నిమురా, ఆత్రేయ రచించిన ఎవరుదొంగ, [illegible] వ్రాసిన "దేవునిఎదుట" ఈమూడు ఈ తరహావి.

ఇట్టి ఉత్తమనాటికలను వీరి ఇతర భాషల వారికి కూడా పరిచయం చేస్తున్న సాహిత్య అకాడమీ కృషి ప్రశంసనీయం.

—బలరామమూర్తి.

* * *

రాధాగోపాలం

(కథలు)
వెల: రు. 2-50
రచయిత: శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ
నవోదయ పబ్లిషర్సు–విజయవాడ-2

"రెండంగుళాల వెడల్పు గల నల్లటి అంచుతో కూడిన తెల్లటి రవిక తొడిగి, జడలో తెల్లటి పూలు తురుముకొని, కళ్ళకు కాటుక పెట్టుకొని, నుదుట ఎర్రని బొట్టు పెట్టుకొని, బుగ్గలకు ఎర్రని కాంతులు తెచ్చుకొని పొగరుబోతు ముక్కుకి వినయం నేర్పి పెదిమలు బిగించి చిరునవ్వు నడుపుచేస్తున్న ముఖద్యుతులకు కొంచెం సిగ్గురంగు కలిపి" సాక్షాత్కరించే ఒకానొక ఇరవైయేళ్ళ రాధమ్మ, ఆ రాధమ్మను జీవిత భాగస్వామినిగా చేసుకొన్న ఒకానొక గోపాలం. ఉభయులు గురించిన ముచ్చటైన [illegible] సాంసారిక శృంగార కథల సంపుటి రాధా గోపాలం.

శ్రీ మునిమాణిక్యంవారి "కాంతం కథలు" ఆధునిక తెలుగు కథాసాహిత్యంలో గృహస్థ శృంగారానికి వేసిన గట్టి పునాదులమీద మళ్ళీ ఇన్నాళ్ళకు "రాధాగోపాలం" దాంపత్య జీవితంలోని మధురిమలనుముగ్ధ ప్రణయాలను చదువరులకు చవిచూపిస్తుంది

'పరకీయ' శృంగారం, "పబ్లిక్' శృంగారం

(మిగతా 4వ పేజీలో)

ఫాన్ డీలర్లు కావలెను
పేరొందిన
గణేశ్
డిలైట్ ఫానులు
మద్రాసు, కేరళ, మైసూరు, ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి వున్న అన్ని పట్టణములలోను గ్రామాలలోను, తాలూకాలలోను, అమ్మడానికి మేము డీలర్లను నియమించదలచినాము. అంచరు ఎలెక్ట్రికల్ డీలర్లు, రేడియో డీలర్లు, కుటు మెషిన్ డీలర్లు. డీలర్‌షిప్‌కు వ్రాయవచ్చును.
గణేశ్ ఫ్లోర్ మిల్సు కంపెనీ లిమిటెడ్
నం. 2. తంబుచెట్టి వీధి,
మద్రాసు - 1, (ఫోన్: 21630)
JWT GFM 3701



హైకోర్టు
సిగరెట్లు
నిరుపమాన నాణ్యం
తయారు చేయువారు
ది వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ లిమిటెడ్
హైదరాబాదు (ఆంధ్ర ప్రదేశ్)

"దేవత"లో రామారావు

ఆగస్టులో 'క్లియోపాత్ర'

జోసెఫ్ ఎల్. మాన్‌కీవిక్జ్ దర్శకత్వాన వాల్టర్ వాంజెర్ నిర్మించిన వర్ణచిత్రం 'క్లియోపాత్ర' ఆగస్టు మొదటివారంలో విజయవాడ నవరంగ్ థియేటర్‌లో విడుదల అవుతున్నది.

"క్లియోపాత్రా" చిత్రాన్ని నిర్మించడానికి నాలుగు కోట్ల డాలర్లు (సుమారు 19 కోట్ల రూపాయలు) వ్యయమైంది. చిత్రం షూటింగుకోసం రోమ్ నగరానికి 45 మైళ్ళ దూరంలో మరొక అలెగ్జాండ్రియా నగరాన్నే నిర్మించారు. అనాడు క్లియోపాత్రా విహరించిన ప్రత్యేక నౌకను, క్లియోపాత్రా-ఆక్టేవియన్ సేనల మధ్య జరిగిన సముద్ర పోరాటంలో వుపయోగించినట్టి పెక్కు ఈజిప్టియన్ నావలను చిత్రంకోసం ప్రత్యేకంగా తయారు చేశారు.

క్లియోపాత్రా భూమికను ధరించిన ఎలిజబెత్ టేలర్ కోసం 30 విగులను వివిధ రూపాలలో రూపొందించిన ఈ చిత్రంలో జూలియస్ సీజర్ పాత్రను రెక్స్ హారిసన్, ఆంటోనియో పాత్రను రిచర్డ్ బర్టన్‌లు ధరించారు. అత్యుత్తమ నటనను ప్రదర్శించినందుకుగాను రెక్స్ హారిసన్‌కు ఆస్కార్ అవార్డు లభించింది.

మంచి కాస్ట్యూమ్ డిజైనింగ్‌కూ, కలర్ ఫోటోగ్రఫీకీ, స్పెషల్ ఎఫెక్ట్సుకూ, ఆర్ట్ డైరక్షన్‌కూ, ఈ చిత్రానికి నాల్గు ఆస్కార్ అవార్డులు లభించాయి.

"రాజద్రోహి"లో సావిత్రి

'మోహినీ భస్మాసుర' షూటింగ్ ప్రారంభం

శ్రీ ఎస్. వి. రంగారావు భస్మాసురుడుగా నటిస్తున్న "మోహినీ భస్మాసుర" చిత్రానికి జూలై 21న షూటింగ్ ప్రారంభమైంది. నెలాఖరువరకు సాగుతుంది. ఇది వరకు ఒక పాట రికార్డింగుతో జెమినీ స్టూడియోలో దీనికి లాంఛనంగా నిర్మాణం మొదలయింది.

ఇందులో భస్మాసురుని భార్యగా అనూరాధ, పార్వతిగా జయశ్రీ (తేనె మనసులులోని శక్తి) లక్ష్మిగా కల్యాణి నటిస్తారు.

ఇంకా రామకృష్ణ, సత్యనారాయణ, సుజాత, రఘురామయ్య, ధూళిపాళ మున్నగువారు కూడ వున్నారు. రెండవ ముఖ్య పాత్ర మోహినిగా బి. సరోజాదేవి నటించవచ్చునని తెలుస్తున్నది. పాటలు: గబ్బిట వెంకట్రావు; పర్యవేక్షణ: తాపీ ధర్మారావు; సంగీతం: ఎస్. రాజేశ్వరరావు.

జెమినీ స్టూడియోలో బి. వి. ఎస్. వారి "మోహినీ భస్మాసుర" రికార్డింగుకు ప్రారంభోత్సవం జరిగినప్పటి దృశ్యం. దర్శక నిర్మాత శ్రీ సుబ్బారావు, ముఖ్య పాత్రధారి శ్రీ రంగారావు, [illegible] సంగీతదర్శకుడు శ్రీ సాలూరు రాజేశ్వరరావు.

సినిమా

కార్లోవీ చలన చిత్రోత్సవాలకు వెళ్లుతున్న "కీలుబొమ్మలు"

కార్లోవీ (ఐర్లండ్) లో జరిగే పదవ అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు, హైదరాబాద్ మూవీస్ తయారుచేసిన 'కీలుబొమ్మలు' తెలుగు చిత్రాన్ని, ఫిలిమ్స్ విభాగం తయారుచేసిన "ఎపానిల్ ఆఫ్ ది ఇండియన్" "ఎరోస్ ఇండియా" అన్న డాక్యుమెంటరీ చిత్రాలనూ పంపుతారు. ఇతర దేశాల చిత్రాలతో ఇవి పోటీ చేస్తాయి. సెప్టెంబరు 12 నుంచి 19 వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయి.

స్విట్జర్లాండులో చలన చిత్రోత్సవాలు

లొకార్నోలో జరిగే చలన చిత్రోత్సవాలకు భారతదేశం తరఫున "ఉన్నయ్ పోల్ ఒరువన్" అన్న తమిళ చిత్రాన్ని పంపవచ్చును. 1964 ఉత్తమ కథా చిత్రాలలో మూడోదిగా ఈ చిత్రానికి ప్రశంసా పత్రం లభించింది. ఈ ఉత్సవాలకు పంపటానికి "ఆరోహి" అన్న బెంగాలీ చిత్రాన్ని గూడా ఎన్నిక చేశారు. నిర్మాత శ్రీ అసి. పాల్. శ్రీ విలాస్‌రామ్ వాణిజ్య వ్యవహారాలను చూచే శ్రీ పరిమళ్ సర్కార్ వీరితో కూడిన ప్రతినిధి వర్గం ఒకటి ఈ ఉత్సవాలకు హాజరవుతుంది. స్విట్జర్లాండులో లొకార్నోలో ఈ ఉత్సవాలు జూలై 21 నుంచి ఆగస్టు 1 వరకు జరుగుతాయి.

శ్రీ ఆర్. పి. మిశ్రా తయారుచేసిన "సప్నా ఔర్ సచ్" అన్న చిత్రాన్ని, కామన్వెల్తు చిత్రకళోత్సవాలకు పంపుతారు. ఉత్సవాలు సెప్టెంబరు 18 నుంచి అక్టోబరు 2 వరకు జరుగుతాయి.

"మనుషులు - మమతలు"లో నూతన నాయకి జయలలిత

జయ లలిత నాయికగా 'ఆమె ఎవరు?'

హిందీ చిత్రం "వో కౌన్ థీ" (ఆమె ఎవరు) ని ఇప్పుడు దర్శక నిర్మాత శ్రీ పి. ఎస్. వీరప్ప తమిళంలోను, తెలుగులోను నిర్మిస్తున్నారు. జయలలిత, ఈ రెండు చిత్రాలలోనూ నాయికగా నటిస్తుంది. తెలుగులో నాయకుడు జగ్గయ్య. ఈ చిత్రం (తెలుగు)లో యింకా నాగభూషణం, రాజబాబు, మాలతి నటిస్తున్నారు. రచన: శ్రీ బొల్లిముంత శివరామకృష్ణ; పాటలు: దాశరథి.

దీనికి సరిగ్గా ఏమని పేరు పెట్టుతారో యింకా తెలియదు.

"హమ్ సబ్ ఉస్తాద్ హైఁ" చిత్రంలో అమిత

కిశోర్‌కుమార్, అమిత్, షేక్ ముఖ్తార్, దారాసింగ్ మున్నగువారు నటించిన 'హమ్ సబ్ ఉస్తాద్ హైఁ'ను ఆంధ్రలో భారత్ పిక్చర్స్ వారు ఆగస్టులో విడుదల చేయనున్నారు.

'ఆకాశరామన్న' నిర్మించినగౌరీ ప్రొడక్షన్స్ వారు త్వరలో "శ్రీమతి కల్యాణం" అనే పౌరాణిక చిత్రాన్ని నిర్మించనున్నారు. ఇందులో "ఆకాశరామన్న"లోని నటీనటులు అందరూ నటిస్తారని తెలుస్తోంది.

'కీలుబొమ్మలు' లో జమున

శ్రీధర్ దర్శకత్వంలో 'కుంటి పిల్ల'

ప్రముఖ దర్శకుడు శ్రీ పి. శ్రీధర్ లైట్‌హౌస్ అనే సంస్థను స్థాపించి 'కుంటి పిల్ల' అనే చిత్రం నిర్మించడానికి సన్నాహాలు చేస్తున్నారు. పోలీసు సిబ్బంది ప్రజలకు చేస్తున్న సేవ ఇతివృత్తంగాగల ఈ చిత్రాన్ని మూడు మాసాలలో పూర్తిచేయాలని శ్రీధర్ సంకల్పం. ఇందులో యస్. వి. రంగారావు, ఎన్. టి. రామారావు వుంటారు. మరికొందరు కొత్త తారలనుకూడా ప్రవేశ పెట్టాలని నిర్మాత నిశ్చయించినట్లు తెలుస్తోంది.

సూర్యా ఆర్ట్సు సాంఘిక చిత్రం

శ్రీ ఆర్. నాగేశ్వరరావు, లక్ష్మణ్ నిర్మాతలుగా సూర్యా ఆర్ట్ పిక్చర్స్ సంస్థ అన్న పేరుతో, బాలయ్య, సత్యనారాయణ, పేకేటి, జానకి, వాసంతి, జయంతి మొ॥ వారితో ఒక సాంఘిక చిత్రం నిర్మించనున్నారు. రంగస్థలం మీద అనుభవంగల శ్రీ వి. ఎస్. రామచంద్రరావు అనే నూతన నటుడు ఒక ముఖ్య పాత్రను పోషించబోతున్నారు.

ఆగస్టులో 'పీలునామా'

ఆలయావారి అపరాధ పరిశోధక చిత్రం 'పీలునామా' ఆగస్టు ఆఖరులో విడుదలకావచ్చునని తెలుస్తున్నది. ఇందులో జగ్గయ్య, కృష్ణకుమారి, ప్రభాకర రెడ్డి, గీతాంజలి, పద్మనాభం, చదలవాడ మున్నగువారు నటీనటులు. రచన: తెనిశెట్టి; సంగీతం: అశ్వత్థామ; దర్శకుడు: పి. హేమాంబరధరరావు.

'భారత - సోవియట్ దేశాల మధ్య చలన చిత్రాల మార్పిడికి మంచి అవకాశాలున్నాయి'

'నొవొస్తి' విలేకరితో రాజకపూర్ గోష్ఠి

ఇటీవల మాస్కోలో జరిగిన 4 వ అంతర్జాతీయ చలన చిత్రోత్సవానికి ప్రఖ్యాత భారతీయ నటులు, దర్శకులు, నిర్మాత అయిన రాజకపూర్ తీర్పుసంఘ సభ్యులలో ఒకరుగా వున్నారు. ఆయనతో నోవోస్తీ వార్తా సంస్థ విలేకరి జరిపిన ఇంటర్వ్యూ వివరాలను యీ దిగువ ఇస్తున్నాం.)

ప్రశ్న: మాస్కో చలన చిత్రోత్సవం గురించి మీ అభిప్రాయం ఏమిటి?

జ: ఈ చలన చిత్రోత్సవంలో ఒక

"అధిరాత్ కేబాద్" లో రాగిణి

అద్భుతమైన ప్రజానరశి వుంది. వివిధ దేశాల నుంచి ప్రతినిధులుగా వచ్చిన చలనచిత్ర నిర్మాతలు, సాంకేతిక నిపుణులు, కళాకారులు రచయితలు తమ తమ చిత్రాలను ప్రదర్శనకు తీసుకువచ్చారు. వారంతా కూడ ఇక్కడ ఒక సృజనాత్మకమైన స్నేహ వాతావరణంలోనూ, అవగాహనతోనూ సమావేశమయారు. ఒకరిని గురించి ఒకరు మరింత ఎక్కువగా తెలుసుకోడానికీ, చలనచిత్రకళలో ఒకరి అనుభవాలను ఒకరికి తెలియజేసుకోడానికి ప్రయత్నించుతున్నారు.

నామట్టుకు నేను క్రెమ్లిన్ భవనంలో సభాభవనాన్ని చూసి ఆశ్చర్యపడ్డాను. పోటీకి వచ్చిన చిత్రాలు అక్కడే ప్రదర్శింపబడుతున్నాయి. బహుశా అది ప్రపంచంలోవున్న థియేటర్లు అన్నింటిలోకి పెద్దదనుకుంటాను. కనీసం నేను చూచిన వాటన్నిటిలోకి పెద్దది. ఆ హాలులో ఆరువేలమంది కూర్చోవచ్చు. ప్రదర్శనకోసం చిత్రాలను తీసుకు వచ్చినవారు, ఒక్కొక్క పడవకు 6 వేలమంది ప్రేక్షకులు తమ చిత్రాన్ని చూస్తూ వుంటే ఎలాంటి అనుభూతి కలుగుతుందో ఊహించవచ్చును.

ఈ చిత్రోత్సవంలో నాకు బాగా నచ్చిన ఇతర విషయాలలో ఒకటి యీ చిత్రోత్సవపు ఆశయం. "సినిమా కళలో మానవత; వివిధ దేశాల ప్రజలమధ్య మైత్రి" ఇవే దాని ఆదర్శాలు, నిజంగా ఇదొక మహత్తర ఆశయం. ఇదివరకు ఇక్కడ ప్రదర్శింపబడిన చిత్రాలూ; ఇక్కడికు వచ్చిన ప్రతినిధులూ ఆ మహత్తర ఆశయం కోసమే పనిచేస్తున్నారు.

ప్రశ్న: మన రెండు దేశాలమధ్య చలన చిత్రాల మార్పిడికున్న అవకాశాలపై మీ అభిప్రాయం ఏమిటి?

జవాబు: నాకు ఫిలిం డిస్ట్రిబ్యూషన్‌ను గురించి ఎక్కువ తెలియదు. నేను ప్రధానంగా [illegible] నిర్మాతను. అయినా [illegible] [illegible] [illegible] [illegible] [illegible] "మానవుని భవిష్యత్తు", "సైనికుని గీతం", "కొంగలు ఎగురుతున్నాయి" మొదలైన చిత్రాలు ఎంతో బాగున్నాయి. చలన చిత్రకళలో ఇప్పుడు సోవియట్ దేశం అద్భుతంగా పురోగమిస్తుంది. ఇతర విదేశీ చిత్రాలలాగనే సోవియట్ చిత్రాలు కూడా మా దేశంలో విరివిగా ఎందుకు ప్రదర్శించబడకూడదో నాకు తెలియడం లేదు. వాటిని ఇంగ్లీషులోకి గాని హిందీలోకి గాని డబ్‌చేసి ప్రదర్శించవచ్చు.

ప్రశ్న: భారతీయ సినీ ప్రేక్షకులకు ఎలాంటి సోవియట్ చిత్రాలు నచ్చుతాయని మీ రనుకుంటారు?

జవాబు: ఇది కొంచెం చిక్కైన ప్రశ్నే. అయినప్పటికీ ఎక్కువ వుద్వేగాన్నికలిగించేవి, సెంటిమెంటల్‌గా వుండేవి, భారతీయులకునచ్చుతాయి. "యుద్ధమూ - శాంతి" లాంటి చిత్రాలంటే గూడా పెద్ద ఆకర్షణ ఎప్పుడూ వుంటుం దనుకొండి. "సైనికుని తండ్రి" అనే సోవియట్ చిత్రాన్ని నేను ఇటీవలే చూశాను. అది చాలా సెంటిమెంటల్ చిత్రం. ఇది మా దేశస్థులకు బాగా నచ్చుతుందని నా నమ్మకం.

ప్రశ్న: ప్రస్తుతం మీరు ఏ చిత్రాన్ని నిర్మిస్తున్నారు?

జవాబు: ఇటీవలే "సంగమ్" అనే చిత్రాన్ని విడుదలచేశాను. దాని తరువాత "జోకర్" అనే చిత్రాన్ని నిర్మించాలనుకుంటున్నాను. అది ఒక హాస్యగాని జీవిత చరిత్ర. బాల్యదశనుంచి, వృద్ధాప్యం వచ్చేవరకు అతని జీవితంలోవచ్చే ఒడుదుడుకులను చిత్రించాలనుకుంటున్నాను. తాను కన్నీరు కారుస్తూవున్నా అందరి ముఖాలలోను చిరునవ్వులను సృష్టించే ఒక మానవుని జీవిత చరిత్ర అది. ఆ చిత్రంలో మానవతకున్న వ్యక్తులను చూపించాలనుకుంటున్నాను.

'శ్రీకృష్ణ తులాభారము'

శ్రీ సురేష్ పిక్చర్స్‌వారు "శ్రీకృష్ణ తులాభారము"ను ఆగస్టులో శ్రీ చాణక్య దర్శకత్వంలో ప్రారంభించబోతున్నారు. ఇందులో ఎన్. టి. రామారావు, ఎస్. వి. రంగారావు, జమున, అంజలీదేవి ముఖ్యపాత్రలను నిర్వహించనున్నారు. రచన: సముద్రాల; సంగీతం: పెండ్యాల; కళ: రాజేంద్రకుమార్. ఈ చిత్రాన్ని రంగులలో నిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నారు.

మోహన్ మూవీస్

మోహన్ మూవీస్ అనే నూతన సంస్థ జగ్గయ్య, రంగారావు, కృష్ణకుమారి, జి. వరలక్ష్మి, ఎస్. విజయలక్ష్మి మున్నగువారితో కలిసి ఒక చిత్రాన్ని నిర్మించనున్నారు. దర్శకులు: గౌరీశంకర్, రచన: అనిసెట్టి. సంగీతం: వేలూరి కృష్ణమూర్తి. కెమెరా: నిమయ్‌ఘోష్, నిర్మాత: శ్రీ స. వి. రెడ్డి.

"వీరాభిమన్యు"లో రావణా

"అల్బేలా మస్తానా"లో కిశోర్ కుమార్

హిందీ చిత్ర వార్తలు

మీనాకుమారి, ధర్మేంద్ర నాయికా నాయకులుగా నటిస్తున్న రాల్షిన్ ప్రొడక్షన్స్‌వారి "ఫూల్ ఔర్ పత్థర్" పూర్తి కావచ్చింది. ఇందులో ఇంకా శశికళ, మన్‌మోహన్ కృష్ణ, మదన్‌పురి, సుందర్, రాల్షిన్‌లు వున్నారు.

* * *

ఆశాపరేఖ్, ధర్మేంద్ర నాయికా నాయకులుగా ఫిల్మ్‌యుగ్‌వారు ఈస్ట్‌మన్ కలర్‌లో మరో చిత్రాన్ని నిర్మించే సన్నాహంలో వున్నారు. అప్పుడే షూటింగ్‌కూడా ప్రారంభమైన ఈ చిత్రంలో యి.కా రాజ్‌మెహ్రా, రాజేంద్రనాథ్, సవితాఛటర్జీ, దులారీ, లీలా మిశ్రా, చంద్రిమా, సులోచన, బలరాజ్ సహానీ, సోమ (నాలతార) వున్నారు. దర్శకుడు శ్రీ రఘునాథ్ జలానీ.

* * *

కబీర్ అమృత్‌సరీ రచించిన ప్రేమగాథ ఆధారంగా దాన్ ఫిలింస్‌వారు, శర్మిలాటాగూర్ ధర్మేంద్ర నాయికీ నాయకులుగా "చిల్మన్" అను శృంగారగాథను చిత్రిస్తున్నారు. గత జూన్ నెలలో దీని షూటింగ్ మొదలయింది. సంభాషణలు: షరద్ శైలాది; సంగీతం: లక్ష్మీకాంత్, ప్యారేలాల్; దర్శకత్వం: దులాల్ గుహా.

* * *

దర్శకుడు ఎం. సాదిక్ దర్శకత్వాన ఈస్ట్‌మన్ కలర్‌లో తయారౌతూన్న మరొక ముస్లిం ప్రణయగాథ "బహూబేగం"కు ఇటీవల ఒక లక్నో భవనంలో షూటింగ్ జరిగింది.

"కుఫియామహల్"లో చిత్ర

ఇందులో మీనాకుమారి, అశోక్‌కుమారు లలితాపవార్, హెలెన్, రాజన్ హక్సార్, ప్రదీప్ కుమార్ నాథ్, ప్రీతిబాల, లీలామిశ్రా మొదలగువారు నటిస్తున్నారు. సంగీతం: రోషన్; పాటలు: సాహిర్; సంభాషణలు: తలీష్; కథ: లాల్ పిసార్ అఖ్. హెలెన్ చేసిన ముజ్రా నృత్యం ఇందులో ఒక ప్రత్యేకాంశం.

* * *

సెన్ ప్రొడక్షన్స్ సంస్థవారు వారి ప్రథమ చిత్రానికి "దో డాక్టర్" అని నామకరణం చేశారు. శ్రీ పి. ఆర్. నాయుడు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో అభి భట్టాచార్య, చాంద్ ఉస్మానీ, మోహన్‌చోటీ, హరీంద్రనాథ్ చటోపాధ్యాయ ముఖ్యభూమికలు నిర్వహిస్తున్నారు. సందీప్, గజల్ అనే నూతన నటీ నటులు ఈ చిత్రంలో పరిచయం అవుతున్నారు. నూతన సంగీత దర్శకుడు గణేష్ సంగీతం సమకూర్చుతున్నారు.

* * *

దారాసింగ్, ముంతాజ్, కె. ఎన్. సింగ్, శ్యామ్‌కుమార్, ప్రవీణ్ పాల్, షకీలా, బానూ భోపాలీ, మల్లయుద్ధ వీరులు సౌదాగర్ సింగ్, సంత్‌సింగ్, ప్లానుషా, షో మున్నగువారితో తేజ్ పిక్చర్స్‌వారు శ్రీ కేదార్ కపూర్ దర్శకత్వాన నిర్మించిన హిందీచిత్రం "రాకా" ఆగస్టులో శ్రీ రామకృష్ణా ఫిలింస్ వారిద్వారా ఆంధ్రలో విడుదల కానుంది.

* * *

అశోక్‌కుమార్, రాగిణి శైలేష్‌కుమార్‌లు ప్రధాన పాత్రలు ధరించిన మూవీఫేర్ వారి సస్పెన్స్‌తో నిండిన క్రైమ్ చిత్రం 'అధిరాత్ కేబాద్' వెరైటీ పిక్చర్స్ వారి ద్వారా విడుదలవుతుంది. శ్రీ నానాభా మెహిట్ దర్శకుడు

* * *

కింగ్‌కాంగ్, చిత్ర, శైరాజ్, మున్నగువారు నటించిన అసుర్ ఫిలిమ్స్‌వారి హిందీ చిత్రం కుఫియామహల్ భారత పిక్చర్స్‌వారి ద్వారా ఆంధ్రలోను, రాజలక్ష్మి పిక్చర్స్ (గుంతకల్) ద్వారా రాయలసీమలోను ఆగస్టులో విడుదల కానున్నది.

* * *

ఎ. వి. యం వారు తమిళంలో విజయవంతమయిన "అజమె" (ప్రేమించిన ప్రేమ) చిత్రాన్ని హిందీలో నిర్మిస్తున్నారు. సునీల్ దత్, వహీదారెహ్మాన్ మొదలగువారితో నిర్మింపబడే ఈ చిత్రానికి సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్, దర్శకత్వం కృష్ణన్-పంజూ.

* * *

రూపా జ్యోతివారు [illegible] [illegible] "జవాన్ మొహబ్బత్"ను [illegible] [illegible] స్టూడియోలో ఇటీవల మొదలుపెట్టారు. శంకర్-జైకిషన్ సంగీతం నిర్వహిస్తున్న [illegible] [illegible] కపూర్, ఆశాపరేఖ్, జగ్‌దీప్ [illegible] మొ॥ వారు నటిస్తున్నారు. రచన, [illegible] దర్శకత్వం [illegible].

విషవలయం

(5 వ పేజీ తరువాయి)

ఆకలి తీరిపోయినట్టు సంతృప్తి పడుతున్నారు.

కారు సందడిలేని మరో ప్రపంచంలో ప్రవేశించింది.

'అమ్మయ్య! వినోద్ నువ్వు బతికిపోయావు. నీకు వేయిదండాలు బాబు...మళ్ళీ ఎప్పుడూ ఇలాంటి నరకానికి తీసుకురావొకు' అంది సులేఖ.

'ఓహూ, అలాగా!' అని వూరుకున్నాను

'మరచిపోయావా, నామాట' మళ్ళీ ఏదో ప్రస్తావన తెచ్చింది అనుకున్నాను.

ఏమిటది?

ఊరుకు దూరంగా... ఇక్కడితో ఆ ఆవాక్యాన్ని ఆపింది.

ఓ అదా అ అని ప్రక్కను చూస్తోంటే నాకేఅనిపించింది. కారుశరవేగంతోపోతోందని. ఏవేవో కబుర్లు చెప్పుకుంటున్నంతలో కారు పెరంబూరు కోచ్‌ఫ్యాక్టరీదాటి, ఆవడి రోడ్డులో ప్రయాణం సాగిస్తోంది.

'వినోద్, ఊరుబయట ఎంత ప్రశాంతంగా వుంటుందో...'

'అవును, ఆరుబయట ... !' ఇది నా వ్యాఖ్య.

'చల్లనిగాలి. చక్కని వాతావరణం. అవి మనసు ఎటువేపుకో పోతోంది'

'మరి తలపులు' అని ప్రశ్నించి కొంచెం పెద్దగానే నవ్వాను.

స్టీరింగ్‌మీదవున్న నా చేతులపైన అప్రయత్నంగానే సులేఖ చేతులువచ్చి పడినాయి. వెంటనే అందిలా

'వినోద్, ఆపుదామా ఇక్కడ'

అప్పుడే కారు కూడా ఆగిపోయింది అంటే నేనే ఆపుజేశాను.

ప్రక్కనున్న పచ్చికబీడు పచ్చని పరుపులా వుంది. 'కొలను లేదు సులేఖా!' అన్నాను పెదవి విరిచి.

సులేఖ సమాధానమివ్వకుండానే వింగిపైకి చూస్తూ నిలబడింది.

'ఏమిటది...' అన్నాను.

'మాట!...'

దగ్గరకు వెళ్ళాను 'అదిగో చూడు...'

అలాచూస్తూ తిరిగి 'ఏమిటది?' అన్నాను.

సులేఖ నావైపుచూస్తూ అంది 'నా కళ్ళతో చూస్తే కనిపిస్తుంది' అని.

'ఆ కళ్ళు నావైతే తప్పకుండా అయితే ఏవీ నీ కళ్ళు?' అని ఆమెవైపు తిరిగాను అప్పటికే సులేఖ కళ్ళు సజలమవుతున్నాయి. తల కొద్దిగా దించింది.

'ఏం, నేను చూడకూడదా?' అన్నాను మెల్లగా

సమాధానం చెప్పలేక చెప్పలేక చెంపను చరచి పరుగుతీసింది, దూరంగా పోయి 'వినోద్' అని కేకవేసి కూలబడింది. ఒక్క పరుగులో ఆమెదగ్గరకు వెళ్ళాను. బోరగిల పడుకుని కుడికాలి అరికాలు చూపుతూ ముఖాన్ని నాకు చాటుచేసింది. నేను కూర్చుని ఏమిటా అని పాదం తాకడం ఆలస్యం కిచకిచ మంటూ, గిల గిల కొట్టుకొట్టింది. 'సులేఖా' అన్నాను. ఇది మొదటిపిలుపు.

లేచికూర్చుని మోకాళ్ళపై చేతులు పెట్టుకుని ముఖం దాచుకుంది.

'సులేఖ' అన్నాను. ఇది రెండో పిలుపు.

చేతి వేళ్ళ సందుల్లోంచి దొంగ చూపులు చూసోంది. 'ఎందుకీ దాగుడు మూతలు—' అంటూ మెల్లగా ఆమె తలమీద చేయి వేశాను. అప్రయత్నంగానే నా వేళ్ళు ఆమె చెంపను తాకాయి. గగుర్పాటుతో కంపించిన సులేఖ పెదవులు. 'వినోద్' అని మెల్లగా అన్నా, శబ్దం మాత్రం వినబడలేదు. గాలిలో తేలిపోయింది.

'ఇటు చూడవా?' అని నేనన్న మాట నాకే వినిపించలేదు కాని సులేఖ హృదయానికి మాత్రం సూటిగా నాటుకుంది కాబోలు మెల్లిగా తలయెత్తింది.

ఈ సారి సులేఖ, వినోద్‌ల కళ్ళు చూపులు, నిజంగానే కలిసి పోయాయి. మనసులు కరగిపోయాయి. మైమరచానేమోనని ప్రకంపించే ఎఱ్ఱని ఆ పెదవులు చూస్తూ ... మాట పెగలక చేతులు చాపాను ... ఎదురో తనకెందుకో తెలియదు...అందుకే అమాంతం నాలోకి వచ్చి హృదయానికి హత్తుకుపోయింది.

నిమీలితమైన ఆమె కనురెప్పలదాటునుంచి ఆమె హృదయం రెండు ఆనందాశ్రువులను అంకితం చేసింది. పెదవులతో అందుకున్నాను. పిలువకనే హృదయంతో పట్టలేక నా పేరు పదే పదే పలవరిస్తోంది సులేఖ...ఎర్రపెదవులు దోగాడుతూ నన్ను చేరాయి ... నునువెచ్చని ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ఆ పెదవులనాకు అందించటు తెలిపాయి...మైమరచి మత్తులో తేలిపోయాము...

* * *

కారు రివర్స్ బిల్డింగ్స్ దగ్గర ఆగేవరకు మా మాటలు ఆగిపోయాయి. ప్రక్కకుతిరుగుతూ 'అప్పుడే సెంట్రల్ చేరుకున్నామా' అంది సులేఖ.

వైపు చూస్తే ఎనిమిదిగంటలు కావచ్చింది. సెంట్రల్ దాటి కారు మౌంటురోడ్డులో ప్రవేశించింది. మళ్ళీ లాయిడ్స్‌రోడ్డు వైపు తిరిగింది. సులేఖ ఇంటిముందు ఆపాను.

'ఇక నే వెళతాను సులేఖా!'

అదిగో అప్పుడే మరచిపోయావా. త్రోవలో మన మనుకున్న సంగతి...'

జ్ఞాపకం వచ్చింది... 'లేఖా ... అంటూ నవ్వాను.

'ఆం...అలా త్రోవలోకి రావాలి...'

మళ్ళీ పెద్దగా నవ్వుతూ అన్నాను.... సులేఖా ..లేఖా...లేఖా'అని

నా నోరుమూసి...ఇక...అంది.

చేతులెత్తి 'ఏం' అని ప్రశ్నించాను.

'నాకీ మరకలున్నాయని వుంటాను...'

'ప్రొద్దుపోయా వుంటావనా!'

'కాదు. కాదు. కొత్త మందు కొన్న [illegible] [illegible] ఈ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] తాడు...'

'అయితే మాత్రం భయం దేనికి. పోలీసు లేవరూ రావుగా!'

'అంతే...' సులేఖ చింతగా ప్రశ్నించింది.

'మద్యపాన నిషేధం...' అంటూ సులేఖ చేసినట్టు గుప్పెట్లు మూసి ట్రాఫిక్ చేయటం పెట్టాను.

'సులేఖ నవ్వి మన కేరళీ నిషేధం...' అంది.

'అవును లేఖా మన కెందుకు నిషేధం మహా మహావాళ్ళే ఖుషీగా వుంటారంటే...'

'అదిగో. మేడ పైన ముందు గదిలో లైటు వెలిగింది...ఇకనేను వెళతాను బాబు.'

ఇద్దరం కారు దిగాము. గేటు దగ్గరవున్న కావలివాడే కారును లోపలికి తీసికెళ్ళాడు.

'లేఖా! రెండుమూడు రోజుల్లో, ఏదో ఓ హోటలునుంచి ఫోనుచేస్తాను. అప్పుడు నీవు వచ్చేదువు గాని... సరేనా'...

'ఓ యస్...ఇక. ఇక నే వెళతాను'

'టాటా...'

'బై బై...' అంతో వెనక్కు తిరిగాను.

మౌంటు రోడ్డువరకు నడచి వచ్చి, త్రోవలో పోతున్న టాక్సీని ఆపి, ఎక్కి కూర్చుని కోడంబాక్ అన్నాను. కారు కదిలి దూసుకుపోయింది.

* * *

5

టాక్సీని ఓ మేడముందు ఆపించాను. క్రింద పోర్షన్‌లో ఇద్దరు వుంటున్నారు. పై పోర్షన్ నాకు తెలిసినవాళ్ళది. ప్రక్కనుంచి నడచివెళ్ళి మేడమెట్లెక్కి నేమప్లేట్ మీద వేళ్ళతో దరువువేస్తూ...'వనజా' అని పిలిచాను. 'ఇన్ అండ్ అవుట్'ను అటు ఇటు సర్దుతూ వుండగా తలుపులు తెరువబడినాయి.

తెల్లని జార్జెట్ చీర, ఎర్రని ముఖమల్ జాకెట్, విరియబోసిన జుట్టు, ఇయర్‌రింగ్స్, చెంపలపైగా ఓ ప్రక్క గులాబీ. నుదిటిపై చిన్న తిలకబొట్టు, పసిమిఛాయ వదనం, చిలిపి చిలిపి చూపులు. చిన్నారి నవ్వులు ఎదురుగా ప్రత్యక్షమైనాయి.

'రా వినోద్, ఎన్నాళ్ళకు తమ దర్శన భాగ్యం?' అని చిరకోపంతో వున్నట్లు పెదవి విరచి మాట్లాడినా, చూపులతోమాత్రం విరితూపులు విసురుతోంది...అది స్పష్టంగానే కనిపిస్తోంది.

నేరుగా లోపలవున్న గదిలోకి వెళ్ళాను. పేము కుర్చీలో జారగిలబడ్డాను. విలబెట్టిన మంచానికి అనుకుని, పక్కమీద ముంజేతులు ఆనించి ఈజీగా నిలబడింది వనజ...

'ఏం, వనజా తలస్నానం చేశావా!'

'అవును వినోద్, పదిహేను రోజులనుంచి ఏకధాటిగా షూటింగులకు వెళ్ళాల్సి వచ్చింది. తెలతెల్లవారుతుండగానే వచ్చాను. కాఫీ తీసుకుని నిద్రపోయి మళ్ళీ నాలుగింటికి లేచాను.

'మళ్ళీ ఎక్కడికైనా ప్రోగ్రామ్...?

'ఉహూఁ...ఇక పదకు లేదు.

'అయితే నీకు ఇప్పుడోపని పెట్టాను...

'ఏం, ఏమి?

'భోజనం...తరువాత ఆలస్యంగా, ఇన్ని గంటల వరకు నా బిజినెస్ క్యాంపులోనే సరిపోయింది. బాగుపడకుండానే వస్తున్నాను.

వనజ నవ్వుతూ, 'ఏకేం వినోద్, ఆర్టిస్టుని, ఏకోంధంగా పంపావిస్తావు అంది.

'మంచిదానివి ... అంతేనన్నమాట నీకు తెలిసింది...ప్రపంచంలో అన్నాన్నపు బ్రతుకు ఎవరికయ్యా అంతే ఇద్దరిదని నేనంటాను.

'ఎవరే (టి వాళ్ళు...'

'ఆర్టిస్టు. బడిపంతులు.'

'అయితే నేనుకూడా ఆ కోవకే చెందుతానేమో!'

'ఏ సంగతి వేరే వనజా'

వనజ నవ్వుతూ, 'ఏమిటో అవి' అంది.

అంతేలే అని చూపులు విరిసే చిరునవ్వు దూకాడు...

మాట తప్పించవలసి, 'సరేలే, ముందు కాస్త కడుక్కో. భోజనం వడ్డిస్తాను...' అని వంటింటివైపు దారితీసింది. ఆమె వెంటపడి వెళ్ళాను.

భోజనం ముగించి గదిలోకి వచ్చాను... ఆకులు, వక్క, సున్నం, మూడింటితో, తాంబూలం తయారుచేస్తోంది వనజ...

'అవును, ఇంకా మీ డ్రైవర్ రాలేదేమిటి?'

'వాడెక్కడ వినోద్, ఇప్పుడు పూర్తిగా మారిపోయాడు...'

'అదేం, అలా అంటున్నావు...'

'తాగుడు, జూదం, అన్నీ ఎక్కువైపోయాయి...'

'ముందు వుద్యోగం. నీకు కూడా ఎక్కువైనదని విన్నానే...'

'అయితే, నే నంటే ఫీల్డులో వున్నదాన్ని. ఆ మాత్రం లేకపోతే పట్టుకోలేను. మరి నీ ఫీల్డులో వున్నవాడు కాదుగదా!

'ఫలేదానివి...అందు ఫీల్డులో లేదని నీవు అంటున్నావు. ప్రత్యక్షంగా లేకపోవచ్చుగాక, అయినా అతనుకూడా ఈ రంగంలో వున్నట్టే లెక్క...ఏ రకంగా అని మాత్రం నన్ను ప్రశ్నించకు...

'అయితే మాత్రం, ఇంత చేటుగానా ... సందులు పడుతూ న్యాయంగా ఉంటారంటే. ఇప్పుడుగాక మరెప్పుడు నాకు విప్పుతాడు వెనకేసుకునేది?'

'నమ్మ. నీవు హీరోయిన్ వేషానికి తప్పుకేం కాదు... [illegible] ... వస్తుంటే వచ్చి పడిపోతుంది... ఏ పనికి ఎక్కాలి.'

'అన్నవాళ్ళే పోటీలో సతమతమవుతుంటే ఇక కొత్తవాళ్ళస్థానం ఎక్కడుంటా.'

'ఏ లక్షణం లభించదు. ఆమాటంటే నేను ఒప్పుకోను. కొత్త కొత్త ప్రొడ్యూసరు రోజు రోజుకు వెలుస్తున్నారు. పాతవాళ్ళు పోటీలో మిన్నకున్నా మిగులుతున్నారు... ఏదోవిధంగా నీవు సెక్ అప్పీలు ఇవ్వగలిగితే అప్పుడప్పుడు అవకాశంగా హీరోయిన్ వేషమిస్తారు. అప్పుడు నాకు పబ్లిక్ సెక్రటరీ అవ్వొచ్చుగా ఇస్తావా...ఏం వనజా'

'అబ్బ ఊరుకో వినోద్. నన్ను ఏడ్పించకు...' అని అలా గాలిలో తేలిపోతున్నట్టు చిరునవ్వులు చిందిస్తూ ప్రక్కనే వున్న ఫోటో దగ్గరకువెళ్ళి తదేకంగా చూస్తోంది.

ఓహో మంచిదే—ఆ బొమ్మలాయి స్టార్ అయ్యి నీపోరికే...ఇన్నాళ్ళుగా నాకే అలా వదా రాలేదు. అవును ప్రస్తుతం టాప్‌రాంక్ స్టార్ అమె కాదోలు బొంబాయిలో...నేను చేసుకున్నానే అనుకో నీవు తప్పకుండా హీరోయిన్ వైపోతావు పో..." అన్నాను తేల్చి పారేసినట్లు.

'వినోద్! నీ మాట నిజం కావాలేగాని...

'కావాలేగాని...ఏం...ఎప్పుడు...?'

'గుడికట్టిపూజిస్తాను.'

'ఎవర్ని?'

'నిన్నే, నిజం వినోద్'

'వనజా! నాకు దేంకినాని గుస్సా, గోవు రాలు. ఆస్తి దేముళ్ళకు పూనేయ బాలు—ఇదిగో నేనొక ఉపాయం చెబుతాను, వింటావా?'

'ఓ, తప్పకుండా...'

'మనకున్న దేముళ్ళలో గొప్ప దేముడు మొక్కుకుని ముడుపులు చెల్లిస్తే, కోరికలు తీర్చేదేముడు...'

'ఏడుకొండలవాడా. నువు చెప్పేది...' అని చటుక్కున చెప్పేసింది వనజ.

'అం. తెలుసుకున్నావుగా...ఆ ఏడుకొండలవాడికి ఇప్పుడు. డిమాండు పెరిగిపోయింది. పావర్ నుంచి, పొలిటీషియన్ వరకు కోర్కెలు తీర్చమని ఒకటే గోల. మరిపలితమున్నాయోలేదో వాళ్ళకే తెలియాలి. అయినా ఓసారినీవు కూడా ట్రయల్ వేసి చూడరాదూ, ఎవరు ఏమిచేస్తున్నారో ఆకొండమీదవున్న తిరుపతి స్వామికి ఏంకావాలి చెప్పు...ఈ లౌకికమైన విషయాలన్నీ ఆయన పట్టించుకుంటాడా? ఏదో ఓసారి కొండకువెళ్ళి డబ్బిలో ముడుపువేస్తేసరి... మన అప్లికేషన్ కూడా ఎప్పుడోఒకప్పుడు ఆయన కంటబడితే ఏదో ఒకటియిందేసి క్రింద చిన్న సంతకం పారేస్తాడు. నా మాటవిని నువ్వుకూడా ఆపనిచేయి...త్వరలోనే తారాపథానికి వెళ్ళిపోతావు...'

'నిజమేనా వినోద్...!'

'ఆ. దే. నేను అర్థం చెబుతున్నదే నీ పుద్దేశ్యం...నిజంగా ఈ ఉపాయం చెప్పినందుకు నన్ను అభినందించాల్సిందిపోయి ఇంకా ఎదురుప్రశ్న వేస్తున్నావా?'

'సరే అయితే. తప్పకుండా అలాగే చేస్తాను.'

'వనజా, ఇటుచూడు. నీ కేంతక్కువ. అందమైనదానివి? ఆకర్షణ? ఏమిటి దేహు ఏకధాటిగా పీర్లాలో అనుభవమున్నా ఏకి రాలేక పోయావంటే ... నో ... దేర్ మస్ట్ బి సమ్ రీజన్.

'ఏమో, మెరిట్ లేదేమో...వెటకారంగా నవ్వుతూ అంది.

'నిజమే ఆమాట కూడా...ఏ డైరెక్టరు, ప్రొడ్యూసరు నడిగినా ఇదేమాట...మెరిట్ కనబడ్డలేదండీ. ఛస్తామా! ఉత్త బుర్రలేని బొమ్మలేసే తగలేయడానికా...అది...ఇవే పాట. మరి ఇందులో కూడా కొంతనిజంలేకపోలేదేమో! అయినా సినిమాలో ఈ సూత్రం వర్తించదనే నా ఊహ...సరేగాని వనజా! ఏదీ...నీ వన...టు...త్రీ...టు... ఎంతవరకు వచ్చాయి...అని చిటికలు వేశాను లయగా, 'గజ్జెలేవి' అంటూ చుట్టూ కలయజూస్తూ...

'నో వినోద్ నీకు కూడా చెప్తానా...ఆ పటాజుకి తాగుడు. కారాకిల్లీ ఎక్కువైపోయింది. నాలుగైదు నెల్లనుంచీ గజ్జెకట్టడమే మానేశాను. అయినా ఇప్పుడుందరు నేను కాస్త స్థూలంగా వున్నానంటున్నారు... అందుకే డాన్స్ అంటేకూడా ఇంటరెస్టు తగ్గిపోతోంది."

'ఆ అదేంటి కొత్తమాట...వనజ స్థూలకాయురాలా? ఇన్‌పల్ ... డామ్ ఇన్‌సల్ట్. ఎవరాకూత కూసింది చెప్పు నీముందే కాల్చి పారేస్తాను రైఫిల్ పంపావిస్తాంది మరీ పిస్టల్ కావి... తెలుసా...ఏదో కొద్దిపాటిలావైనా నీవు సింహమధ్యవు వనజా!' (సశేషం)

ఆంధ్ర సిమెంటుకంపెనీ ఎంప్లాయీస్ యూనియన్ వార్షిక సమావేశం

విజయవాడ, జూలై 19

ఆంధ్రసిమెంటుకంపెనీ ఎంప్లాయీస్‌యూనియన్ 24వ వార్షిక సర్వసభ్య సమావేశం మొన్న శ్రీ యస్. వి. సుబ్బరాజుగారి అధ్యక్షతన పదివారాల విశ్రాంతిభవనములో జరిగింది.

ప్రధాన కార్యదర్శి శ్రీ యమ్. యస్. ఆర్. కృష్ణారావుగారు సమర్పించిన యూనియన్ కార్యకలాపముల, జమాఖర్చుల నివేదికలను ఏకగ్రీవముగా ఆమోదించారు.

1965-66కు క్రింది వారిని కార్యవర్గంగా యెన్నుకొన్నారు.

అధ్యక్షులు: శ్రీ యస్. వి. సుబ్బరాజు, ఉపాధ్యక్షులు: శ్రీ పై. సుబ్బారావు, శ్రీ సత్యనారాయణ; ప్రధాన కార్యదర్శి: శ్రీ ఎం. యస్. ఆర్. కృష్ణారావు, సంయుక్త కార్యదర్శి: శ్రీ పి. శేషగిరిరావు, సహాయ కార్యదర్శులు: సర్వశ్రీ జి. వెంకటరెడ్డి, శ్రీ ఎ. వి. సాంబశివరావు, కోశాధికారి: శ్రీ కె. నారాయణరావు. మరొక 18 మంది కార్యవర్గ సభ్యులు.

[illegible] [illegible] [illegible] [illegible] సంతాపం తెలుపుతూ [illegible].

ఆ [illegible] చేశారు.

చీరాల యువజనసంఘం

చీరాల, జూలై 21

ఇటీవల [illegible] చీరాలలో యువజన సంఘం [illegible] జరిగింది. 9 మందితో కమిటీ ఎన్నికైంది.

అధ్యక్షులు: శ్రీ [illegible] [illegible] నేయుడు, ఉపాధ్యక్షులు: శ్రీ [illegible] కృష్ణమూర్తి, కార్యదర్శి: శ్రీ గాదెం వీర మల్లేశ్వరరావు, సహాయకార్యదర్శి: శ్రీ [illegible] సుబ్బారావు, కోశాధికారి: శ్రీ గుంటా కోటేశ్వరరావు, మరొక నలుగురు సభ్యులు.

రష్యా చైనాలకు రుమేనియా ఉప ప్రధాని విజ్ఞప్తి
విభేదాలను పరిష్కరించుకోవలసిందని

బుకారెస్ట్, జూలై 23

రష్యా, చైనాల మధ్య గల విభేదాలను పరిష్కరించుకోవాలని రుమేనియా ఉప ప్రధాని అలెగ్జాండర్ బిర్లాడియానూ నేడు విజ్ఞప్తి చేశారు.

వివిధ పార్టీల మధ్య సంబంధాలగురించిన మార్క్సు - లెనినిస్టు సూత్రాల కనుగుణంగా సోదర పార్టీల మధ్యగల విభేదాలను స్నేహపూర్వక సంప్రదింపులద్వారా పరిష్కరించుకో వచ్చునని రుమేనియా పార్టీ మహాసభలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

తాత్కాలికంగా కమ్యూనిస్టు ఉద్యమంలో ఏర్పడిన విభేదాల పరిష్కారం సాధ్యమని రుమేనియాపార్టీ విశ్వసిస్తున్నదని ఆయన తెలిపారు.

ఇతరదేశాలతో సంబంధాల విషయంలో రుమేనియా ఆయాదేశాల జాతీయ సార్వభౌమాధికారాన్ని, స్వాతంత్ర్యాన్ని గౌరవించట, సమానత్వం అనే విధానాన్ని అనుసరించుతుందని అన్నారు.

విజయవాడ మునిసిపాలిటీ

వేలం నోటీసు

దిగువ తెలియపర్చబడిన నాలుగు మోటారు వెహికల్సును 3-8-65 తేదీ సాయంత్రం 3 గంటలకు మునిసిపల్ ఆఫీసులో బహిరంగ వేలములో వేలము వేయబడును. వేలందార్లు వెహికల్సును పరిశీలించుకోవచ్చును. వేలములో పాల్గొనుటకు సెక్యూరిటీగా ప్రతిఒక్క వెహికల్‌కు రు. 400 చొప్పున కట్టవలయును. ఏ వేలంపాటనైనా లేదా అన్నిటిని అంగీకరించుట లేదా నిరాకరించు అధికారము కౌన్సిల్ కలిగియున్నది.

ఎ. పి. కె. 1407 ఫోర్డు - V, 8 ఓపెన్ షైరు లారీ - 30 H. P.

ఎ. పి. కె. 1412 డాంటమ్ ట్రక్ - 14 H. P.

ఎ. పి. కె. 1413 బాండమ్ ట్రక్-ఓపెన్ బాడీ.

ఎ. పి. కె. 1410 బెడ్ ఫోర్డు గూడ్స్ వెహికల్ 27-34

(సం.) వి. రవీంద్రనాథ్,
సెక్రటరీ, మున్సిపల్ ఆఫీసు
విజయవాడ, 23-7-65

విజయవాడలో ఇనుము, ఉక్కు-స్టాక్ కొరకు రిజిష్టర్డు స్టాకిస్టుల నియామకము

దేశీయ, ఇనుము ఉక్కు సామగ్రి కొరకు విజయవాడలో రిజిష్టర్డు స్టాకిస్టులుగా నియామకమునకు, మంచి ఆర్థిక స్తోమత కలిగి, ఇనుము, ఉక్కు వ్యాపారములో కొంత అనుభవము కలిగివుండి మరియు 2 లక్షల రూపాయల పెట్టుబడితో వున్న వ్యాపారులు, సంస్థల నుండి దరఖాస్తులు కోర బడుచున్నవి.

వివరములు ఇవ్వబడిన దరఖాస్తుఫారములు, జతపర్చవలసిన సర్టిఫికేటును అడిషనల్ డైరెక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు (రూరల్), ఆంధ్రప్రదేశ్ అబిడ్ రోడ్, హైదరాబాద్ వారినుండి లేదా అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు, విజయవాడ వారినుండి పొందవచ్చును.

దరఖాస్తు ఫారముకు కోరుతూ వ్రాసే జాబుతోపాటు రు 2/- ల చలానా జతపరచవలయును. రు 2/- ల చలానా ప్రభుత్వ ట్రెజరీలో దిగువ తెలియపర్చబడిన హెడ్‌లో కట్టవలయును.

"xx (a) Supplies and Disposals - other miscellaneous Receipts - Controlled Comodities, (sale of forms)."

దరఖాస్తు ఫారములో తెలియపర్చబడిన పత్రములు (True copies) దరఖాస్తు ఫారముతో పాటు అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీస్ అండ్ కామర్సు (రూరల్) ఆంధ్రప్రదేశ్, అబిడ్ రోడ్, హైదరాబాద్ వారికి 31-8-1965 నాటికిగాని, లేదా అంతకు ముందుగాని చేరునట్లు పంపవలయును.

(సం) మహ్మద్ ఇసాక్
పర్ అడిషనల్ డైరెక్టరు ఆఫ్ ఇండస్ట్రీస్
అండ్ కామర్సు (రూరల్)

దరఖాస్తులు కోరబడుచున్నవి

స్వామిజీ కాదేటి ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు. మూటుపేరు

ఈ స్కూలులో విద్యార్థి, విద్యార్థినులు ఆగస్టు 15 వరకు చేర్చుకొనబడుదురు. నూటికి 10 వంతు అగ్రకులములకును, మిగిలినవి వెనుకబడిన, హరిజన విద్యార్థులకు దొరకును. ది 63 – 64 సంవత్సరములో స్కూలు రికగ్నైజు కాబడినది. 1964-65 సంవత్సరములో సదరు స్కూలునందు చదివిన విద్యార్థులు (సీనియర్) T. T. C. అయి వున్నారు. వివరములకు రు 1-00 M. O. చేయవలయును, లేదా స్టాంపులు పంపవలయును.

ట్రైనింగ్సు వివరములు : (1) వీవింగ్ & అగ్రికల్చరల్: (2) టైలరింగ్ & ఎంబ్రాయిడరీ: (3) కార్పెంటరీ & వుడ్ మేకింగ్. వివరములకు : మూటుపేరు & అదంట

ఇండస్ట్రియల్ ట్రైనింగ్ స్కూలు,
హెడ్ మాస్టరు : గూనపాటి మునీసు.
కరస్పాండెంట్ : జి. స్వామి,
హానరరీ సెక్రటరీ : బి. వీరాస్వామి.

మూలుగుతున్న లక్షల ఎకరాల బంజర్లు
పంపిణీ చేయవచ్చునని కేంద్రం నియమించిన ఉప్పల్ కమిటీ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, జూలై 23

ఇంతవరకు ఉప్పల్ కమిటీ పరిశీలన జరిపిన ఆరు రాష్ట్రాలలోను సుమారు [illegible]1 లక్షల ఎకరాల బంజరు భూములు సాగుకు అనువుగా వున్నట్లు తేలింది

ఈ పరిశీలన కార్యక్రమం ఇంకా కొనసాగుతున్నది.

కేంద్ర ప్రభుత్వంచే నియమించబడిన ఉప్పల్ కమిటీ 16 కోట్ల 86 లక్షల ఖర్చుతో 11 లక్షల ఎకరాల బంజరులను సాగుచేసి సాగుకు లాయకీగా మార్చాలని సిఫారసు చేసింది.

మొదటి రెండు పంచవర్ష ప్రణాళికలలో సుమారు 70 లక్షల ఎకరాల బంజరు భూములు పంపిణీ చేయబడినవని. మూడవ ప్రణాళికలో యాభై లక్షల ఎకరాల బంజరు భూములను పంపిణీ చేయాలని నిర్ణయించగా మూడవ ప్రణాళిక మొదటి మూడేళ్ళలోను 39 లక్షల ఎకరాల బంజరు పంపిణీ చేయబడినవని ఉప్పల్ కమిటీ తన నివేదికలో పేర్కొన్నది.

వ్యవసాయ కార్మికుల సమస్యలపై ఢిల్లీలో వచ్చేనెలలో జరుగుతున్న గోష్ఠికి నివేదించడంకోసం తయారైన ఒక పత్రంలో పై అంశాలను పొందుపర్చారు.

శాసనసభ కమ్యూనిస్టు పార్టీ కార్యవర్గ సర్వసభ్య సమావేశాలు

హైదరాబాద్, జూలై 23

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు శాసనసభా పార్టీ నాయకులు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు :

కమ్యూనిస్టుపార్టీ శాసనసభా పార్టీ కార్యవర్గ సమావేశం ఈ నెల 25 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ఓల్ ఎమ్ ఎల్. ఎ. క్వార్టర్స్'లో జరుగుతుంది. సభ్యులంతా సమావేశానికి సకాలంలో హాజరు కావాలని కోరుతున్నాను.

26 వ తేదీ ఉదయం 8 గంటలకు అదే చోట శాసనసభ పార్టీ సర్వసభ్య సమావేశం జరుగుతుంది. ఆ సమావేశానికి పార్టీ శాసన సభ్యులంతా తప్పక హాజరు కావాలని కోరుతున్నాను."

నాల్గవ రోజు కూడా గుంటూరు రిక్షా సమ్మె
పరిష్కారానికి కలెక్టర్ యత్నం

గుంటూరు, జూలై 23

నాల్గవ రోజయిన నేడు కూడా గుంటూరు రిక్షా కార్మికుల సమ్మె జయప్రదంగా సాగింది.

3 గంటలకు జరిగిన ప్రదర్శనలో 3 వేల మందికి పైగా రిక్షాడ్రైవర్లు పాల్గొన్నారు. స్టేడియం గ్రౌండ్సులో బహిరంగ సభ జరిగింది.

యజమానులు-డ్రైవర్లకు ఏర్పడిన ఈ వివాదపరిష్కారానికై కలెక్టరు నేడుదయం యజమానుల ప్రతినిధులతోను, యూనియన్ ప్రతినిధులతోను విడివిడిగా సంప్రదింపులు జరిపారు.

మధ్యాహ్నం 3 గంటలకు తమ నిర్ణయాన్ని తెలుపుతామని చెప్పిన యజమానులు 3 గంటలకు ఏ సంగతీ చెప్పకుండా తమ జనరల్ బాడీ జరగాలని, అందువల్ల రేపుదయం ఏ సంగతి చెబుతామని తెలిపారు.

రేపుకూడా ఈ సంప్రదింపులు సాగుతాయి.

గ్రీసులో అపూర్వమైన ప్రజా వెల్లువ
దేశ మంతటా ఉద్రిక్తత

ఏథెన్సు, జూలై 23

గ్రీసులో రాజరిక పాలనకు వ్యతిరేకంగా ప్రజోద్యమం రోజురోజుకి వృద్ధిచెందుతున్నది.

గత బుధవారంనాడు పోలీసు కాల్పులలో ప్రాణాలు కోల్పోయిన 25 సంవత్సరాల విద్యార్థి పెట్రులాస్ భౌతికకాయానికి నేడు అంత్యక్రియలు జరిగాయి. ఈ విద్యార్థి అమరవీరుని అంత్యక్రియలకు ఏథెన్సులో వేలాది పౌరులు హాజరయ్యారు.

"పెట్రులాస్ అమరుడు" అన్న నినాదం మిన్నుముట్టింది. కార్మిక సంఘాలు, వామపక్షానికిచెందిన వాలంటీర్లు స్వయంగా శాంతి భద్రతలను కాపాడేబాధ్యతలనునిర్వహించారు.

పెట్రులాస్ ప్రాణాలను బలిగొన్న పోలీసు దమననీతికి నిరసనగా నేడు ఏథెన్సు నగరంలోని 40 వేలమంది భవన నిర్మాణ కార్మికులు సమ్మె చేశారు. ఆ వేలాది కార్మికులు ఊరేగింపు జరిపి, 'మాకు ఆయుధాలివ్వండి' "మాకు ఆయుధాలివ్వండి" అంటూ నినాదాలు చేశారు.

పెట్రులాస్ పేరుతో ఏథెన్సు విద్యార్థులు కొత్త విద్యార్థి సంఘాన్ని స్థాపించారు.

రాజునే బర్తరఫ్ చేయమనిన ప్రధాని పపాండ్రియోను బలపరుస్తూ, దేశమంతటా పెద్ద ఎత్తున్న ప్రజా ప్రదర్శనలు జరుగుతున్నట్టు వార్తలందుతున్నాయి

జంటనగరాల్లో కిరోసిన్ కొరత
తల ఒక్కింటికి లీటరు చొప్పున రేషనింగ్

హైదరాబాద్, జూలై 23

హైదరాబాద్ సికింద్రాబాద్ నగరాలలో కిరసనాయిల్‌కు తీవ్రమైన కొరత ఏర్పడింది

జంట నగరాలలో రెండు వందల చిల్లర దుకాణాల్లో మనిషికి 1 కి 1 లీటరు చొప్పున అమ్మకానికి ఏర్పాటు చేస్తున్నట్లు హైదరాబాద్ కలెక్టరు శ్రీ వాసుదేవరావు నేడిక్కడ ఒక ఇంటర్వ్యూలో చెప్పారు. టోకు దుకాణాదార్లు ఇక్కడ సరాసరి వినియోగదారు కేకిరసనాయిలు సరఫరా చేయకుండా చూడబడుతుందని ఆయన చెప్పారు. ఉన్న పరిమితమైన నిల్వలలోనే కిరసనాయిల్ సక్రమంగా అందునట్లు ప్రభుత్వం చర్యలు తీసుకుంటూన్నదన్నారు.

అందువల వినిమయదారుకు ప్రభుత్వం నిర్ణయించిన రేటుప్రకారం లీటరు 48 పైసలు వంతున సరాఫరా చేసేందుకు 2 వందల మంది చిల్లర వర్తకులకు పర్మిటు ఇవ్వబడతాయని చెప్పారు.

ప్రస్తుతమున్న నిల్వలలో 60 శాతం కిరసనాయలు వినిమయదార్ల నిమిత్తం చిల్లరదుకాణాలకు సప్లయి చేయబడుతుందని మిగిలిన దానిలో 24 శాతం వివిధ సంస్థలకు ఇచ్చే నిమిత్తం కేటాయించబడుతుందని మిగిలిన 16 శాతం హైదరాబాదు పరిసర ప్రాంతాలకు కేటాయించబడిందనీ ఆయన తెలిపారు.

ప్రస్తుతం యేర్పడిన కిరసనాయిల్ కొరత తాత్కాలికం మాత్రమేనని మరో రెండు మాసాల్లోనే ఈ పరిస్థితి చక్కబడగలదని ఆయన అన్నారు.

కీన్యానుండి నవచైనా వార్తాసంస్థ విలేకరి బహిష్కరణ

నైరోబి జూలై 23

నైరోబీలోని నవచైనా వార్తాసంస్థ విలేకరిని 24 గంటలలో దేశం విడిచి పోవలసిందిగా కీన్యా విదేశాంగశాఖ నిన్న ఆదేశించిన ఫలితంగా ఆయన నేడు హాంకాంగుకి బయలుదేరారు.

ఆయన కీన్యాలో వుండటం దేశ భద్రతకు ప్రమాదమని ప్రభుత్వం భావించిన దృష్ట్యా ఈ నిర్ణయం చేసినట్లు అధికార వర్గాలు [illegible]రన్నారు.

ఈ విలేకరికి నైరోబీ విమానాశ్రయంలో చైనా దౌత్య కార్యాలయం ఉన్నతోద్యోగులు వీడ్కోలు యిచ్చారు.

జపాన్ ప్రభుత్వ తప్పుడు విధానాలకు నిరసనగా టోక్యో ఓటర్లు ఎన్నికల్లో ప్రభుత్వ పక్షానికి మెజారిటీ లేకుండా చేయగలిగారు.

కాంగ్రెసు కార్యవర్గంలో విభేదాలు
కచ్ సమస్యపై తీర్మానం ఆమోదించలేని పరిస్థితి

బెంగుళూరు, జూలై 23

కచ్ - సింధ్ సరిహద్దుపై కాంగ్రెసు కార్యవర్గ సమావేశం ఎలాంటి తీర్మానాన్ని ఆమోదించలేక పోయింది. ఈ సమస్యపై కార్యవర్గంలో విభేదాలు తలెత్తిన దృష్ట్యా ఆ సమస్యపై ఎ. ఐ. సి. సి. సభలో ప్రధాని శాస్త్రి ఒక ప్రకటన చేయాలని మాత్రమే చివరకు నిశ్చయించారు.

రాష్ట్రాల మధ్య సామరస్యం, కాంగ్రెసు నిర్మాణంలో సామర్థ్యం అనే రెండు తీర్మానాలను కాంగ్రెసు కార్యవర్గం ఆమోదించింది.

కచ్ ఒప్పందంలోని కొన్ని షరతులు భారతదేశానికి నష్టదాయకంగా వున్నవని శ్రీ మొరార్జీదేశాయ్ ఆక్షేపణ తెలిపినట్టు రూఢిగా తెలుస్తున్నది.

1965 జనవరి 1 వ తేదీకి పూర్వంగల పరిస్థితి పునరుద్ధరణ ప్రాతిపదికపై భారతదేశం కొన్ని షరతులకు ఒప్పుకొనవలసి వచ్చిందని వివరిస్తూ ప్రధానిశాస్త్రి ఒప్పందాన్ని సమర్థించారట.

ఆ ఒప్పందంలోని ట్రిబ్యునల్ గురించి శ్రీ శాస్త్రి వివరిస్తూ సరిహద్దు వివాదాలలో మధ్యవర్తి పరిష్కారానికి భారతదేశం అంగీకరించినట్లుగా పాకిస్తాన్ చేస్తున్న ప్రచారం ఎంత మాత్రం నిజం కాదని ఖండించారట.

కార్యవర్గం తిరిగి రేపు ఉదయం సమావేశమై, ఎ. ఐ. సి. సి. లో చర్చకురానున్న అనధికార తీర్మానాలను పరిశీలిస్తుంది.

కాంగ్రెసు ఎన్నికల విషయంలో కార్యక్రమాన్ని కార్యవర్గం నేడు ఆమోదించింది. ఈ కార్యక్రమం ప్రకారం కాంగ్రెసు అధ్యక్షుని ఎన్నిక డిసెంబరు 18 న జరుగుతుంది.

కార్యవర్గం యీరోజు 7 గంటలసేపు సమావేశమైంది. అందులో సగం వ్యవధి కచ్ ఒప్పందంపై చర్చతోనే గడిచిపోయింది.

శ్రీ మొరార్జీదేశాయ్‌తోపాటు డాక్టర్ రామ్ సుభగ్‌సింగ్, శ్రీమతి ఇందిరాగాంధీ, శ్రీ కృష్ణమీనన్‌లు ఈ ఒప్పందంలోని అంశాలను విమర్శించారు.

ఈ ఒప్పందం గురించి విదేశాంగ మంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ ప్రవేశపెట్టిన తీర్మానం ఉపసంహరించుకోబడింది.

చర్చను ముగిస్తూ ప్రధాని శాస్త్రి ప్రసంగించారు జనవరి ఒకటవ తేదీ నాటి యథాపూర్వస్థితి పునరుద్ధరణ కోసమే డింగ్ సురా రాస్తాపై పాకిస్తాన్ గస్తీదళాలకు సమ్మతించడం జరిగిందని చెప్పారు. ట్రిబ్యునల్‌కు సంబంధించిన అంశాన్ని శ్రీ మొరార్జీ వ్యతిరేకించడం దాకా ఆశ్చర్యకరంగా వుందని సీనియర్ సభ్యులొకరు విమర్శించారు. శ్రీ దేశాయ్ మంత్రిగా వున్న 1960 లో కుదిరిన ఒప్పందంలోనే ట్రిబ్యునల్‌ను ఆమోదించడం జరిగిందని ఆయన పేర్కొన్నారట.

దీర్ఘ చర్చ అనంతరం ఏ. ఐ. సి. సి. సమావేశంలో ప్రధాని యీ ఒప్పందంగురించి ఒక ప్రకటన మాత్రం చేయాలని చివరకు నిర్ణయించారు.

ఆ ప్రకటనమీద కొంత చర్చ జరిగినా ఓటింగ్ జరగదు.

దానంగ్ స్థావరంచుట్టూవున్న వేలాది పౌరుల తరలింపు
ఈ స్థావరం రక్షణకు అమెరికా సైనికాధికార్ల కొత్త చర్య

దానంగ్, జూలై 23

దానంగ్ వైమానిక స్థావరంమీద గెరిల్లాలు ఏక్షణంలో విరుచుకు పడతారో అనే భయంతో, స్థావరంచుట్టూ రక్షణ వలయాన్ని ఏర్పాటు చేసేందుకని చుట్టుపట్ల ప్రాంతాలలో నివాసముంటున్న పౌరు లందరినీ, ఖాళీ చేయటం ప్రారంభించారు

సుమారు 55 వేలమంది పౌరుల్ని ఇలా తరలించుతున్నారు.

దానంగ్ స్థావరం ఉత్తరవైపున వుంటున్న 200 కుటుంబాలను ఈరోజు అమెరికన్ సైనిక వాహనాలలో మరోచోటికి తరలించారు.

ఇలా ఖాళీచేయించిన కుటుంబాలకు కొంత నష్టపరిహారం, 100 గజాల స్థలం యిస్తామని సైగాన్ ప్రభుత్వం ప్రకటించింది.

ఈ స్థావరాన్ని సుమారు 3 వేల మంది అమెరికన్ సైనికులు కాపలా కాస్తున్నారు

ఇక్కడ ప్రస్తుతం 9 వేల మంది సైనికులున్నారు. ఈ సైనికుల సంఖ్యను వచ్చే రెండు వారాలలో 30 వేలకు పెంచవచ్చునని సైనికవర్గాల వారన్నారు.

బెన్‌హోవా వైపుగా గెరిల్లాల కదలిక

దాంగోవాకు సమీపాన సుమారు వేయి మంది గెరిల్లాయోధులు బెన్‌హోవా స్థావరం వైపు వస్తున్నట్లు తెలుస్తున్నదని అమెరికన్ సైనికవర్గాలు చెప్తున్నారు. వియత్‌కాంగ్ బలాల సమీకరణ [illegible] పేర్కొన్నారు. అయితే బెన్‌హోవాపై తక్షణం దాడిజరిగే ప్రమాదం లేదని వారన్నారు.

వియత్నాంలో అమెరికా తీవ్రసంక్షోభ పరిస్థితిని ఎదుర్కొంటున్నదని అమెరికా విదేశాంగ మంత్రి డీన్‌రస్క్ నేడన్నారు.

కమ్యూనిస్టుదేశాలు శాంతిస్థాపనకై చర్చలు జరపడానికి సుముఖంగా లేకపోవటమే ఇందుకు కారణమని అన్నారు.

వియత్నాంతో అమెరికాకు గత 10 సంవత్సరాలుగా సన్నిహిత సంబంధాలున్నాయి. ఇప్పుడు అమెరికా తన వాగ్దానాలు నిలుపుకుంటుందో లేదో అనే పరిస్థితి ఎదురయ్యింది.

అమెరికాలో సైన్య సమీకరణ

వాషింగ్టన్, జూలై 24

అమెరికాఅధ్యక్షుడు జాన్సన్ వియత్నాంలో సైన్యాలను పెంచవలసిన అవసరం దృష్ట్యా సైనిక సమీకరణను తీవ్రంచేసేందుకు ఆలోచిస్తున్నారు.

వియత్నాములో భూ, నౌకా, విమానదళాలు ఎంతెంత కావలసివుండేది ఖచ్చితమైన లెక్కలు ఈ వారాంతానికి ఇవ్వవలసిందిగా ఆయా శాఖల ప్రధానాధికారులను అధ్యక్షుడు ఆదేశించారు.

వచ్చేవారం మధ్యనాటికి ఈ విషయమై అంతిమ నిర్ణయం జరుగుతుంది.

జూలై నెలలో 17,100 మందిని, మే నెలలో 15100 మందిని ఏప్రిల్ నెలలో 11,700 మందినీ అమెరికన్ సేనలలోకి పిలిపించారు.

జూన్ 31 నాటికి అమెరికన్ సైన్యాల సంఖ్య [illegible] మంది. వియత్నాముకు పంపుతున్న సైన్యాలకు సమసంఖ్యలో కొత్త వారిని చేర్చుకోవడం జరుగుతూవున్నారు.

బెర్లిన్ సంక్షోభ సమయం, క్యూబాసంక్షోభ సమయం తర్వాత యింత పెద్ద సంఖ్యలో అమెరికా సేనలను చేర్చుకోలేదు.

పేదలను పీడిస్తున్న ధరలు
మహలనోబిస్ కమిటీ అభిప్రాయం

న్యూఢిల్లీ, జూలై 23

ధరల పెరుగుదల దుష్ప్రభావం వల్ల మొదటి రెండు ప్రణాళికల కాలంలో ఆదాయం పెరిగినా, పేద ప్రజల జీవనస్థితి మెరుగు కాలేదని, ప్రభుత్వం నియమించిన మహలనోబిస్ కమిటీ పరిశీలన సందర్భంలో సేకరించిన లెక్కల వివరాలు తెల్పుతున్నాయి

మొదటి రెండు ప్రణాళికల ఫలితంగా దేశ ప్రజల జీవనస్థాయిలో వచ్చిన మార్పులను గురించి పరిశీలన జరిపిన మహలనోబిస్‌కమిటీ నివేదిక ఈ సంవత్సరాంతానికి పూర్తికావచ్చునని తెలుస్తోంది.

పెరిగిన జాతీయ ఆదాయం పంపిణీనుగురించిన నివేదికను ఈ కమిటీ గత సంవత్సరం ఫిబ్రవరిలో ప్రభుత్వానికి సమర్పించింది.

వేతనాలు, ధరలు, ఆహారం, బట్టలవంటి నిత్యావసర వస్తువుల కోసం జనసామాన్యం పెట్టే ఖర్చు వగైరా అంశాలనుగురించి కమిటీ సవివరంగా పరిశీలిస్తోంది.

ఈ వివరాల సేకరణ, క్రోడీకరణ ఆగస్టుదివరకు పూర్తికావచ్చు [illegible] కమిటీ నిర్ణయాలు తర్వాత జరుగుతాయి

మొదటి రెండు ప్రణాళికల కాలంలో గణాంకశాఖ సేకరించిన వివరాల క్రోడీకరణ పూర్తికాందే ఒక నిర్ణయానికి రావటం సాధ్యంకాకపోయినా ధరల పెరుగుదల దుష్ఫలితం పేద ప్రజానీకంపై బాగా పడినట్లు గణాంకశాఖ సేకరించిన అంకెల తీరునుబట్టి అర్థమవుతున్నది. ఉన్నత వర్గాలపై ఈ దుష్ప్రభావం అంతగా పడలేదు

ఈ కమిటీని 1960 లో ప్రభుత్వం నియమించింది.

సవరణ

విశాలాంధ్ర జూలై 23 వ తేదీ సాయంత్రం సంచిక 5 వ పేజీలో...

'ఇటీవల చనిపోయిన మెహదీనవాజ్ జంగ్' అని పడ్డది. శ్రీ నవాజ్ జంగ్ పదవీ విరమణ మాత్రం చేశారు. పొరపాటుకు చింతిస్తున్నాం.

—(సం).

తీరం వెంట నౌకా రవాణా రేట్ల పెంపుదలకు అనుమతి

న్యూఢిల్లీ, జూలై 25

ఆగస్టు 1 వ తేదీనుండి తీరంవెంట నౌకా రవాణా రేట్లను పది శాతం పెంచడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.

పోలీసు రక్షణలో ఏ. ఐ. సి. సి. సభ

బెంగుళూరు, జూలై 23

రేపు ఇక్కడ ప్రారంభం కానున్న ఏ. ఐ. సి. సి. సమావేశం జరిగే బొటానికల్ గార్డెన్ చుట్టూ అనేక వందలమంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

రష్యాచే మరొక ఉపగ్రహం ప్రయోగం

మాస్కో, జూలై 23

సోవియట్ యూనియన్ నేడు మరొక శాస్త్ర పరిశోధక ఉపగ్రహాన్ని - కాస్మాస్-78 రోదసీలోకి ప్రయోగించింది.



ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

లైఫ్‌బాయ్ తో స్నానము మీకు అత్యంత ఆరోగ్యవంతమైన హాయి గొలుపుతుంది. లైఫ్‌బాయ్‌లో ఉత్తమమైన సబ్బులో వుండ వలసిన అన్ని సుగుణములే గాక ఇంకా ఎన్నియో వున్నవని మీరు తెలిసికొందురు.

లైఫ్‌బాయ్ మురికిలో గల క్రిములను కడిగి వేస్తుంది

హిందుస్థాన్ లీవర్ ఉత్పత్తి

లింటాస్ 49-140 TE

శాంతి! నీకు కొంచెం కూడా బుద్ధి లేనట్టున్నది? ఆ పిల్లాడు ఎట్లా పారిపోయాడో యిప్పుడే.
నేనేం చేసేది చెప్పు! ఓనిముషం కిట్టూ తో ఆడతాడు మరోసారి గోపీ తో......! ఓహ్, ఎట్లా వీళ్ళందర్నీ అదుపులో పెట్టేది, పిన్నీ!
చూడు, శాంతీ, నీకు ఇందుకోసం ఏనాటి చెప్తాను, ఇది రామూతో - సంప్రదించు.
నిజంగా? ఏమని పిలుస్తారు? లూప్?
అవును, అది దేశం అంతా పరిచయం చెయ్యబడ్డది. దాని గురించి తెలుసుకు-వస్తారా?
యిద్దరం కలిసి రేపు వెళదాం. ఎంత తొందరగా వెళ్తే అంత-మంచిది.
కుటుంబ నియంత్రణ కేంద్రము వద్ద
యిదే లూప్ ఒక కొత్త సంతాన నిరోధక సాధన ప్లాస్టిక్ తో తయారు చేయబడి, శిక్షణ పొందిన వైద్యుని ద్వారా పరిచయం చెయ్యబడ్డది. యిది సంవత్సరముల కొద్దీ రక్షించును. మరియు ఎప్పుడు మీకు బిడ్డ అవసరమునో-తొందురలో లూప్ వైద్యునిచే తీయవేయ వచ్చును.
లూప్
మొదట్లోనే చెప్పినందుకు మీ పిన్నికి ఎన్నో కృతజ్ఞతలు ఋణపడి ఉన్నాము.

లూప్—కొత్త, సులభమైన మరియు ఉచితమైన కుటుంబ నియంత్రణ పద్ధతి • మీకు దగ్గరగా నున్నవద్ద విచారణ చెయ్యండి కుటుంబ నియంత్రణ సంక్షేమ కేంద్రము.

DA 65/183 S

పిల్ల తప్పిపోయింది

జాడ తెల్పినవారికి రు. 200 లు బహుమానం

ది 16-7-65న నా కూతురు సుభానమ్మ తప్పిపోయింది. వయస్సు 8 సం॥లు. రంగు చామనచాయ. గుండ్రని ముఖము. క్రింది పన్ను ఒకటి ఊడి వుంటుంది. పై పన్ను ఒకటి నల్లగా వుంటుంది. వంగపండురంగుమీద తెల్లపూలగౌను. తన పేరు తల్లి దండ్రుల పేర్లు చెప్పగలదు. జాడ తెలిపినవారికి ఖర్చులిచ్చి పై బహుమతి ఇవ్వగలను.

షేక్ మీరాసాహెబ్,
పొలాద్రివాల్లపల్లె, ఐతానగర్, తెనాలి.

ఆకాశవాణి 1965 సంగీతపు ప్రాథమిక పోటీలు

విజయవాడ, జూలై 23

ఆకాశవాణి విజయవాడ కేంద్రం 1965వ సంవత్సరానికి సంగీత ప్రాథమిక పోటీలను ముగించింది. ఈ పోటీలు 20, 21, 22 తేదీలలో జరిగాయి. ఫలితాలు ఇవి:

శాస్త్రీయ సంగీతం: మద్రాసులో జరిగే తుది పోటీకి స్త్రీ పురుషులెవరూ ఎన్నిక కాలేదు. విశేష వాద్యసంగీతంలో [illegible] ద్వారం మనోహరతాయమ్మ పోటీలకు ఎన్నికైంది.

శాస్త్రీయ సుగమ సంగీతంలో శ్రీ కె. వి. బ్రహ్మానందం, కుమారి వి. అంజనీదేవి గెల్చొందారు.

సుగమసంగీతంలో శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం మాత్రమే మద్రాసు పోటీలకు ఎన్నికయ్యారు. స్త్రీలు ఎవరూ గెల్చొందలేదు.

మిగిలిన వాద్యపోటీల ఫలితాలు తరువాత ప్రకటింపుతారు.

'అంతర్జాతీయ కార్మికోద్యమ ఐక్యతను పటిష్ఠంచేయాలి'

ఇటలీ సోషలిస్టుపార్టీ జాతీయసమితి విజ్ఞప్తి

రోమ్, జూలై 23

శాంతి, ప్రజల స్వాతంత్ర్య పరిరక్షణకు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో అంతర్జాతీయ కార్మికోద్యమంలో ఐక్యతను పటిష్ఠం చేయాలని ఇటలీ 'కార్మికవర్గ ఐక్యతా సోషలిస్టుపార్టీ' జాతీయసమితి తన రాజకీయ తీర్మానంలో విజ్ఞప్తి చేసింది.

అమెరికా అనుసరిస్తున్న దురాక్రమణపూరిత చర్యల పర్యవసానంగా అంతర్జాతీయ పరిస్థితి నానాటికీ దిగజారిపోతూందనీ, ఇటలీ పైదేశిక విధానాన్ని వెంటనే సమీక్షించవలసి వుందనీ, నాటో యుద్ధ కూటమిలో గడువు పూర్తికాగానే ఇటలీ ఆ సంస్థనుండి తన సభ్యత్వాన్ని ఉపసంహరించుకోవాలనీకూడా ఆ రాజకీయ తీర్మానంలో పేర్కొన్నారు.

ఇటలీలోని వర్తమాన పరిస్థితులు మోరో ప్రభుత్వం కూలిపోవడానికి అనుకూలంగా వున్నాయని తమ దేశీయ విధానంలో తెలియజేశారు. కార్మికోద్యమాన్ని చీలుస్తున్న సోషల్ డెమోక్రటిక్ పద్ధతులను వేరు చేయవలసిన అగత్యం అందుకు ఎంతో కలదని తెలియజేశారు. కార్మికవర్గ ఉద్యమాన్ని ఐక్యపరచడానికిగాను కార్మికుల పోరాటాల్ని తీవ్రతరం చేయుటకు ఇటలీ కార్మికవర్గ ఐక్యతా సోషలిస్టుపార్టీ నిర్ణయించుకుంది.

అమెరికా సహాయాన్ని స్వీకరించరాదని విజ్ఞప్తి

ఆఫ్రికా - ఆసియాదేశాల సభలో సిహనౌక్ చేస్తారట

నాంపెన్, జూలై 23

మరఫిరంగులు, ఫిరంగులు, విమాన విధ్వంసక శతఘ్నులు మొదలైన ఆయుధాలను మూడవ దఫా చైనా ప్రభుత్వం కాంబోడియాకు పంపింది.

కిరిరోమ్ అకోర్ కేంద్రం వద్ద కాంబోడియా రాజ్యాధిపతి నరోదమ్ సిహనౌక్ అధికారికంగా ఆ ఆయుధాల్ని స్వీకరించారు.

జరగబోయే ఆఫ్రికా-ఆసియా దేశాల మహాసభలో [illegible] పక్షదేశాలన్నింటినీ సామ్రాజ్యవాద అమెరికాతో తెగతెంపులు చేసుకొని, అమెరికా సహాయాన్ని తిరస్కరించమని సలహా ఇవ్వాలని భావిస్తున్నట్లు ఆయన తెలియజేశారు.

మాస్కోలోని అల్జీరియా ప్రతినిధి కాంబోడియా రాయబారితో ఇతర దేశాలపై ఆ విధంగా ఒత్తిడి తీసుకురావడం అన్యాయమనీ, తమ దేశం యింకా స్థిరపడలేదనీ చెప్పారని సిహనౌక్ అన్నారు.

కాంబోడియా తన దృక్పధాన్ని యితర దేశాలపై రుద్దడానికి ఎప్పుడూ ప్రయత్నించలేదనీ కాని కొన్ని దేశాలు అమెరికా సహాయాన్ని స్వీకరిస్తూ, అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడ్డం ఏ విధంగా సంభవమో తనకు తెలియడంలేదనీ సిహనౌక్ అన్నారు.

కోయంబత్తూరు సమీపంలో కినత్తుకడవు అనే గ్రామంలో పిడుగుపడి ఇద్దరు చనిపోయారు.

కొత్తరైల్వే మండలానికి తేదీ నిర్ణయించాలి

రాష్ట్ర ముఖ్యమంత్రికి శ్రీ తెన్నేటి సూచన

హైదరాబాద్, జూలై 22

సికింద్రాబాద్‌లో దక్షిణమధ్య రైల్వే ప్రధాన కార్యాలయాన్ని ఏ తేదీన ప్రారంభించేదీ కేంద్రరైల్వేల మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్‌తో సంప్రదించి తేల్చవలసిందని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతూ శాసనసభ్యులు శ్రీ తెన్నేటివిశ్వనాధం నేడొక సూచనచేశారు.

అంతకుముందు మధ్యరైల్వే కర్మాగార సంఘ ప్రతినిధులు శ్రీ విశ్వనాధంగారిని కలుసుకొన్నారు. వారికోరికగా కొత్తమండలంప్రారంభించకపూర్వమే పెర్సొనల్ గ్రేడ్సులోవున్న ఖాళీలను పూర్తిచేయడం, వుద్యోగాలలో స్థిరపరచడం జరిగిపోవాలనీ, లేకుంటే భవిష్యత్తులో చిక్కులు రాగలవనీ ఆయన ముఖ్యమంత్రికి చెప్పారు.

రైల్వే వుద్యోగుల [illegible] ఏర్పాట్లు ఎక్కువగా జరగాలనీ, మండల కార్యాలయానికి సమీపంలో రైల్వే వుద్యోగుల నివాసాలకై ప్రత్యేకంగా బస్తీలు నిర్మించాలనీ, వుద్యోగుల కోసం విద్యా, వైద్యసౌకర్యాలను వృద్ధిచేయాలనీ, లోకల్ రైళ్ళను వేయవలెననీ, 1930 నాటి సమ్మెతరువాత వుద్యోగాలనుండి తొలగించిన వారిని చేర్చుకోవాలనీ ఆయన చెప్పారు.

'అరబ్ రిపబ్లిక్‌ని అమెరికాకి అమ్మివేయం'

అధ్యక్షుడు నాజర్ ఉద్ఘాటన

కైరో, జూలై 23

ఐక్య అరబ్ రిపబ్లిక్ ఆయుధాలు తయారు చేయరాదనీ, తన సాయుధ దళాలకు ఆధునిక ఆయుధాల్ని సమకూర్చరాదనీ అమెరికా తెచ్చిన ఒత్తిడులను ఐక్య అరబ్ రిపబ్లిక్ పూర్తిగా త్రిప్పికొట్టిందని నాజర్ నిన్న ఈజిప్టు విప్లవ దినోత్సవ సందర్భంగా ప్రసంగిస్తూ అన్నారు.

8 కోట్ల పౌనులకైనా, 30 కోట్ల పౌనులకైనా మనదేశం అమ్ముడుపోదనీ, అమెరికా ఆహారధాన్యాల్ని సహాయం చెయ్యటం మానివేసినా మనం కొన్ని ఇబ్బందుల్ని ఎదుర్కోవలసి వస్తుందనీ, కాని తొందరలోనే ఆ ఇబ్బందుల్ని అధిగమించగలమనీ ఈజిప్టు విప్లవం 13వ వార్షికోత్సవంలో మాట్లాడుతూ అధ్యక్షుడు నాజరు చెప్పారు.

ఎమెన్ విషయంలో ఐక్య అరబ్ రిపబ్లిక్, సౌదీ అరేబియాల మధ్య ఏర్పడిన వివాదం విషయంలో సంప్రదింపులు జరుపుతున్నామనీ తొందరలోనే ఒప్పందం కుదరవచ్చుననీ నాజర్ తెలియజేశారు.

అవసరమైన కాలంలో ఎమెన్ నుండి అరబ్ రిపబ్లిక్ వైదొలగుతుందని నాజర్ చెప్పారు.

బ్రహ్మాండమైన విడుదల!
5-8-65 నుండి
నవరంగ్ ... విజయవాడ
లీలామహల్ ... వైజాగ్
రోజూ 3 ఆటలు
మ॥ 2-00, సా॥ 6-00, రా॥ 10-00
ఆదివారం ఉదయం ఆట 9 గం॥ లకు
క్లియోపాట్రా
(సినిమా స్కోప్ కలర్)
హెచ్చింపు రేట్లతో
1-8-65 నుండి
రోజూ ఉ॥ 9 నుండి 12 గం॥ వరకు
మొదటి రెండు తరగతులకు
అడ్వాన్సుగా టిక్కెట్లు అమ్మబడును.

జూలై 30 విడుదల
పి. ఎస్. ఆర్. పిక్చర్సు వారి
రాజద్రోహి
దర్శకత్వం: ఎ.పి. నాగరాజన్ * మాటలు: మహారథి
సంగీతం: కె.వి. మహాదేవన్, వై.ఎన్. శర్మ * పాటలు: వేటూరి
నిర్మాత: పింజల సుబ్బారావు

B. R. P.
సోల్ డిస్ట్రిబ్యూటర్సు : అనిల్ ప్రకాష్ ఎంటర్ ప్రైజెస్. — నవయుగ రిలీజ్.

విశాలాంధ్ర
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా	పోస్టు ద్వారా
సంవత్సరం	రు. 31 00	రు. 34 00
ఆరు మాసాలు	15 : 50	17 00
మూడు మాసాలు	7 75	8 50
ఒక మాసం	2 : 65	2 90

తమిళనాడు అంతటా అఖండంగా నడుస్తూ
క్రొత్త రికార్డులను సృష్టిస్తున్న ఏకైక చిత్రం.
మద్రాసు....10 వారాలు; కోయంబత్తూరు....3 వారాలు;
తిరుచ్చి...4 వారాలు; ఇప్పుడు బెంగుళూరు 'లిబర్టీ' యందు 4వ వారం;
పాండిచేరి 'రాజా' యందు 2వ వారం క్రిక్కిరిసిన ప్రేక్షకులతో
ప్రదర్శింపబడుచున్నది.
కాకినాడ "సత్యగౌరీ" టాకీస్‌లో
1965 అగస్టు 1 నుండి ప్రదర్శింపబడనున్నది.

పారిస్ రాత్రికన్యలు
(పెద్దవారికి మాత్రమే)
ఈస్ట్‌మన్ కలర్. యువ మనోహరం.
పారిస్ నగరములోని రాత్రి గృహాలలో
సుందర కన్యల అద్భుత నృత్యం
అపూర్వ అంగవిన్యాసం
[illegible] ఈ చిత్రం
ఇండియాలో మొట్టమొదటిసారిగా
స్క్రీన్ చెయ్యబడింది.
[illegible]
తప్పక చూడండి.
[illegible]
ప్రీమియర్ ఫిలిం ఎక్చేంజ్ రిలీజ్.
TOPAZ


నేల మీద నడవని వాడూ వానలోన తడవని వాడూ నవ్వులోన మునగని వాడూ లేడు లేడు లేడు
ప్రేమంటె ఎరగని వాడూ ప్రేమించి చూడని వాడూ 'ప్రేమించి చూడు' చూడని వాడూ లేడు నేడు నేడు
పద్మశ్రీ వారి సమర్పణ
ప్రేమించిచూడు
నిర్మాత వి. వెంకటేశ్వర్లు దర్శకుడు పి. పుల్లయ్య మాటలు ముళ్ళపూడి వెంకటరమణ
సంగీతం వేణు త్వరలో విడుదల

విశాలాంధ్ర [illegible] ప్రధాన సంపాదకుడు: ఏటుకూరి బలరామమూర్తి.